

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

2-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 333, పేజీలు : 12 వెల : 6.50


## 8.30 శాతానికి పెరిగిన నిరుద్యోగం

5లో

## నడ్డాకు అధ్యక్ష పదవీ గండం!



ఆదివారం గుంటూరు వికాస్‌నగర్‌లోని చంద్రబాబు సభలో తొక్కిసలాట జరిగిన దృశ్యం

# చంద్రబాబు సభలో మళ్లీ తొక్కిసలాట

### గుంటూరు వికాస్‌నగర్‌లో జరిగిన 'చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ' సభలో అపశ్రుతి

### కానుకలు చాలకపోవడంతో సభలో ఒక్కసారిగా తొక్కిసలాట

### ఓ మహిళ అక్కడికక్కడే బలి

### ఆసుపత్రిలో మరో ఇద్దరు మహిళలు మృతి

### పలువురికి తీవ్రగాయాలు



తొక్కిసలాటలో గాయపడిన మహిళను తరలిస్తున్న పోలీసులు

**గుంటూరు, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్య అతిథిగా చేపట్టిన చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. సభలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మహిళలు మృతి చెందారు. పలువురుగాయపడ్డారు. ఆదివారం గుంటూరువికాస్‌నగర్‌లో ఉయ్యూరు ఫౌండేషన్ నేతృత్వంలో ఈ కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రన్న కానుకసభ గురించి రెండు రోజులుగా టిడిపి నేతలు ప్రచారం చేశారు. ఈమేరకు 30వేల టోకెన్లను నేతలు పంపిణీ కూడా చేశారు. దీంతో ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున మహిళలు, వృద్ధులు విచ్చేశారు. ఈ

≫2

### బాధిత కుటుంబాలకు చంద్రబాబు రూ.5లక్షల ఆర్థికసాయం

2లో

### సిఎం జగన్ రూ.2లక్షలు పరిహారం

# పిహెచ్‌సిలలో ఆరు ప్రత్యేక వైద్యసేవలు

### రాష్ట్రంలో వైద్యరంగం బలోపేతం

### ప్రభుత్వాసుపత్రుల్లో సూపర్‌స్పెషాలిటీ సేవలు

### ఆరోగ్యశ్రీపరిధిలో వార్షికాదాయం 5లక్షలకు పెంపు: సిఎం జగన్



**విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణస్థాయి నుంచి ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాల్లో ఎటువంటి వ్యాధికైనా అవసరమైన చికిత్సలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో వైద్యరంగాన్ని పటిష్టంచేసే దిశలో ప్రభుత్వం క్షేత్రస్థాయిలోని విలేజీ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి అత్యున్నత స్థాయి వైద్యశాల వరకు ప్రత్యేకరీతిలో సదుపాయాలు అదుపులోకి తీసుకుని వస్తున్నామన్నారు. అత్యవసర వైద్యసహాయక చర్యలు అవసరమైన సందర్భంలోను ఫ్రీకాన్సరీ మందులను అందించి, వెంటనే పైస్థాయి ఆస్పత్రులకు వారిని పంపించేందుకు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ వైద్యశాలలను సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ప్రతిప్రాథమిక ఆస్పత్రి 24గంటలు వైద్య సేవలను అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలోను, పొరుగురాష్ట్రాల్లోను ఎటువంటి జబ్బుకైనా వైద్యం అందజేస్తున్నామన్నారు. ఈ దిశలోనే ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిధిలో వైద్యం పొందేందకు కనీస వార్షికాదాయాన్ని రూ.5 లక్షలు చేస్తున్నామన్నారు. ఆరోగ్య ఆసరా పరిధిని విస్తరించామన్నారు. ఈ క్రమంలో వైద్యం గ్రామీణ స్థాయి నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా రూ.16000 కోట్లుపైగా వ్యయం చేస్తున్నామన్నారు. సర్వికల్, బ్రెస్ట్ కేన్సర్ వంటి వ్యాధులకు చికిత్సను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు. అయితే ఈ సేవలను సామాజిక వైద్యకేంద్రాలు, ఏరియా ఆస్పత్రుల్లోను లభించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం మరింత చేరువకానుందన్నారు. అర్ధరాత్రో అపరాత్రో పేషెంటు వెళితే ఎవరూ అందుబాటులో లేరన్న విమర్శలకు ఇక తావుండదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఉదయం 8గంటల నుంచి సాయంత్ర 4 గంటలవరకు ఔట్‌పేషెంటు సేవలు అందు

≫2

## సెమీఫైనల్స్‌కు పార్టీలు రెడీ!

7లో

### కొత్తయేడాదిలో ఎనిమిది అసెంబ్లీలకు పోలింగ్



## ప్రపంచ జనాభా 794.26 కోట్లు

### జనవరి ఫస్ట్‌కి లెక్క..

**ఐక్యరాజ్యసమితి, జనవరి 1:** కొత్త సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న తరుణంలోప్రపంచ జనాభా కూడా కొత్త గణాంకాలు నమోదుచేస్తోంది. ప్రతి తొమ్మిది సెకన్లకు ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ఒకరు జన్మిస్తుంటే ప్రతి పది సెకన్లకు ఒక్కరుచొప్పున చనిపోతున్నారు. అమెరికా జనాభాలోప్రతి 32 సెకన్లకు ఒకరు చొప్పున వలసపోతున్నట్లు తేలింది. సగటున ప్రతి 27 సెకన్లకు అమెరికాపరంగా చూస్తే ఒక్కొక్కరుచొప్పున వలసలుపోతున్నారు. ప్రపంచ జనాభా 2023 జనవరి ఒకటవ తేదీనాటికి 794.26,45,086 మందిగా ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. గత ఏడాది అంటే 2022 కొత్త సంవత్సర ప్రారంభ తేదీతో పోలిస్తే

≫2

### లైంగిక ఆరోపణలు:

## హార్యానా క్రీడల మంత్రి సందీప్ సింగ్ రాజీనామా



**న్యూఢిల్లీ, జనవరి 1:** హార్యానా క్రీడలశాఖ మంత్రి సందీప్‌సింగ్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు కావడంతో, ఆయన తన మంత్రి పదవికి రాజీనామాచేశారు. తన ఇమేజ్‌ని దెబ్బ తీసేందుకే ఆమెతో కొందరు ఈ ఆరోపణలు చేయిస్తున్నారని సందీప్‌సింగ్ అంటున్నారు. దీనిపై క్షుణ్ణంగా దర్యాప్తు జరగాలని ఆయన కోరుతున్నారు. తాను అందుకే మంత్రి పదవికి రాజీనామా చేశానన్నారు. సందీప్‌సింగ్ మంత్రి పదవికి చేసిన రాజీనామా పత్రాన్ని హర్యానా ముఖ్యమంత్రి మనోహార్ లాల్ కట్టర్‌కు ఆది వారం అందజేశారు. మంత్రి సందీప్‌సింగ్ లైంగికంగా వేధించారని, బెదిరించారని జూనియర్ అథ్లెట్ కోచ్ ఫిర్యాదు చేయడంతో చండీగఢ్ సెక్టార్ 26 పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. తనకు అనుకూలంగా వ్యవహరిస్తే అన్ని సౌకర్యాలు కల్పిస్తానంటూ సందీప్‌సింగ్ తనను లైంగికంగా వేధించారని హర్యానాకు

≫2

### యుపి కేంద్రంగా నిరుద్యోగులకు వల కోట్లు కొల్లగొట్టిన టెక్కీలు

7లో

### 5 రాష్ట్రాల్లో 50 వేల మందికి టోపీ

## క్యాలెండర్ దాటక మునుపే

# పెన్షన్ కానుక పంపిణీ

**విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నడు లేని రీతిలో ఏపీ ప్రభుత్వం ఈ జనవరి 1వ తేదికి నూతన ప్రయోగం చేసింది. వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్దిదారులకు ఈ నెల నుంచి రూ.2750 పెన్షన్‌ను అందిస్తున్న ప్రభుత్వం. ఆదివారం తొలిగంటలు( అర్ధరాత్రిదాటిన తరువాత 12.05గంటలకు) లబ్దిదారులకు నేరుగా గ్రామ వాలంటీర్లు నేరుగా ఇంటికి వెళ్ళి పెన్షన్ అందించారు. రోజు ప్రవేశించిన కొద్ది నిమిషాల్లో లబ్దిదారులకు పెన్షన్ అందడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కొత్త సంవత్సరం 64 లక్షలమందికి పైగా పెన్షన్‌దారులు ఉన్నారు. వీరిలో కొత్త 2,31,989 మంది కొత్త పెన్షదారులున్నారు. వివిధ రకాల లబ్దిదారులకు పెన్షన్ అందించారు. అవ్వతాతలు, వితంతు, ఒంటరి మహిళ, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ఇళ్ళలో సంతోషం వెల్లి విరిసింది. లబించిన సమాచారాన్ని అనుసరించి ఆదివారం ఉదయం ఆరుగంటల సమయానికి 50శాతం మందికిపైగా లబ్దిదారులకు పెన్షన్ అందింది. సాయంత్రానికి 85శాతం మంది పెన్షన్ అందజేసారు. వివిధ కారాణాల వలన అందుబాటులో లేని లబ్దిదారులకు నేటి నుంచి వరుసగా 7 రోజుల లోపు పెన్షన్‌ను అందజేసారు. పెన్షన్‌దారులకు గత ఏడాదాంతం వరకు రూ.2500ల ఫించను అందేది. ఈ ఏడాది ఈ మొత్తాన్ని రూ.2750లకు పెంచారు. అది క్యాలెండర్‌లో తేది మారిమారక ముందే పెన్షన్‌ను అందించారు.

నూతనంగా పెన్షన్ మొత్తం పెంపు నేపథ్యంలో ప్రభుత్వం వారోత్సవాలను నిర్వహిస్తుంది. రాజమండ్రిలో జరిగే కార్యక్రమంలో ఈ నెల 3న ఈ వారోత్సవాల్లో సీఎం జగన్ పాల్గొంటారని సమాచారం.

# ఎపి దారిలో బిఆర్ఎస్ 'కారు'

### పలువురు నేతలను ఆకర్షించేయత్నం, తోట చంద్రశేఖర్, రావెల కిశోర్‌బాబు బిఆర్ఎస్‌లో చేరడానికి రంగం సిద్ధం



రావెల కిశోర్‌బాబు, తోట చంద్రశేఖర్

**విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తమ ఉనికి చాటుకునేందుకు భారత రాష్ట్రీయ సమితి(బిఆర్ఎస్)పావులు కదుపుతుంది. పలువురు అంతగా ప్రాచుర్యంలో లేని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులను ఆకర్షించే ప్రయత్నం ఆరంభించింది. ఇందులో భాగంగా కీలకంగా జనసేన, టీడీపీ. బిఎస్పి, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులపై ఆకర్ష మంత్రం ప్రయోగిస్తోంది. ఇందులో భాగంగా పలువురు ఒకప్పటి కీలక రాజకీయ నేతలను పార్టీలో చేర్చుకోవడానికి రంగం సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగా విజయవాడ నగరంలో టీడీపీ వర్గపోరు అంశంతో విసిగివున్న నేతలను పార్టీలో చేరుకుంటున్నట్లు సమాచారం. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో కేసీఆర్ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, అదే వర్గంలో బిసిలూ ఉన్న నాయకులకు కొన్ని గ్రామాల్లో పట్టుఉంది. వీరిలో రియల్టర్ రంగంలో ఉన్నారు. వారిని పార్టీలోకి చేర్చుకుంటున్నారు. ఈ గ్రామాల, విజయవాడ. కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఉన్న కొన్ని కిలక పట్టణాలు, మేజర్ పంచాయతీల్లో నాయకులు బిఆర్ఎస్ వైపు మొగ్గ చూపుతున్నారు. టీఆర్ఎస్‌కు భీఆర్ఎస్‌గా జాతీయ గుర్తింపు వచ్చిన నేపథ్యంలో ఆయా గ్రామాలకు చెందిన యువకులు బ్యానర్లు కట్టారు. వీరిలో అయిదారుగురు ఇటీవల కేసీఆర్‌ను కలిసారు. వారితో ఏపీలో బిఆర్ఎస్ విస్తరించే ప్రయత్నాలపై కేసీఆర్ చర్చించారు. వీరిలో ఒకరిద్దరు లెటరు హెడ్‌లకు పరిమితమైన సంస్థల నేతలుగా గుర్తించిన కేసీఆర్ వారిపై నమ్మకం పెట్టుకోలేదు. ఫోటోలు దిగి పంపించేసారు. ఈ పరిణామం నడుమ జనసేన నేత తోట చంద్రశేఖర్ భారాసలో చేరడానికి రంగం సిద్ధమైంది. ఈయన ఐఎఎస్ అధికారిగా ఉండి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ప్రజారాజ్యం పార్టీల చేరారు. 2009లో గుంటూరు నుంచి ఎంపీఆ పోటీచేసి ఓడిపోయారు. ఆతరువాత 2014లో వైకాంగ్రెస్ తరపున ఏలూరు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2019లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి జనసేన ఎమ్మెల్యేఅభ్యర్థిగా పోటీ చేసినా గెలవలేదు. 2020 నుంచి జనసేనకు దూరంగా ఉంటున్నారు. ఈ పార్టీ కార్యక్రమాల్లో కుడా ఎక్కడా కన్పించలేదు. ఇప్పుడు కేసీఆర్ పార్టీని ఏపీకి విస్తరించడంతో అటుగా అడుగులు వేస్తున్నారు. ఆయన ఈ పర్యాయం తిరిగి ఏలూరు నుంచి ఎంపీగా బరిలో దిగాలనకుంటున్నారు. ఉత్తరాంధ్రలో కేసీఆర్ సామాజిక వర్గీయులు బిసీలుగా ఉన్నారు. వీరి ఓటులు అభ్యర్థుల గెలుపు ఓటును నిర్ణయించే స్థితిలో ఉన్నాయి. వీరిలో మేజార్టీలు టీడీపీలో ఉన్నారు. అందువలన ఆ వర్గానికి చెందిన కేసీఆర్ సామాజిక వర్గాలు టీడీపీ నుంచి బయటకు వచ్చే విధంగా కేసీఆర్ వ్యూహరచన చేస్తున్నారు. చంద్రశేఖర్‌తో పాటు ప్రస్తుతం బిజపిలో వున్న గత ఎన్నికల్లో టీడీపీ తరపున ఎంఎల్ఏగా గెలిచి మంత్రిగా పని చేసారు. ఆయన రాజకీయం యాక్టివ్‌గా లేరు. కిశోర్‌బాబు భారతీయ జనతాపార్టీకిరాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరనున్నారు. కేసీఆర్ టీడీపీలో ఉన్నప్పుడు రాజకీయ వ్యూహకర్తగా ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ రాజకీయశిక్షణా

≫2

# రైతుల కోసం 'అగ్రిల్యాబ్'లు

### సామాన్య రైతుల పొలాలకు ఉచితంగా బోరు

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, ఇంధన శాఖ సమన్వయంతో పనిచేయాలి: సిఎం జగన్

**విజయవాడ.జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో వినూత్న సంస్కరణలో భాగంగా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఇ-క్రాపింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. సామాన్య మధ్యతరగతి రైతాంగానికి సాగునీటి వసతి, ఉచిత విద్యుత్తుతో పాటు అతి తక్కువ ధరలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు అందిస్తున్నారని సీఎం జగన్ వివరించారు. ఏ పంటైన సాగుచేసి నష్టపోయామనే మాట రైతు నోట రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతు భరోసా కేంద్రాలతో పాటుగా హైరింగ్ సెంటర్లోను ఇంటర్నెట్, ఇతర టెక్నాలాజీని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విజ్ఞానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తునే సేంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో వర్షపాతం, పంటలసాగు, ఇ- క్రాపింగ్, వ్యవసాయ మండళ్ళు సమావేశాలు, ఎరువుల పంపిణీ, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలపై సీఎం జగన్ వివరిస్తూ ఈ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు. 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ పనులు వేగవంత కావాలన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తునుఅందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు, రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తురాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. పగటిపూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేతరైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. ఈ అంశంపై రైతులకు అవగాహన కలిగించాల్సి వుందనా న్నరు. గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటలపాటు

≫3




## కబడ్డీ ఆడుతూ యువకుడు మృతి

### నూతన సంవత్సర వేడుకల్లో విషాదం

**విజయనగరం, ప్రభాత వార్త :** విజయనగరం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. కబడ్డీ పోటీలలో పాల్గొన్న ఓ యువకుడు మృతి చెందడం కలకలం రేపింది. అప్పటివరకూ ఎంతో ఉత్సాహంగా కబడ్డీ ఆడిన యువకుడు ఇక తమ మధ్యలేడంటూ తోటిఆటగాళ్ళు, కుమారుడి మరణంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. **అసలేం జరిగిందంటే..** నూతన సంవత్సరం వచ్చిందంటే చాలు కొన్నిచోట్ల పరుగు పందెలు, ఎడ్ల పందెలు, కబడ్డీ, సింగింగ్ కాంపిటీషన్ ఇలా తోచిన విధంగా ఈవెంట్స్ నిర్వహిస్తుంటారు. విజయనగరం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతి నెలకొంది. పూసపాటిరేగ మండలం వెంపడం గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించాలనుకున్నారు. అందుకు

≫2



చేగొండి హరిరామజోగయ్య

## ఆమరణ దీక్షకు జోగయ్య సిద్ధం

### పోలీసులు అడ్డుపడినా ఆగదని వెల్లడి

**పాలకొల్లు - ప్రభాతవార్త :** మాజీ మంత్రి, మాజీ ఎంపి రాష్ట్ర కాపుసంఘ నాయకులు చేగొండి హరిరామజోగయ్య ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ఆరోగ్యం బాగోపోయినా దీక్ష వీడేదిలేదని పోలీసులు అరెస్టుచేసి ఎక్కడ పెట్టినా అక్కడే దీక్షకు కూర్చుంటానని ఆయన స్పష్టంచేసారు. నాలుగేళ్లుగా కాపుల రిజర్వేషన్ అమలుచేయకపోవడంతో తీవ్రంగా కాపు యువత నష్టపోయారని లక్షలాది ఉద్యోగాలను పోగొట్టుకున్నారన్నారు. కాపులను రాజకీయంగా ఉపాధిపరంగా ఉన్నత ఉద్యోగులుగా నియామకం కాకుండా అనాదిగా రెడ్డి రాజులు అడ్డుపతున్నారని విమర్శించారు. పాదయాత్రలో కాపులకు ఎన్నో హామీలిచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల్లో కాపులకు చేసిన మేలు ఏదీ లేదన్నారు. కాపులను ఎవరికివారు కరి

≫2



## కాబూల్‌లో భారీ పేలుడు

### 10మంది మృతి, 8 మందికి గాయాలు

**అఫ్ఘానిస్థాన్, జనవరి 1:** అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్‌లో మరోమారు భారీ పేలుడు సంభవించింది. ఆర్మీ ఎయిర్‌పోర్టు సమీపంలో ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో భారీ శబ్దంతో పేలుడు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 10మంది మృతి చెందగా, 8మంది తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు జరిగిన ప్రాంతాన్ని తాలిబన్లు స్వాధీనం చేసుకొని రోడ్లను మూసివేశారు. ఈ ఘటనను తాలిబన్ల ఇంటీరియర్ మంత్రిత్వశాఖ ప్రతినిధి అబ్దుల్ నాఫీ టకోర్ ధ్రువీకరించారు. అయితే, పేలుడు ఎవరు జరిపిందీ ఇంకా గుర్తించలేదన్నారు. పేలుడు

≫2



ఆదివారం న్యూఢిల్లీలో విద్యార్థుల నుండి న్యూఇయర్ గ్రీటింగ్స్ అందుకుంటున్న రాష్ట్రపతి ముర్ము

# ఎపి దారిలో బిఆర్ఎస్ 'కారు'

≫ తరగతుల్లో మోటీవేషన్ చేసారు. ఎన్టీఆర్ గద్దె దించడంలో చంద్రబాబుకు వ్యూహకర్త కేసీఆర్ వ్యవహరించారు. అందుకే ఆయనకు చంద్రబాబు రెండవ పర్యాయం శాసనసభ డిప్యూటీ స్పీకరు పదవికి చంద్రబాబు కేసీఆర్‌ను డిప్యూటీ స్పీకరు పదవికి పరిమితం చేసారు. పొమ్మనలేక పొగ పెట్టారు. ఈ పరిణామంతో కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చి. చంద్రబాబుతో సమయం స్థాయలో నిలిచారు. కేసీఆర్ టడీసీలో ఉన్నప్పుడ ఆయనకు సన్నిహితంగా ఉన్న నలుగురు మాజీ మంత్రులు బీఆర్ఎస్‌లో చేరనున్నారు. జనసేనకే చెందిన అనాకపల్లి అభ్యర్థి బిఆర్ఎస్‌లె చేరుతున్నారు. మాజీ ఐఆర్ఎస్‌గా ఉన్న చింతల పార్థసారది బిఆర్ఎస్‌లో చేరుతన్నారు. ఆచార్య విశ్వవిద్యాలయంలో బహుజప వర్గాల యువ నాయకులు బిఆర్ఎస యువజప నాయకులు చేరడానికి సిద్దంగా ఉన్నారు. ఏపీ విద్యార్థుల ఐక్యకార్యచరణం చేపట్టారు. జనవరి మూడు తరువాత మంచి రోజు చూస్తారు.

# సందీప్ సింగ్ రాజీనామా

≫ చెందిన అథ్లెట్ కోచ్ ఆరోపించారు. తనను సంతోషపెడ్తే కోరుకున్నచోట పోస్టింగ్ ఇప్పిస్తానని అన్నారు, అందుకు అంగీకరించకపోవడంతో తనను వేరే చోటికి బదిలీ చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, హోంమంత్రిశాఖ కార్యాలయం, డిజిపికి పిర్యాదు చేసినా, ఎవరూ పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. తననే కాకుండా ఇంకా చాలామంది క్రీడాకారిణులను సందీప్‌సింగ్ లైంగికంగా వేధించారని, ఆయనకు భయపడి వారెవరూ బయట చెప్పడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫిర్యాదుపై నిష్పాక్షిక దర్యాప్తు జరగాలని, తనకు సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వస్తున్నాయని, తనకు భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. సందీప్‌సింగ్ తనను ఈ ఏడాది ఫిబ్రవరి, నవంబర్ మధ్య కాలంలో వేధించారని ఆమె తెలిపారు. చండీగఢ్‌లోని ఆయన నివాసంలో తనను అసభ్యకరంగా తాకారని కూడా ఆమె ఆరోపించారు. ఐఎన్ఎల్‌డి పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేత, హర్యానా మాజీముఖ్యమంత్రి భూపిందర్‌సింగ్ హుడా కూడా ఈ ఆరోపణలపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

కురుక్షేత్ర జిల్లా పెహోవా అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సందీప్‌సింగ్ కూడా హాకీ క్రీడాకారుడే. జాతీయ జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహరించారు. 2018లో ఆయనపై సూర్మా పేరుతో బయోపిక్ కూడా వచ్చింది. అందులో పంజాబీ సింగర్ దిల్జిత్ దోసాంజ్ సందీప్ పాత్రను పోషించారు. 2007లో హాకీ వరల్డ్ కప్ సందర్భంగా ఢిల్లీకి రైలులో వెళ్తుండగా సందీప్‌సింగ్‌పై రైల్వే ఎఎస్ఐ పొరపాటున కాల్పులు జరపడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆ ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న సందీప్‌సింగ్ అప్పటి నుంచి తన ఇమేజ్‌ని పెంచుకున్నారు. ఈ కాల్పుల ఘటన సింగ్ యువకుడిగా ఉన్న సమయంలో జరిగింది.

# మళ్లీ తొక్కిసలాట

≫ క్రమంలో కానుకలు అందరికీ లభించకపోవటంతో తొక్కిసలాట జరిగింది. తమకు కూడ కానుకలు ఇవ్వాలంటూ వేదిక వద్దకు మహిళలు దూసుకొచ్చారు. దీంతో ఒక్కసారిగా తొపులాట జరిగింది. ఈ ఘటనతో ఒక మహిళ అక్కడిక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు వైద్యశాలలో చికిత్సపొందుతూ మృతిచెందారు. మరో ముగ్గురు మహిళలు గాయపడ్డారు. వీరిపరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. కాగా సంఘటనా స్థలంలో మృతురాలిని ఏటీ అగ్రహారంకు చెందిన గోపిశెట్టి రమాదేవిగా గుర్తించారు.. కాగా మహిళల మృతితో కానుకల పంపిణీని నిర్వాహకులు నిలిపివేశారు.

## బాధిత కుటుంబాలకు చంద్రబాబు రూ.5లక్షల ఆర్థికసాయం

గుంటూరులో ఉయ్యూరు ఫౌండేషన్ చేపట్టిన పేదలక కానుకల పంపిణీ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగిన ముగ్గురు చనిపోయిన ఘటనపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. పేదలకు కానుకలు ఇచ్చేందుకు ఉయ్యూరు ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో తాను పాల్గొన్నానని, చంద్రబాబు తెలిపారు. కార్యక్రమం ముగిసి తాను వెళ్లిన అనంతరం జరిగిన ఘటనలో ముగ్గురు చనిపోవటం బాధాకరం అని అన్నారు. పేదలకు ఆ స్వచ్ఛంద సంస్థ చేసే కార్యక్రమాన్ని ప్రోత్సహించాలని అనే ఆలోచనతో తాను కార్యక్రమానికి వెళ్లానని అన్నారు. పేదల ఇళ్లలో జరిగిన ఈ ఘటన తనను ఎంతో కలచివేసిందని, ఘటన దురదృష్టకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థికసాయం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.

## సిఎం జగన్ రూ.2లక్షలు పరిహారం

గుంటూరులో ఆదివారం జరిగిన తొక్కిసలాట దుర్ఘటనపై సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు మృతి తనను కలచివేసిందన్నారు. గాయపడినవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. మరణించినవారి కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పరిహారం, గాయపడినవారికి రూ.50వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని సిఎం అధికారులను ఆదేశించారు.



తొక్కిసలాటలో గాయపడిన మహిళ

# తెలంగాణలో కొత్తగా 7 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి1:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 పాజిటీవ్ కేసులు నమోదై నట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,357పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెంది నట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 2748మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,71, 211మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,184మంది కోలుకోగా (99.50శాతం)ఆదివారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 62కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 6మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:01/01/23

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 863259
2nd Prize Rs.7000/- 60771
3rd Prize Rs.3500/-
11042 12570 17672 18942 35426
38079 67466 78861 89956 95092
4th Prize Rs.200/-
0750 3134 4104 4372 4852 5878 7315
8294 8554 9720
5th Prize Rs.100/-
1379 3229 4855 4914 5557 5630 5691
6243 8035 9767
6th Prize Rs.50/-
0028 1960 4107 5175 6028 7742 9052
0082 2100 4185 5396 6087 7795 9148
0100 2121 4357 5442 6261 8142 9167
0104 2231 4373 5496 6295 8152 9201
0164 2396 4388 5515 6500 8234 9306
1009 2398 4430 5522 6607 8270 9416
1058 2455 4555 5552 6700 8417 9417
1202 2593 4568 5604 6844 8444 9470
1212 2793 4593 5690 7031 8582 9541
1229 2814 4625 5773 7176 8643 9854
1420 2871 4836 5776 7187 8651
1732 3509 4837 5781 7326 8780
1801 3783 4840 5805 7481 8831
1835 3926 4868 5947 7632 8956
1891 3988 5013 5973 7654 8994

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 934342
2nd Prize Rs.7000/- 34880
3rd Prize Rs.3500/-
03976 23752 27937 29328 45337
48083 50092 60824 61853 84193
4th Prize Rs.200/-
0870 1222 2976 3402 4138 6110 6918
7587 7980 8896
5th Prize Rs.100/-
0131 3159 3883 6614 7014 7053 8151
8747 9010 9656
6th Prize Rs.50/-
0002 1754 3066 5963 6766 7969 8989
0101 1954 3103 6011 6786 7972 9069
0264 1956 3179 6079 6810 7978 9237
0282 2123 3787 6087 6857 8103 9271
0285 2169 3871 6154 6982 8109 9542
0353 2188 3919 6194 7032 8319 9721
0422 2191 4063 6325 7292 8351 9740
0816 2589 4098 6368 7487 8406 9789
0992 2655 4752 6404 7574 8476 9889
1100 2772 4761 6469 7596 8504 9899
1109 2854 4910 6493 7729 8616
1227 2953 4935 6572 7748 8621
1324 2967 4977 6601 7799 8687
1352 2980 5285 6610 7850 8810
1746 3012 5803 6757 7938 8828

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:01/01/23

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 165748
2nd Prize Rs.7000/- 67406
3rd Prize Rs.3500/-
01006 02604 06438 21163 23980
36701 55491 59036 88323 98144
4th Prize Rs.200/-
1911 3927 4017 4031 4052 7304 8821
9431 9726 9840
5th Prize Rs.100/-
0643 2942 3803 4718 6191 6929 7265
7337 7504 8675
6th Prize Rs.50/-
0077 1412 3561 4809 5947 7116 9035
0085 1488 3663 5027 5967 7492 9136
0187 1595 3733 5083 5977 7946 9141
0274 1923 3812 5186 6136 7959 9194
0334 2283 3816 5230 6158 7968 9232
0454 2323 3887 5430 6271 7972 9346
0550 2348 4069 5507 6334 8252 9401
0585 2422 4331 5556 6461 8259 9551
0681 2542 4386 5630 6504 8432 9916
0709 2595 4473 5683 6516 8456 9984
0716 2688 4525 5685 6559 8495
1001 2774 4562 5707 6801 8543
1122 2820 4737 5797 6955 8666
1279 3076 4771 5925 7078 8843
1409 3230 4804 5940 7099 8937

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 635357
2nd Prize Rs.7000/- 89749
3rd Prize Rs.3500/-
03674 19752 24185 27792 50778
52275 84432 91513 92759 93279
4th Prize Rs.200/-
0049 0322 0412 0432 1128 3564 6849
8420 9132 9224
5th Prize Rs.100/-
0387 2063 2206 2958 2977 5128 5903
6793 8528 9312
6th Prize Rs.50/-
0125 1369 2565 4707 6515 7670 9083
0147 1371 2568 4947 6637 8019 9094
0231 1424 2655 4966 6730 8173 9134
0237 1580 2661 5045 6766 8188 9212
0597 1659 2756 5180 6778 8258 9228
0697 1715 2873 5301 6790 8280 9265
0710 1896 2903 5311 6892 8293 9387
0714 2056 3104 5411 7016 8453 9488
0783 2118 3150 5470 7022 8507 9732
1068 2121 3775 5618 7048 8603 9989
1113 2204 3793 5667 7115 8632
1160 2265 3939 5936 7181 8823
1184 2343 4037 5959 7473 8984
1329 2426 4072 6292 7549 9033
1360 2488 4622 6317 7630 9080

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:01/01/23

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 723481
2nd Prize Rs.7000/- 49562
3rd Prize Rs.3500/-
00654 00807 02251 09581 15603
17748 19157 73207 77905 99183
4th Prize Rs.200/-
0743 2232 2246 2932 5452 6057 6359
8367 8644 9391
5th Prize Rs.100/-
0749 1345 1813 2526 4623 4956 7898
9290 9486 9834
6th Prize Rs.50/-
0143 1781 2472 3727 4955 6836 8674
0278 2008 2484 3730 4977 7251 8717
0299 2037 2657 3761 5279 7291 8858
0412 2043 2786 3784 5342 7360 8983
0594 2079 2856 3871 5439 7366 9142
0677 2088 2897 4242 5516 7565 9295
0689 2129 2959 4426 5838 7566 9451
0776 2144 3013 4434 5868 7600 9777
0934 2161 3071 4766 5875 7631 9891
0947 2249 3173 4781 6037 7694 9901
1275 2253 3180 4809 6302 7766
1475 2298 3271 4814 6410 7961
1549 2369 3435 4895 6518 8352
1705 2408 3443 4920 6526 8424
1759 2428 3636 4947 6549 8646

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 267853
2nd Prize Rs.7000/- 81576
3rd Prize Rs.3500/-
07183 17595 23904 27231 35208
38473 41385 58143 80273 95200
4th Prize Rs.200/-
0427 0498 2433 2926 3720 4710 4761
5403 6548 9299
5th Prize Rs.100/-
2299 4351 4751 5313 5633 7196 7383
7822 8518 9805
6th Prize Rs.50/-
0116 1934 3603 4833 6352 7985 9319
0701 2139 3614 4990 6464 8049 9351
0752 2180 3631 5049 6500 8290 9391
0965 2412 3695 5337 6651 8357 9444
0992 2533 3898 5425 6932 8426 9550
1145 2556 3960 5483 7004 8694 9886
1176 2563 3972 5553 7116 8761 9925
1264 2679 4004 5731 7203 8855 9931
1467 2729 4105 5740 7284 8866 9941
1641 2887 4118 5752 7402 8963 9990
1739 2952 4236 5816 7453 9050
1745 3016 4258 6094 7484 9090
1778 3059 4475 6132 7556 9132
1793 3104 4551 6148 7654 9209
1876 3461 4814 6225 7746 9294

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:01/01/23

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 366540
2nd Prize Rs.7000/- 84938
3rd Prize Rs.3500/-
27254 37066 46097 51640 53312
54034 54149 55297 57461 66147
4th Prize Rs.200/-
0206 1502 1524 2652 3505 4076 4710
6976 7608 8343
5th Prize Rs.100/-
1854 3677 3761 4604 5941 7602 9441
9473 9633 9853
6th Prize Rs.50/-
0254 1741 2987 3890 6016 7612 8977
0292 2074 3000 3933 6104 7669 9228
0332 2113 3005 4026 6165 8090 9269
0374 2147 3042 4594 6519 8220 9570
0562 2197 3062 4839 6679 8266 9576
0638 2234 3073 4908 7017 8283 9590
0793 2337 3173 5146 7112 8352 9637
0984 2352 3243 5362 7128 8411 9655
1179 2696 3324 5546 7224 8455 9818
1215 2752 3336 5595 7246 8499 9825
1423 2795 3399 5634 7258 8637
1527 2824 3405 5721 7369 8749
1601 2864 3466 5751 7507 8850
1651 2876 3615 5965 7509 8885
1666 2979 3826 6010 7567 8953

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 154795
2nd Prize Rs.7000/- 18019
3rd Prize Rs.3500/-
07349 39734 40230 47808 55564
89094 91545 91844 92333 94681
4th Prize Rs.200/-
1455 1592 3164 3610 4268 4319 7371
7537 7697 7844
5th Prize Rs.100/-
0959 2541 5310 5586 6436 7353 8202
8220 8369 8784
6th Prize Rs.50/-
0032 1536 3035 4733 6200 7072 8678
0217 1595 3137 4804 6247 7151 8744
0236 1708 3182 4865 6296 7347 8844
0239 1757 3205 4911 6327 7560 9043
0304 1786 3286 5296 6337 7656 9157
0398 1838 3390 5354 6345 7775 9181
0459 1858 3618 5684 6427 7826 9254
0502 1895 3629 5833 6512 8238 9347
0523 2047 3740 5847 6563 8392 9366
0649 2093 3864 5881 6617 8410 9759
0699 2289 4036 5926 6684 8514
0735 2514 4143 5938 6727 8571
1194 2522 4204 5942 6806 8630
1492 2717 4264 5944 6874 8638
1524 2757 4641 5949 6937 8677

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:01/01/23

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 924910
2nd Prize Rs.7000/- 68439
3rd Prize Rs.3500/-
12851 33230 46873 52240 55261
58340 60486 63650 77300 79993
4th Prize Rs.200/-
0082 4254 4430 4435 6415 7450 8135
8620 9233 9488
5th Prize Rs.100/-
0244 0280 0533 0591 1566 2743 3725
5701 5930 6597
6th Prize Rs.50/-
0312 1824 2687 4117 5596 7237 8590
0692 1866 2692 4245 5659 7255 8618
0710 2011 3119 4350 5667 7257 8659
0878 2027 3169 4423 5736 7492 8868
0988 2036 3351 4558 5750 7824 8925
0993 2155 3478 4592 5991 7840 9429
1091 2165 3486 4829 6158 7848 9514
1100 2270 3565 5008 6210 7874 9713
1170 2322 3737 5016 6755 7884 9738
1252 2325 3815 5037 6810 8027 9911
1468 2361 3958 5205 6891 8216
1488 2403 3961 5265 6975 8254
1551 2500 3987 5297 7105 8280
1558 2593 3991 5365 7228 8349
1750 2634 4096 5579 7233 8468

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 232539
2nd Prize Rs.7000/- 47447
3rd Prize Rs.3500/-
10123 16137 30698 58237 62738
69995 76903 78077 80545 94460
4th Prize Rs.200/-
1959 1966 2301 3595 3810 4866 5044
5691 6945 9590
5th Prize Rs.100/-
0386 1717 1903 1923 2528 8004 8241
8286 8397 9813
6th Prize Rs.50/-
0032 2030 3422 5018 6459 7485 8385
0077 2074 3483 5174 6479 7512 8392
0139 2196 3670 5291 6546 7702 8516
0181 2243 3677 5400 6602 7835 8658
0471 2586 3693 5428 6699 7841 8792
0557 2682 3704 5437 6732 7842 9277
0675 2761 3782 5623 6884 7864 9358
0761 2807 3802 5826 6906 7874 9548
0784 2828 4071 5863 7004 7938 9732
1230 2848 4102 5886 7120 7982 9911
1255 2865 4183 5939 7183 8034
1305 3159 4225 6015 7247 8067
1748 3163 4358 6033 7292 8085
1834 3189 4376 6244 7421 8327
1952 3270 4854 6394 7444 8382

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:01/01/23

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 863305
2nd Prize Rs.7000/- 96681
3rd Prize Rs.3500/-
17616 28389 39200 39511 41227
52421 63111 63947 74447 85334
4th Prize Rs.200/-
0228 0241 1629 2411 5447 7033 7502
8221 8242 8294
5th Prize Rs.100/-
0070 0696 1867 4324 5565 6170 6208
6425 6575 9178
6th Prize Rs.50/-
0126 2016 4276 5539 6780 8130 9410
0175 2268 4500 5671 6887 8153 9414
0202 2278 4543 5911 6960 8468 9448
0501 2616 4710 5930 7058 8538 9474
0780 2756 4761 5953 7063 8561 9513
0782 2783 4889 6023 7127 8601 9546
0922 2785 4995 6047 7144 8655 9578
1008 2937 5044 6151 7338 8669 9614
1040 3010 5079 6157 7512 8738 9780
1069 3075 5241 6168 7632 8762 9936
1101 3115 5404 6310 7671 8886
1209 3367 5479 6358 7784 9000
1877 3777 5495 6635 7941 9089
1892 3993 5506 6636 8009 9322
2005 4070 5520 6706 8099 9355

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 638992
2nd Prize Rs.7000/- 51935
3rd Prize Rs.3500/-
16538 27320 38194 49383 49833
51482 62688 73924 84420 95571
4th Prize Rs.200/-
0071 1099 2541 3607 5052 5428 5587
7622 8119 8338
5th Prize Rs.100/-
0286 2653 3374 4322 6020 6205 6317
6644 6801 9195
6th Prize Rs.50/-
0097 1315 2727 3976 5577 7266 8650
0141 1399 2730 4009 5622 7372 8700
0199 1459 2769 4105 5639 7507 9180
0239 1466 2787 4151 5739 7690 9226
0549 1578 3140 4498 5861 7726 9276
0620 1659 3212 4501 5900 7733 9315
0636 1756 3289 4550 6313 7768 9529
0688 2031 3357 4568 6451 7892 9637
0725 2054 3469 4879 6716 8061 9897
0794 2141 3519 4942 6850 8132 9977
0846 2182 3614 4947 6874 8200
0997 2292 3689 5098 7028 8249
1012 2485 3719 5118 7110 8291
1072 2606 3813 5369 7208 8339
1280 2690 3947 5468 7243 8443



ఆదివారం సీఎం జగన్మోహనరెడ్డికి టిటిడి అర్చకులు వేద ఆశీర్వచనం అందిస్తున్న దృశ్యం

# సిఎం జగన్‌కు టిటిడి అర్చకులు వేద ఆశీర్వచనం

**విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగిపోదామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. అధికారులు సంక్షేమ కార్యక్రమాల అమలులో అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. గత ఏడాది మనం అనుకున్నదానికన్నా అధికంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయగలిగామంటే అందుకు అధికారులు అంకిత భావం, చిత్తశుద్ధి కారణమన్నారు. కరోనా నియంత్రణ చర్యల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారుల, మంత్రుల సమక్షంలో కేక్ కోసారు. ముఖ్యమంత్రి నివాసంలో కేక్ ఏర్పాటు చేసిన మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు సిఎంతో కేక్ కట్ చేయించారు. శాసన మండలి ఛైర్మన్ కె.మోషన్‌రాజు, మంత్రులు జోగి రమేష్, విడదల రజని, ఎంపీ నందిగామ సురేష్, శాసర మండలి సభ్యులు తలశిల రఘురాం, డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, ప్రభుత్వప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కేవి రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎంవో అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ తరపున సిఎంకి గవర్నర్ స్పెషల్ సిఎస్ ఆర్‌పి.సిసోడియా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గత ఏడాదిలో సంక్షోభకర పరిస్థితులను మనం ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు. ఎటువంటి పరిస్థితులైన తట్టుకుని నిలవగలమనే ఆత్మస్థైర్యం గత ఏడాది నింపిందన్నారు. ఈ ఏడాది ఆ స్ఫూర్తితోనే ముందుకు సాగుదామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి సంక్షేమ ఫలాలు అందిద్దామన్నారు. ఈ విషయంలో అన్ని వ్యవస్థలను అధికారులు సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు, నూతన సంవత్సరం సందర్భంగా సిఎం నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి టీటీడీ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలు, టీటీడీ క్యాలెండర్, డైరీలను సిఎంకు అందించారు. ఉపము ఖ్యమంత్రి (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ టీటీడీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆమరణ దీక్షకు జోగయ్య సిద్ధం

≫ వేపాకులా వాడుకున్నారు తప్ప వారికోసం చేసింది ఏదీలేదని విమర్శించారు. పాలకొల్లు బొమ్మల సెంటర్ వద్ద నిరాహారదీక్ష చేయడానికి పోలీసులు అనుమతించని పక్షంలో తన వయస్సు రీత్యా ఆమరణదీక్షకు ప్రభుత్వం అడ్డుపడిన పరిస్థితిలో ఎక్కడవుంటే అక్కడే తన దీక్ష కొనసాగుతుంది తప్ప వెనక్కు తీసుకునే ప్రసక్తిలేదన్నారు. ఆయన ఇటీవల రంగా హత్య విషయంలో కూడా అత్యంత సంచలమైన వ్యాఖ్యలు చేసారు. కాపుల రిజర్వేషన్‌కోసం అవిశ్రాంతంగా పోరాడతానని ముఖ్యమంత్రి ఎప్పటికైనా నిజానిజాలు గ్రహించి కాపులకు రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఇంతవరకు ఏ కులానికి జరగని అన్యాయం అన్ని ప్రభుత్వాల్లోనూ కూడా ఒక్క కాపులకే జరిగిందని దీన్ని ఇప్పటికైనా సరిచేయాలని కోరారు.

## వారం - వర్జ్యం

**2-1-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ
ఏకాదశి రా.10-12; భరణి సా.04-53
వర్జ్యం తె.05-21 ల
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# కబడ్డీ ఆడుతూ యువకుడు మృతి

≫ అన్ని ఏర్పాట్లు చేశారు. కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించేలా ప్లాన్ చేశారు. చుట్టుపక్కల గ్రామాల జట్లు సైతం కబడ్డీ పోటీలో పాల్గొన్నాయి. కొవ్వాడ, ఎరుకొండ, యోరుకొండ, అగ్రహారం గ్రామాల జట్లు పాల్గొన్నాయి. కొవ్వాడ ఎరుకొండ జట్లు కబడ్డీ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో తలపడ్డాయి. కూతకు వచ్చిన వెంపడాం క్రీడాకారుడ్ని పట్టుకునే ప్రయత్నం చేశాడు యోరుకొండ ఆటగాడు రమణ. ఆ వెంటనే వెనక ఉన్న ఇతర క్రీడాకారులంతా రమణపై పడ్డారు. దీంతో రమణ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి ప్రాణం పోయింది. కబడ్డీ ఆటలో తోటిఆటగాళ్లు మీద పడటంతో ఊపిరాడక చనిపోయాడా? లేదంటే ఆటలో ఇంకేదైనా జరిగిందా అన్న అనుమానాల మధ్య రమణ డెడ్‌బాడీని కేజీహెచ్‌కు తర లించారు. బాధిత కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆటకు వెళ్లొస్తానన్న రమణ శవమైకనిపించడంతో తట్టుకోలేకపోతున్నారు. తమ కుమారుడు చనిపోవడంతో రమణ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# ప్రపంచ జనాభా 794.26 కోట్లు

≫ 0.94శాతం వృద్ధినమోదయింది. గత ఏడాది జనవరి ఒకటవ తేదీతో పోలిస్తే 7,37,72,634 మంది పెరిగినట్లు నిర్ధారణ అయింది. కొత్తసంవత్సరం లెక్కల ప్రకారంచూసినా ఈ ఏడాది కాలంలో సగటున 4.3 మంది జన్మించగా ప్రతిసెకనుకు ఇద్దరుచొప్పున చనిపోతున్నట్లు మరోపక్క ఐక్యరాజ్యసమితి జనాభా లెక్కల విభాగం తేల్చింది. అలాగే కొత్తసంవత్సరం రోజున అమెరికా జనాభా 33,42,33,854గా అంచనావేసారు. 2025 నాటికి అంతర్జాతీయ జనాభా డేటా బేస్‌ను పరిశీలిస్తే భారత్ చైనాను అధిగమిస్తుందని తెలుస్తోంది. 142కోట్లమంది జనాభాగా మారుతుందని అంచనా. ఈరెండుదేశాలే ప్రపంచంలో జనాభా పరంగా పోటీపడుతుంటే అమెరికా ఇప్పటికీ మూడోస్థానంలోనే ఉంది. నైజీరియా కూడా 2045నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్దజనాభా ఉన్నదేశంగా మారుతుందని అంచనా. ఆదేశంలో 38.8కోట్లమంది జనాభాగా రికార్డు సాధిస్తుందని తెలుస్తోంది.

# భారీ పేలుడు

≫ జరిగిన ఆర్మీ ఎయిర్‌పోర్టుకు పౌర విమానాశ్రయం 200 మీటర్ల దూరంలో ఉన్నది. ఇంటీరియర్ మంత్రిత్వశాఖ కార్యాలయానికి సమీపంలో ఉంది. అదే ప్రాంతంలో గతేడాది అక్టోబర్‌లో ఆత్మాహుతి దాడి జరగగా నలుగురు మృతి చెందారు. 2021లో తాలిబన్లు అధికారం చేపట్టిననాటి నుంచి అఫ్ఘానిస్థాన్‌లో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ అనుబంధ సంస్థకు చెందిన తీవ్రవాదులు హింసాత్మక దాడులకు పాల్పడుతున్నారు. ఆ దేశంలోని షియా వర్గీయులతోపాటు తాలిబన్ పెట్రోల్ బృందాలను లక్ష్యంగా చేసుకొని ఐఎస్ తీవ్రవాదులు దాడులకు తెగిస్తున్నారు.

## టిడిపి నాయకుల నివాసాల్లో నూతన సంవత్సర వేడుకలు

**జగ్గయ్యపేట, జనవరి 1, ప్రభాతవార్త:** జగ్గయ్యపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకుల నివాసాల్లో ఆదివారం ఉదయం చేరుకున్న పార్టీ కార్యకర్తలు, గ్రామీణప్రాంత నాయకులు నూతన ఆంగ్ల సంవత్సరం-2023 వేడుకల్లో భాగంగా పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, మిఠాయిలు పంచిపెడుతూ ఆనందోత్సాహాలు ప్రదర్శించారు. మాజీమంత్రి, టిడిపి విజయవాడ పార్లమెంటరీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ల నివాసాలు పార్టీ కార్యకర్తల రాకతో సందడిగా మారింది. తాతయ్య పలువురు పార్టీ నాయకులు రఘురామ్ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

# పిహెచ్‌సిలలో ఆరు ప్రత్యేక వైద్యసేవలు

≫ బాటులో ఉంటాయి. ఆ తర్వాత ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో వస్తే డాక్టర్‌కు ఫోన్ చేస్తే పది నిముషాల్లో ఆస్పత్రికి చేరుకుంటారు. గతంలో ప్రతికుటుంబానికి ఒక వైద్యుడు అన్నట్లుగా పరిస్దితులు ఉండేవన్నారు. గ్రామాల్లో కుటుంబ వైద్యులు(ఫ్యామిలీడాక్టర్స్) కాన్సెప్ట్ అమలు లోకి తీసుకుని వచ్చినట్లు వెల్లడించారు. ఈ వ్యవస్దలో ప్రతి రెండు వేల కుటుంబాలకు ఒక వైద్యుడు బాధ్యుడుగా ఉంటారు. కేరళ, తమిళనాడు తరహాలో ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేసే దిశగా చర్యలు అమలుచేస్తున్నట్లు వివరించారు. ప్రతి పిహెచ్‌సిలోను ఇద్దరు వైద్యులు ఉండేలా నియామకాలు పూర్తయ్యాయన్నారు. ఇందుకు సంబంధించి వైద్యఆరోగ్యశాఖ కమిషనరేట్ పరిధిలో స్పందించాలన్నారు. 46వేలకుపైగా వైద్యరంగంలో ఉద్యోగాలను కల్పించడంతో పాటుగా, భారీ స్పెషలిస్టువైద్యులను నియమించామన్నారు. ఇంకా ఎక్కడైనా ఖాళీలు ఉంటే భర్తీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు .కచ్చితంగా వైద్యులు, వైద్యఆరోగ్య సిబ్బంది ఆస్పత్రులకు హాజరు కావాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోగాని, ఆరోగ్య వికాస కేంద్రాల్లోగాని ఫీడ్ బ్యాక్ సరిగ్గా లేదని వస్తే ఎవ్వరిని ఉపేక్షించవద్దన్నారు. గ్రామీణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్య సేవలతో పాటు రక్తపరీక్షలుతో పాటు ఎక్స్‌రే, స్కాన్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు. ఈ దిశలో అత్యాధునీక సదుపాయాలతో ప్రతి ఆరోగ్యకేంద్రంలో ల్యాబ్‌లు ఏర్పాటు జరుగుతుందన్నారు. ల్యాబ్‌లో పరీక్షా ఫలితాలు వచ్చిన వెంటనే అక్కడే వైద్యం చేస్తారన్నారు. రాత్రిపూట వైద్యానికి వస్తే డాక్టర్‌కు ఫోన్ చేస్తే వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్‌నర్సులు అందుబాటులో ఉంటారన్నారు.. ప్రాథమిక వైద్యానికి సంబందించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుతామన్నారు. ఇకమీదట ఆదివారం మినహా ఆరు రోజులు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అసాంక్రమితవ్యాధులకు ఔట్‌పేషెంటు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వ్యాధులకు ఈ క్లీనిక్‌లు పనిచేస్తాయి. వ్యాధి తీవ్రతను బట్టి రిఫరల్ విధానం అంటే పెద్దాస్పత్రులకు పంపించే ఏర్పాట్లు జరుగుతాయి. ఈ వ్యాధులకు మందులన్నీ రోగులకు ఉచితంగా ఇస్తారన్నారు, ఇప్పటివరకు పిహెచ్‌సీల్లో ప్రాథమిక వైద్యమే (ఎంబిబిఎస్ డాక్టరు చేసే వైద్యమే) లభించేది. ఇకమీదట ఆరు రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందించనున్నారు. ఈఎన్‌టి, డెంటల్, కంటిజబ్బులు, మెంటల్ హెల్త్, గేరియాట్రిక్, గైనకాలజీ సేవలు అందిస్తారన్నారు. పేద వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్యను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రభుత్వ నిర్దేశిత ప్రణాళికలన్నింటిని కార్యచరణలోకి తీసుకుని వచ్చే బాధ్యత అధికారులదన్నారు. అన్ని పరిస్దితులను సమన్వయం చేసుకుంటూ మన లక్ష్యాలను సాధించాలన్నారు.

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**వృషభం:** ప్రయాణం లాభిస్తుంది. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

**మిథునం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు. సామాన్య ధన లాభ సూచన.

**కర్కాటకం:** వివాదాలు సమసిపోతాయి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** శుభ వార్తలు వింటారు. స్త్రీలకు స్థిరాస్తి కలిసొస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** ఉద్యోగులకు స్థాన చలనం. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**తుల:** ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.


**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**మకరం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారులకు లాభం.

**కుంభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కళాకారులకు ప్రోత్సాహం.

**మీనం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. శత్రువులు మిత్రులవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం


**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 66.50 కోట్లు
మరణాలు-66.97 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 265
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 7
మృతులు -0

# రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సుప్రవ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు



స్వామివారి ప్రసాదాన్ని గవర్నర్‌కు అందిస్తున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి,పక్కన ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్‌లో ఆదివారం నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు పలువురు మంత్రులు,ప్రజా ప్రతినిధులు అధికారులు స్వయంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి(దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ దంపతులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్చాలను అందించారు. చిరు సత్కారం చేసారు. అనువరణగా తిరుమల తిరుపతి దేవస్థానం, విజయవాడ శ్రీకనకదుర్గమ్మ తల్లి ఆలయ అర్చకస్వాములు,పండితులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు వేదాశీస్సులు అందించారు.టీటీడీ అర్చకస్వాములు శ్రీవెంకటేశ్వర స్వామి క్యాలెండరు,డైరీలను,దుర్గమ్మ ఆలయ ప్రసాదాన్ని,అమ్మవారి చిత్రపటాన్ని ఆ దేవాలయ అర్చకులు గవర్నర్ బిశ్వభూషణ్ హరి చందన్,సుప్రవ దంపతులకు అందజేసారు. టీటీడీ బోర్డు చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులను సత్కరించారు.తిరుమల వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అందజేసారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా, ఎంపీ నందిగం సురేష్,ఎంఎల్‌సీ తలశిల రఘురామ్,బీసీ సంక్షేమ శాఖ సంచాలకులు అర్జునరావు, ఎన్టీఆర్ జిల్లా పాలనాధికారి ఢిల్లీరావు,సంయుక్త పాలనాధికారి నుపూర్ అజయ్‌కుమార్, మైనార్టీ సంక్షేమశాఖ డైరెక్టర్ కిశోర్,విజయవాడ నగర పాలకసంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ తదితరులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర అభినందనల కార్యక్రమంలో ముఖ్య సమాచార కమిషనర్ బివి రమణకుమార్, కమిషనర్లు కాకర్ల చెన్నారెడ్డి, పి.శ్యామూల్ జొనాధన్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి, ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి ఫరీడాలతో పాటు రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్,ఉప కార్యదర్శి నారాయణ స్వామి,శ్రీదుర్గమల్లేశ్వరస్వామి ఆలయ ఈవో భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.





ఆదివారం సీఎం జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపిస్తున్న సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి

# సిఎం జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎస్, డిజిపి

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:**ముఖ్యమంత్రి జగన్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి కలుసుకున్నారు.ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పుష్పగుచ్ఛాన్ని అందించారు.ఈ సందర్భంగా సంక్షేమ కార్యక్రమాలపై సీఎస్ జవహర్‌రెడ్డితో సీఎం జగన్ కొద్దిసేపు మాటాడారు.అనంతరంగా డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎం జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఆయన స్వయంగా ముఖ్య మంత్రి నివాసగృహానికి వెళ్ళి న్యూయర్ గ్రీటింగ్స్ తెలిపి పుష్పగుచ్చాన్ని అంద జేసారు.డీజీపీతో సహా పలువురు పోలీసు అధికారులు ముఖ్యమంత్రిని కలుసుకుని నూతన సంవత్సరాభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఈ నూతన సంవత్సరం ప్రజలందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు.అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ముఖ్యంగా పోలీసుశాఖ శాంతి భద్రతల నియంత్రణలో మరింతబాధ్యతగా వ్యవహరించాలన్నారు.అత్యవసర సందర్భాల్లో వినియోగానికి అందుబాటులోకి తీసుకుని వచ్చిన తక్షణ స్పందన వాహనాలను సద్వినియోగం చేయాలన్నారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాల నియంత్రణకు దిశ చట్టం పరిధిలో మరింత కృషి చేయాలన్నారు.





# నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలి

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల,జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సరంలో శుభాలు కలగాలని పలువురుప్రముఖులు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో శ్రీవారినిదర్శించుకుని ఆశీస్సులందుకున్నట్లు తెలిపారు. ఆదివారం నూతన ఆంగ్ల





సంవత్సరం సందర్భంగా తెల్లవారుజామున తిరుమల శ్రీవారిని పలువురుప్రముఖులు దర్శించుకున్నారు. టిటిడి ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మాం, డిప్యూటీ ఇఓలు రమేష్‌బాబు, హరీంద్రనాథ్ ఏర్పాట్లుచేసి స్వామివారి దర్శనం చేయించారు. జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవీంద్రబాబు, జస్టిస్ రవినాథ్ తిలహరి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కార్తీక్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు ముత్యాలనాయుడు, నారాయణస్వామి, ఎంపి వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, తమిళనాడు మంత్రి గాంధీ, తెలంగాణా కాంగ్రెస్ నేత భట్టివిక్రమార్క, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, సినీ నటుడు రాజేంద్రప్రసాద్ తదితరులు నూతన సంవత్సరంలో దేవదేవుడిని దర్శించుకున్నారు.

# స్విమ్మర్ల నూతన సంవత్సర వేడుకలు

**జగ్గయ్యపేట, జనవరి 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని ఓంకారేశ్వరస్వామివారి దేవాలయ పాలేటి ఘాట్‌లో స్విమ్మర్లు ఆదివారం నూతన ఆంగ్ల సంవత్సరం-2023 వేడుకలు ఆనందోత్సాహాలతో కోలాహలంగా



నిర్వహించారు. చిన్నారి స్విమ్మర్లు కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్ర మంలో డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టీమ్ మేనేజర్ ఏ కళ్యాణ్, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్ దంపతులు యలదండి శ్రీనివాసరావు-ఉమామహేశ్వరి, యూత్ కోచ్ పొట్టాబత్తిన సందీప్, స్విమ్మర్లు డాక్టర్ గుర్రం పాపారావు, తనుష్క, ఏనుగుల సీతరావమ్మ, తుపాలకు పిచ్చయ్య-లక్ష్మి దంపతులు, గురవయ్య, కేశవులు, వర్మ, గంధం రాంబాబు, ఎస్‌కె వాహబ్, చరణ్‌తేజ్, శ్రీలత, శ్రీలక్ష్మి, మాధవ్, పూర్ణ, నాగ వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో కూడా జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో స్విమ్మర్లు తలపడి జగ్గయ్యపేట ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోచ్ పాండురంగారావు ఆకాంక్షించారు.

# రైతుల కోసం 'అగ్రిల్యాబ్'లు

≫సరఫరా చేయడానికే మీటర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పాలన్నారు.ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ,మండల,డివిజన్.జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ట్రాన్స్‌ఫార్మర్లు,మీటర్ల ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు,ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు.అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ(ఈఈఎస్‌ఎల్)తో మాట్లాడాలన్నారు.రైతులు ఐఎస్‌ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కలిపించాలన్నారు.కెపాసిటర్లు కుడా ఐఎస్‌ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. నూటికి నూరుశాతం ఫీడర్ల ద్వారా ఉచిత విద్యుత్తును వ్యవసాయానికి అందిస్తామని రైతులకు మనం చెప్పిన పరిస్దితులకు అనుగుణంగా చర్యలు ఉండాలన్నారు,ఉచిత వాగ్దానానికి మనం కట్టుబడి ఉంటామన్నారు. చిన్న,మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు.5లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా,ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు.అందుకోసం ఎస్‌ఓపీ ఖరారు చేయాలన్నారు.ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు.ఆ తేదీ మాత్రం ఎట్టి పరిస్దితుల్లోను తప్పిపోకూడదన్నారు.బోరు వేయడంతోనే సరిపోదన్నారు.నీరు పడిన తరువాత ఖచ్చితంగా నెల రోజుల లోపు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి,పంపుసెట్ బిగించాలన్నారు.

# సంక్రాంతికి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 1 ప్రభాతవార్త:** రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, ఉభయ తెలుగురాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వేజోన్ మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్07050 ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 07న శనివారం తిరుపతి నుంచి బయల్దేరుతుందని వీటితోపాటు, వికారాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే నెంబర్07051 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు వికారాబాద్ నుంచి ఈ నెల 08 ఆదివారం, కాకినాడ టౌన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07057 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 09న సోమవారం, కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07058 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10మంగళవారం, తిరుపతి నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 07070 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 11న బుధవారం, వికారాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07071 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 గురువారం, నర్సాపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07071 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13న శుక్రవారం, కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07073 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 14 శనివారం, హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07083 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు ఈ నెల 12న గురువారం, తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07084 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 13న శుక్రవారం, హైదరాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07085 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14న శనివారం, నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07086 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15న, ఆదివారం, తిరుపతి నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 07079 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 15న, ఆదివారం వికారాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07080 ఎక్స్‌ప్రెస రైలు ఈ నెల 16న సోమవారం, నర్సాపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07081 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17న మంగళవారం, కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07082 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18న బుధవారాల్లో నిర్ణీత వేళల్లో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ రైళ్లకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించామన్నారు.

# సమాచారశాఖ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరుగుతాయి.ఈ సందర్భంగా సమాచార శాఖ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డి కేకును కోశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు విశేష ప్రచారంకలిగించేందుకు శాఖా సిబ్బంది విశేషంగా కృషి చేయాలన్నారు.ప్రధానంగా ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన నవరత్నాలు కార్యక్రమాలను పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.వీటి గురించి ప్రజలకు వివరంగా తెలియాలన్నారు. సూర్యచంద్రరావు, టి,కస్తూరి, సదారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన గేటు

# వైకుంఠ ఏకాదశికి క్యూలైన్లలో మార్పులు, చేర్పులు

**శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా క్యూలైన్లలో మార్పులు, చేర్పులు చేపట్టారు.ఆదివారం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా వచ్చిన భక్తులు ఎదుర్కొన్న సమస్యలు పరిశీలించిన ఇఓ వికెసాగర్ బాబు సోమవారం వైకుంఠ ఏకాదశికి పలుమార్పులు చేపట్టారు.ఈ నేపథ్యంలో ఆలయంలో చోటు చేసుకుంటున్న అధికారులపై దాడులు దళారుల దందాలకు సంబంధించి దేవాదాయశాఖ నుంచి అందిన సమాచారం మేరకు ఆలయంలోని క్యూలైన్లలో పలు మార్పులు చేర్పులు చేపట్టారు.ఈ నేపథ్యంలో గతంలో రూ.200ల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసినవారు. రూ.1500ల పూజలు జరుపుకున్న వారితో పాటు రూ.2500ల టిక్కెట్లు, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు అభిషేకం టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు ఒకే గేటు నుంచి ప్రవేశించే వారు.అయితే దీని వల్ల నిజమైన దర్శనం టిక్కెట్లు కొనుగోలుచేసిన వారి కన్నా దళారుల దందా పెచ్చుపెరిగింది. ప్రశ్నించిన సిబ్బందిపై దళారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ వాస్తవాలను పరిశీలించిన ఇఓ వికెసాగర్‌బాబు పలు మార్పులు చేర్పులు చేసారు. గతంలో ఒకే ద్వారం గుండా ప్రవేశించే టిక్కెట్లుకు సంబందించి పలు మార్పులు చేపట్టారు. ఇక మీదట రూ.200 టిక్కెట్లు కొనుగోలు చేసినవారు రూ.1500 పూజలు జరిపించుకున్న వారు ఒకే గేటు ద్వారా అనుమతిస్తారు.ఇక రూ.2500ల టిక్కెట్లు, 5వేల రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లు, అభిషేకాల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు ఒకే గేటు ద్వారా సరాసరి అనుమతిస్తారు. ఈ మార్పులు చేర్పులు సంస్కరణలకు నిదర్శనమని చెబుతున్నారు.

# టిడిపి అధికారంలోకి రావటం ఖాయం

## నిలిచిన పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం

## దేశంలోనే నెంబర్1 అవినీతిపరుడు జగన్‌రెడ్డి

## గుంటూరు సభలో చంద్రబాబు

**గుంటూరు, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** గడచిన 2022 ఏడాది మొత్తం రాష్ట్రంలో విధ్వంసాలు, విద్వేషాలతో సాగిందని, అంతేకాకుండా జగన్ పాలనలో ఇవి జరుగుతూనే ఉన్నాయని తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. 2023లో ప్రజల కష్టాలు తొలగిపోయి, పేదలకు మంచి భరోసా కల్పించే ఏడాది కావాలి అని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం గుంటూరు వికాస్‌నగర్‌లో ఉయ్యూరు ఫౌండేషన్ నేతృత్వంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ సభలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో పేదల కోసం తొలుత ఆలోచించిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆరే అని అన్నారు.. పెత్తందారీ రాజకీయాలున్న రోజుల్లో పేదల కోసం ఆయన తెదేపా ను స్థాపించారన్నారు.. నాడు బియ్యంతో భోజనం అనేది గగనంగా ఉండేదని, ఎన్టీఆర్ వచ్చిన తర్వాత రూ.2కే కిలో బియ్యం ఇచ్చి పరిస్థితిని మార్చారని అన్నారు.. ఆ తర్వాతే దేశంలో ఆహార భద్రత వచ్చిందన్నారు.. ప్రతి ఒక్కరికీ తిండి, బట్ట, ఇల్లు ఉండాలని రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చింది ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీనే అన్నారు.. పేదలకు దేశంలో మొదటిసారి పక్కా ఇళ్లు ఇచ్చిన వ్యక్తి నందమూరి తారకరామారావు అన్నారు. చేనేతలకు న్యాయం చేయటానికి పేదలకు దుస్తులు ఇవ్వటానికి నాడు చీరదోతి కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. కాగా నేడు 30వేల మంది పేదలకు నేడు ఎన్టీఆర్ జనతా వస్త్రాలు ఇవ్వటాన్ని అభినందిస్తున్నానని అన్నారు. 2014లో తెదేపా వచ్చిన తర్వాత సంక్రాంతి కానుక ఇచ్చామన్నారు.. రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక ఇచ్చామన్నారు. ఇపుడు సంక్రాంతి కానుక పేరుతో ఉయ్యూరు ఫౌండేషన్ ద్వారా ఒక కిట్ ఇవ్వటం మంచి పరిణామం అన్నారు.. చాలా మంది డబ్బు సంపాదిస్తారని, ఆ డబ్బు పేదలకు ఖర్చుపెట్టే శ్రీనివాసన లాంటి వారిని మనం అభినందించాలన్నారు. ఉయ్యూరు ఫౌండేషన్ నుంచి ఇప్పటికే గుంటూరు, హిందూపూర్‌ల్లో అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నారని అన్నారు.. కాగా నూతన సంవత్సరం ప్రారంభం రోజున 30 వేల మందికి సంక్రాంతి కిట్ అందజేస్తున్నట్టు తెలిపారు. తెదేపా ఎపుడూ పేదల పక్షమే అని, 2014లో రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2వేలు చేయటం జరిగిందన్నార. నాడు 54 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చామని, ఇంట్లోఎంత మంది లబ్ది దారులు ఉంటే అంత మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. కాగా ప్రస్తుతం రాష్ట్రం లో వైకాపా ప్రభుత్వం రకరకాల కొర్రీలు పెడుతోందని విమర్శించారు. ఇంటికి ఒకటే పెన్షన్ అంటోందని అన్నారు. నాడు అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు రూ.15 ఖర్చుతో మూడు పూటలా పేదల కడుపునింపుకునే సౌకర్యం ఉండేదని,నేడు అన్నా క్యాంటీన్లను ఎందుకు మూసివేశారని ఆయన ప్రశ్నించారు.. దీనిపై సిఎం జగన్ సమాధానం చెప్పాలని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్నదానం ప్రారంభించింది ఎన్టీఆరే అన్నారు. కాగా ఇవాళ లక్షల మందికి అక్కడ అన్నదానం జరుగుతోందని అన్నారు. పేదలంతా పండుగ చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే నాడు సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తోఫా ఇవ్వటం జరిగిందన్నారు. కాగా నేడు సిఎం జగన్ వీటన్నింటినీ నిలిపివేశాడన్నారు.. తెదేపా అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి రోజే పెన్షన్ రూ.3000 అయ్యేదన్నారు.. పేద మహిళల పెన్షన్లు కూడ ఈ ప్రభుత్వం తొలగించేస్తోందన్నారు.. తెదేపా అధికారంలోకి రావటం ఖాయం అన్నారు. నిలిచిపోయిన పథకాలను తిరిగి ఇవ్వటం ఖాయం అన్నారు. 300 యూనిట్ల కరెంట్ వాడుతున్నారనో,,, ఇంట్లో ఇంకొకరికి పెన్షన్ ఉందనో ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలను తొలగించటం సరికాదన్నారు.. పేదల పథకాలపై పెత్తందారీ ఆలోచనలు మంచి పద్ధతి కాదన్నారు. పేద విద్యార్థులు బాగా చదువుకుంటే డబ్బులు సంపాదించవచ్చని, అందుకే విదేశీ విద్య పథకం తెచ్చానన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కూడ తెచ్చామన్నారు. ఇపుడు అన్నీ రద్దుచేశారని అన్నారు. బిసిలకు చెందిన ఆదరణ పథకం రద్దయ్యిందని, దళితులకు చెందిన 27 పథకాలు రద్దుచేశారని అన్నారు. ముస్లింలకు పెళ్లి పీటల మీదనే పెళ్లికానుక అందజేసేవాళ్లమని, కానీ ఇపుడు 10వ తరగతి చదవకపోతే దుల్హన్ పథకం రద్దుచేశారన్నారు. నా జీవితం పేదలకు అంకితమని, వారిని పైకి తెచ్చేందుకునే నేను ఉంది అన్నారు. జగన్ రెడ్డికి పాలన చేతకాదని, రాష్ట్రం జగన్ పాలనలో తిరోగమనంలోకి పోతోందన్నారు. జగన్‌ను నమ్ముకుంటే పేదలకుగానీ, రాష్ట్రానికి గానీ ఎటువంటి లాభమూ ఉండదన్నారు.

సంపద సృష్టిస్తే ఆ సంపద ప్రజలకు పంచటానికి ఉంటుందన్నారు. జగన్ ప్రభుత్వం ఒక పెద్ద అవినీతి ప్రభుత్వమని, దేశంలో నెంబర్1 అవినీతి పరుడు జగన్‌మోహనరెడ్డి అన్నారు. రూ.373 కోట్ల ఆస్తి జగన్ రెడ్డికి ఉందని, దేశంలో అందరి సిఎంల సందద రూ.317 కోట్లు అని అన్నారు. జగన్ ఒక అవినీతి చక్రవర్తి అని అన్నారు. పేదల సంపద దోచుకున్న జగన్ పేదల గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నారు. ఇసుక మొత్తం దోపిడీ, మద్యం మొత్తం దోపిడీ. ఈ ప్రభుత్వమే పెద్ద దోపిడీ ప్రభుత్వమన్నారు. మేం కట్టిన టిడ్కో ఇళ్లను పేదలకు ఇచ్చిఉంటే పేదలకు ఒక ఆస్తిగా ఉండేదన్నారు. నాడే జన్మభూమి కార్యక్రమం నిర్వహించామని, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిచేయటం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తం గా ఉన్న ఎన్నారైలు రాష్ట్రానికి రావాలని రాష్ట్రాని కాపాడుకుందా మన్నారు. మీ ఆశీస్సులు కావాలని పేదవర్గాలను కోరుతున్నానని, ఎన్టీఆర్ కలలుగన్న పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దామని చంద్రబాబుపిలుపు నిచ్చారు.



ఆదివారం గుంటూరు వికాస్‌నగర్‌లో జరిగిన సభలో కానుకలు పంపిణీ చేస్తున్న చంద్రబాబు

# ఆంగ్ల సంవత్సరాదికి కిట కిటలాడిన శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త:** గతంలో ఆంగ్ల సంవత్సరాది అంటే అదో పండగ. ఆలయాల్లో హంగామా! ప్రత్యేక ఏర్పాట్లు, అలంకారాలు, ఇసుకేస్తే రాలనంత రద్దీ. మూడేళ్ళుగా ప్రభుత్వం తెలుగుసంవత్సరాది సం దర్భంగానే సంబరాలు, ఆర్భాటాలు ఉండాని ఆంగ్ల సంవత్సరాది హంగామాలకు స్వస్తి చెప్పాలని జిఓ జారి చేసింది. దాంతో అంగ్ల సంవత్సరాది వేడుకలకు బ్రేక్ పడింది. రెండేళ్ళు కరోనా కట్టడితో అంతంత మాత్రంగా వచ్చిన జనం ఈ ఏడాది మళ్ళీ విజృంభించారు. అంతేకాక ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఆలయం కిట కిటలాడింది. మారుతున్న కాలం. గత మూడేళ్ళ నుంచి మన సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నారు. సంప్రదాయాలు,సంస్కృ వేదికలు దేవాలయాలు. అక్కడ నుంచి మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి అలంకారాలు,అర్భాటాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. దాంతో ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో చక్కగా దేవుళ్ళను దర్శించుకుం టున్నారు.గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఏర్పాట్లు అయితే భారీ సంఖ్యలో చేపట్టారు.కానీ భక్తులే కరువయ్యారు.

**ఆర్భాటాలకు దూరం: సుదర్శనంతో..** ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఆదివారం పట్టణానికి చెందిన భక్తులకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తజనానికి సుదర్శనం,సత్వర దర్శనం కల్పించిన దేవస్థానం భక్తుల ప్రశంసలందుకున్నారు.దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆంగ్ల సంవత్సరాది సంవ్సతరాల సందర్భంగా ప్రత్యేకత సంతరించుకుంటుంది. భక్తులు వేలాది మంది తరలి వచ్చారు. వారికి సదుపాయాలు కల్పించటంలో అధికారులు నిమగ్నమౌతున్నారు. వేలాది మంది భక్తులు వచ్చినా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికెసాగర్‌బాబు ఇక్కడి వాతావరణాన్ని బట్టి మూడు రోజులుగా ముందుజాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టారు.దాంతో వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం లభించింది. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకున్న తరువాత ఉచిత ప్రసాదం అందించారు. అంతేకాక ఇక్కడ ఏర్పాట్లుచాలా చక్కగా ఉందని ప్రశంసించారు. గతానుభవంతో ఇఓ వికె సాగర్‌బాబు, ఇంజనీర్లు చక్కటి ప్రణాళిక రూపొందించారు. అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఉచిత ప్రసాదాలతో పాటు మంచినీటి సరఫరాచేశారు.భద్రతలో ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు.

**శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాట్లు అదరహో:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలనే అంశం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ట్రయల్‌రన్‌గా నిర్వహించటం ఆనవాయితి. ఉదయం నుంచి స్థానిక భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆర్భాటాలకు స్వస్తి చెప్పటంతో ఎంతో చక్కగా దర్శించుకున్నారు. ఇక దర్శనానికి చక్కటి ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు ఓ క్యూ, విఐపిలకు మరో క్యూ, వివిఐపిలకు ఇంకొక క్యూ ద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. సామాన్యభక్తులకు జనరల్ క్యూను ఏర్పాటు చేశారు. ఒక సారి క్యూలైన్లో ప్రవేశించిన తరువాత బయటకు వచ్చే వీలు లేకుండా అలాగే గేట్లు వద్ద తాళాలు తగిలించి ఎవ్వరిని అక్కడ కాపలా ఉంచలేదు.దాంతో



వచ్చిన భక్తులు క్యూలైన్లలో వెళ్ళి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అధికారులు ముందుగా నిర్ణయించుకున్నట్లే ఇక గర్భగుడి వద్ద విఐపిలకు లఘుదర్శనం,వచ్చిన భక్తులకు సత్వర దర్శనం అనుమతించారు.దాంతో వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంతృప్తిగా దర్శనం చేసుకున్నారు.అంతేకాక వేకువ జామున ఆలయం తెరచినప్పటి నుంచి భక్తులకు ఉచిత ప్రసాదాల్ని అందించారు. నిత్యాన్నదాన అన్న ప్రసాదంలో వేల మందికి అవకాశం కల్పించారు. ఉదయం నుంచి నిరాటంకంగా భోజన వసతి కల్పించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం చేసుకునేందుకు ఇఓ వికెసాగర్‌బాబు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపుల్‌ఇన్స్‌పెక్టర్లు,అధికారులు హరియాదవ్, సురేష్‌రెడ్డి, శ్రీనివాసులు రాజు, ఇఓ సిసి హరిలు పర్యవేక్షించారు.

**సాయిబాబా సన్నిధిలో..** పట్టణంలోని కర్నాల వీధిలో వెలసిన షిరిడిసాయిబాబ ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాను ప్రత్యేక పూలతో అలకరించారు. ఉదయం నుండి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో అలంకరణ చేయడంతో ఆకట్టుకుంది. అలాగే చెన్నై రోడ్డులోని సాయిబాబ గుడి నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకొన్నారు. తేరు వీధిలో వెలసియున్న షణ్ముఖస్వామి ఆలయం నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎంతో మంది భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు.

వార్త

మితభాషి ఎక్కువగా వినగలుగుతాడు కనుక, అతనే అధికంగా నేర్చుకుంటాడు.

- లాబ్ సాంగ్‌రపా

# అమెరికాపై బాంబ్‌సైక్లోన్ ముప్పేటదాడి!


ప్రపంచదేశాలకు దిశానిర్దేశం చేసే అగ్రరాజ్యం ఇపుడు స్వదేశంలోనే అతలాకుతలం అయింది. అమెరికా చరిత్రలోనే ఎన్నడూలేనంత ఉధృతస్థాయిలో మంచు తుపాను సుమారు 13 రాష్ట్రాలప్రజలను అతలాకుతలం చేసింది. కెనడానుంచి ఈ తుపాను దక్షిణం వైపున ఉన్న రియోగ్రాండ్ వరకూ తనప్రతాపం చూపిస్తోంది. తుపాను కారణంగా కరెంటులేక అనేకమంది తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. ఇప్పటివరకూ 61మంది ఈ తుపాను తీవ్రతకు బలయిపోయినట్లు తేలింది. క్రిస్మస్ సంబరాలు సైతం చేసుకోలేని స్థితికి ఈప్రాంతాల ప్రజలు చేరుకున్నారు. సుమారు 18 లక్షలకుపైగా కుటుంబాలు విద్యుత్ సరఫరా లేక, రోడ్లపైకి మంచు గుట్టలు గుట్టలుగా పేరు కునిపోయి ఇళ్లనుంచి బయటకు రాలేనిపరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా 16వేలకుపైగా విమానాలు రద్దయ్యాయి. గత వారం రోజులుగా అమెరికాను కుదిపేస్తున్న అతిపెద్ద ప్రకృతి బీభత్సం అంటే ఈ బాంబ్‌సైక్లోన్ అనే చెప్పాలి. కెనడా, అమెరికా ఈ రెండుదేశాల్లోను ఇపుడు అతిపెద్ద మంచుతుపానుకు కొన్ని ప్రాంతాలే పూర్తిగా మంచుతో కప్పేసి మంచు ఎడారిగా మారిపోయాయి. వాతావరణ మార్పులకు లోనయి అత్యంత తీవ్రస్థాయి శీతలపవనాలు వీచే ఈ బాంబ్‌సైక్లోన్ ఇపుడు వాతావరణ ఒత్తిడికి తగినట్లుగా దిశమార్చుకుంటుంది. అత్యంత వేగంగా చుట్టుముట్టే బాంబ్ సైక్లోన్ పరిసర దేశాలపైనా ప్రభావం చూపిస్తుంది. రానురాను ఈ మంచుతుపాన్లు కాస్తా పెను ఉప్పెనగా మారుతుంటాయి. భారీఎత్తున మంచు పేరు కునిపోవడంతోపాటు విద్యుత్ షాక్‌లు, విమానసర్వీసులు రద్దు, రైళ్లరాకపోకలు నిలిచిపోతుంటాయి. రహదారుల పైకి మంచుగుట్టలుగా పేరుకునిపోతుండటంతో తరచూ రోడ్డుప్రమాదాలకు సైతం హేతువవుతుంటుంది. ప్రస్తుతం అమెరికాను కుదిపేస్తున్న మంచుతుపాను 12 రాష్ట్రాలను అతలాకుతలం చేస్తోంది. కొలరాడో,ఇల్లినాయిస్, కన్సాస్, కెంటకీ, మిచిగాన్, మిస్సోరి, నెబ్రాస్కా, న్యూయార్క్, ఒహియో, ఒక్లహోమా, టెన్నెస్సీ, విస్కిన్సాన్ రాష్ట్రాలు ఈ మంచు తుపానుకు నిలువెల్లా వణికిపోతున్నాయి. మంచుప్రభావంతో సమీపంలోప్రాంతాలు సైతం కంటికి కనిపించని ఘోరదృశ్యాలు ఉన్నాయి. సుమారు 18 లక్షల కుటుంబాలు విద్యుత్ సరఫరాలేక నిత్యజీవనం కూడా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో గడుపుతున్నారు. అంతర్జాతీయ సంస్థల సర్వేలననుసరించి చూస్తే కెనడా, అమెరికాల్లో సుమారు 250 మందివరకూ చనిపోగా లక్షలాది కుటుంబాలు విద్యుత్‌లేక అంధకారంలో గడుపుతున్నట్లు తేలింది.ఇపుడు కేవలం అమెరికాకే పరిమితం కాకుండా ఈ మంచుతుపాను కెనడా, ఆంటోరియో, క్యూబెక్ ప్రాంతాలను కూడా చుట్టుముట్టింది. వేలాది కుటుంబాలకు విద్యుత్‌లేక అల్లాడిపోయాయి. బ్రిటిష్ కొలంబియా నుంచి న్యూఫౌండ్‌ల్యాండ్‌వరకూ గట్టకట్టే చలివాతావరణంలో ప్రజలు కొనసాగుతున్నారు. మైనస్ 50 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అమెరికాలోని మిన్నెసోటా, లోవా, విస్కాన్సిన్, మిచిగాన్ ప్రాంతాల్లో ప్రజలకు నిత్యం ఇదేపరిస్థితి ఎదురవుతోంది. ఓహియో ప్రాంతంలో అయితే సుమారు 50 కార్లు ఈ మంచు దుప్పటిలో చిక్కుకునిపోయి నడిచేందుకు సైతం వీలులేకుండాపోయాయి. న్యూయార్క్ పరిసరాల్లో వాహనాల్లోనే 500 మందికిపైగా మంచు ప్రభావానికి చిక్కుకుపోయినట్లు తేలింది. 56 గంటల తర్వాతనే వారిని రక్షించగలిగారు. బ్యాటరీ కార్ల సాయంతోను, మంచును తొలగించేందుకు వినియోగించే హీటింగ్ వాహనాలసాయంతో రోడ్లను చదునుచేస్తున్నా ప్రజలకు ఈ అగచాట్లు ఇంకె న్నాళ్లోనని భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. విద్యుత్ హీటర్లు, ఎలక్ట్రిక్ స్టౌలు వంటి వాటిని అతి తక్కువగా మాత్రమే వినియోగించాలని, సుదీర్ఘ విద్యుత్ కోతలకు సిద్ధం కావాలని కూడా ఈ రాష్ట్రాల ప్రజలను హెచ్చరిస్తూ అన్నింటికంటే ముఖ్యంగా అమెరికా, కెనడా వంటి అభివృద్ధిచెందిన అగ్రరాజ్యాల్లో ప్రజలు కొత్త సంవత్సర వేడుకలు, క్రిస్మస్ సంబరాలను అత్యంత ఘనంగా జరుపుకుంటారు. ఈ మంచుతుపాను ప్రభావంతో ఇపుడు ఏ కుటుంబంలోనూ ఆ పరిస్థితి కనిపించడంలేదు. రెండు దేశాల్లోను సుమారు 16వేలకుపైగా విమానాలు ఎయిర్ పోర్టులకే పరిమితం అయిపోయాయి. మరికొన్ని రోజుల పాటు ఈ తుపాను ప్రభావం కొనసాగుతుందని హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అందుకు సంబంధించిన జాగ్రత్తలు, సూచనలు కూడా జారీచేస్తోంది. ప్రాణాపాయకర స్థితికి ఈ మంచుతుపాను చేరుస్తోందని, జంతు సంపద సైతం మంచుతుపాను ధాటికి నేలకొరుగుతున్నట్లు ప్రభుత్వ శాఖల నిపుణులు చెపుతున్నారు. అమెరికాలోని 13 రాష్ట్రాలతోపాటు మెక్సికో సరిహద్దుప్రాంతాలు, కెనడా సరిహద్దు ప్రాంతాలకు అంటే సుమారు మూడువేల కిలోమీటర్లపరిధిలో కొనసాగుతున్న ప్రకృతి బీభత్సాన్ని ఏ ప్రభుత్వం కూడా ఏమీచేయలేని ఉధృతస్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇపుడు అమెరికాను కుదిపేస్తున్న ఈ మంచు తుపాను బైడెన్ ప్రభుత్వానికి సవాల్‌గా నిలుస్తోంది. ఏ సహాయకార్యక్రమం చేపట్టాలన్నా కూడా ముందు ఈ బాంబ్‌సైక్లోన్ శాంతిస్తే తప్ప సహాయ కార్యాచరణ చేపట్టే వీలులేదు. ప్రపంచదేశాలకు పెద్దన్నగా వ్యవహరించే అమెరికాకు ఇపుడు ఈ మంచుతుపాను పెనుసమస్యగా మారింది. అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన అమెరికాలో మూడోవంతు జనాభాకు మించి ఈ తుపాను ప్రభావానికి లోనయ్యారు. కనీసం నిత్యావసరాలకు సైతం బయటకు వెళ్లలేని పరిస్థితిని ఎదుర్కొంటున్న ఈ రాష్ట్రాల్లో తక్షణ నివాసయోగ్యత కల్పించని పక్షంలో మరింతగా మరణాలు చోటుచేసుకుంటాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

> చెడు నుంచి మంచికైనా సరే అసౌకర్యం కలిగించకుండా మార్పు సాధ్యం కాదు.



రిచర్డ్ హూకర్

> మనిషి విలువ అతని మాటలను బట్టి, చేతలను బట్టి కాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

## ప్రజావాక్కు



### అరిగోసపడుతున్న సర్పంచులు

రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో సర్పంచులు సకాలంలో బిల్లులు రాక అరిగోసపడుతూ ఉన్నారు. నెలల తరబడి చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల పాలు అయి వారికి ఉన్న వ్యవసాయ భూములు, బంగారం లాంటివి అమ్ముకుంటూ మనో వేదనకు గురి అవుతూ ఉన్నారు. ఆయా గ్రామ పంచాయతీ ఖాతాలలో కేంద్ర నిధులు ఖాళీ కావడంతో ఆందోళన చెందుతూ ఉన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా వారి ఖాతాల్లోకి వెళ్లగా వారికి తెలవకుండా వారి ప్రమేయం లేకుండానే ప్రభుత్వం ఇతర ఖర్చులకు వాడిందని తెలుస్తోంది. ఆయా గ్రామపంచాయతీఅభివృద్ధికోసం అభివృద్ధి పనులు చేయించి ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా కేంద్ర డబ్బులు కూడా వాడడంతో సర్పంచులు భగ్గుమంటూ ఉన్నారు. వారి ఖాతాలోఉన్న డబ్బులుతీయకుండా డిజిటల్‌కీలను మండల అధికారుల దగ్గర ఉంచడంతో ఆ నిధులు దారి మళ్లుతూ ఉన్నాయనే ఆరోపణలు వినవస్తూ ఉన్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### దయనీయ స్థితిలో గల్ఫ్‌కార్మికులు

తెలుగు రాష్ట్రాల నుండి లక్షల సంఖ్యలో జీవనోపాధి కొరకు గల్ఫ్ దేశాలకువలస వెళ్లిపనులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు.అయితేవారిబతుకులుచితికిపోతూ,అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయని ఇటీవల సెంటర్ ఫర్ గవర్నెన్స్ అనే ఒక అంతర్జాతీయ సంస్థ అధ్యయన నివేదికలో తేల్చి చెప్పి, తక్షణం వారి జీవన స్థితిగతులను మెరుగుపరచాలని భారత ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసింది. పనిఒత్తిడి, వీసామోసాలు, వాతావరణంఅనుకూలించకపోవడం,తక్కువ జీతాలకు వెట్టిచాకిరి, సంవత్సరాల తరబడి కుటుంబాలను కలుసుకునే అవకాశం లేనందున కలిగే సామాజిక ఒత్తిడి, ఆయా దేశాలలో నానాటికీ ఎక్కువ అవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇదెక్కడి న్యాయం?

రాష్ట్రంలో గడపగడపకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రజలుసమస్యల గళంవిప్పుతుంటే, పాలకులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకుండా అలా ప్రశ్నించిన వారిపై కేసులు బనాయించడం దుర్మార్గం. ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో పలువురు అధికారపార్టీ ఎమ్మెల్యేలుప్రజలకు మొహం చూపించలేమని బహిరంగంగానే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. మరి వారిపై కేసులుపెట్టగలరా? ఇదెక్కడి ద్వంద్వ నీతి? ఇదెక్కడి ప్రజాస్వామ్యం?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### టెట్ నిర్వహించాలి

తెలంగాణ ప్రభుత్వం చాలావరకు ప్రభుత్వ ఉద్యోగాల గురించి నోటిఫికేషన్లు ఇస్తున్న తరుణంలో అలాగే డిఎస్సీ, గురుకుల టీచర్ పోస్టులు రాయాలంటే తప్పనిసరిగా టెట్ అవసరం. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం జూన్ 12న టెట్ నిర్వహించింది. టెట్ సంవత్సరానికి రెండుసార్లు నిర్వహించాల్సి ఉంటుంది. కాబట్టి టెట్ నిర్వహించి ఆరు నెలలు అవుతుంది. టెట్ అర్హత సాధించలేని వారు చాలా మంది ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం తెలంగాణలోమళ్లీటెట్‌నిర్వహించాలి.తెలుగువారికోసం పేపర్3, తెలుగు సబ్జెక్టు నిర్వహించాలి. తెలుగు పండిట్ చేసినవాళ్లు సంబంధం లేకుండా సోషల్‌స్టడీస్ రాయాల్సి ఉంటుంది. కావున దీన్ని దృష్టిలోపెట్టుకొని తెలుగువారి కోసం 60 మార్కులతో కూడిన తెలుగు సబ్జెక్టు, 30 మార్కులు సైకాలజీ, ఇంగ్లీష్ 30 మార్కులు, తెలుగు 30మార్కులు. పెట్టి నిర్వహించాలి.

-దేవులపల్లి రమేశ్, నంగునూర్, సిద్దిపేట

### వలంటీర్ల వేతనాలు ప్రభుత్వం ఎందుకివ్వాలి?

రాష్ట్రంలో వలంటీర్లుగా పనిచేస్తున్న వారందరూ పార్టీ కార్యకర్తలేననీ, వారంతా రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అన్ని విధాలా కృషి చేయాలని మంత్రులు సమావేశాలు పెట్టి మరీ హెచ్చరిస్తున్నారు. నిజమే,వారంతా పార్టీ కార్యకర్తలే. అందులో ఎటువంటి సందేహంలేదు.అయితే వారిలక్ష్యం వైకాపా విజయమే అయితే వారి వేతనాలు ప్రభుత్వం ఎందుకు ఇవ్వాలి? ఇప్పటికేవారు పూర్తిగా వైకాపాకు అన్నివిధాలా సేవలు అందిస్తున్నారు.వారివేతనాలు ప్రభుత్వం ఇవ్వడం సబబుకాదు. ప్రజలు పన్నులు చెల్లిస్తున్నది పార్టీ కార్యకర్తలకు వేతనాలు ఇవ్వడానికి కాదు. వలంటీర్ల వేతనాలు వైకాపా పార్టీనే చెల్లించాలి. రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు వెంటనే ప్రభుత్వాన్ని ఆదేశించాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### జాబ్ క్యాలెండర్ ఎక్కడ?

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతియేటా జనవరి ఒకటిన ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని అధికారంలోకి వచ్చిన వైకాపాపార్టీ ఇప్పటికీ నాలుగు జనవరిలు వచ్చినా ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకపోవడం విచారకరం. ఎంతో మంది యువత నోటిఫి కేషన్లు ఎప్పుడు వెలువడతాయా అని ఎదురు చూస్తూ కాలం గడిచిపోతుండడంతో ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రానికి గత మూడున్నరేళ్లుగా పెట్టుబడులు రాక పరిశ్రమల స్థాపనలో వెనుకబడ్డాం. దేశవ్యాప్తంగా ఐటి ఎగుమతుల్లో చివరిస్థానాల్లో రాష్ట్రం నిలవడం బాధాకరం.

-పద్మనాభుని మణిదీప్, ఊటుకూరు

# మద్యపాన విషవలయంలో యువత!

నేడుసమాజంలో జరిగే అన్ని పండగలూ, విందుల్లో మద్యపానాన్ని సేవించడమే ఓ గొప్ప సాంప్రదాయమనే వర్తమానస్థితి నుండి మద్యపానం లేకుండానే పండుగలనూ, విందులనూ ఉత్సవాలనూ జరుపుకోవడమే గొప్ప సాంప్రదాయమనే స్థితికి ఈ సమాజ వైఖరిని మార్చాల్సినబాధ్యత పౌర సమాజం తీసుకోవాల్సి ఉంది.ప్రభుత్వాలు మద్యంద్వారా వచ్చేరాబడి స్థానంలో ప్రత్యామ్నాయ రాబడి మార్గాలను ఎంపిక చేసుకోవాలే తప్ప రాబడివనరుల సేకరణకోసం మద్యపాన అలవాటును ప్రజల్లో పెంచిపోషిస్తూ వారిని బలిపశువులుగా మార్చి అల్పాయుష్కులుగా మృత్యువు ఒడిలోకి నెట్టివేయరాదనే బుద్ధిజీవుల అభిప్రాయాన్ని పాలకులూ, ప్రజలు ఆదరించి మద్యపాన రహిత ఆదర్శసమాజ నిర్మాణం కోసం కృషిచేస్తారో లేదో కాలమే తేల్చి చెప్పాలి.

నీలం సంపత్

తొంభై సంవత్సరాల బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ఆరు లక్షల 32వేల మంది భారతీయుల ప్రాణాలు బలిదానాలకు కారణం బ్రిటిష్ పాలకులైతే, కేవలం గతేడాదిలో ఒక్క సంవత్సరంలోనే 20 లక్షల మంది భారతీయుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడానికి కారణం విదేశీ పాలకుల దాడులు కాదు. కేవలం మద్యపాన దురలవాటే కావడం. అందుకు దానిని పెంచిపోషిస్తున్న మన పాలకుల నిర్లక్ష్యంతోపాటు ప్రజల ఆత్మహత్యాసదృశ్య చర్యలు కూడానని చెప్పక తప్పదు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఓ సామాజిక సేవాసంస్థ చేసిన అధ్యయనం ప్రకారం 15పై వయస్సుగల యువతలో పల్లెలూ, పట్టణాలనే తేడాలేకుండా 90శాతం మంది మద్యపాన వ్యసన ఉక్కుకౌగిలిలో చిక్కి విలవిల్లాడుతున్నారని తేలిన వైనం ఆందోళన కలిగిస్తోంది. తాటి చెట్లున్న చోట కల్లు తాగడంతో మొదలయ్యే మద్యపాన అలవాటు తర్వాత బీర్ వాడకానికి తెరదీసి, తదనంతరం మెల్లిగా బ్రాండీ, విస్కీలకు చేరువై, అది కూడా సరిపోక గంజాయి దమ్ము కొట్టేలా ప్రేరేపించి, చివరకుడ్రగ్స్ వాడకంవైపు ఈ రాష్ట్ర యువతను మళ్లించే ప్రమాదం ముంచుకొస్తుందని బుద్ధిజీవులనుకుంటున్నారు.ఇక కుటుంబ సంస్కృతిలో భాగంగా నిరుపేద కుటుంబాల నుండి కోటీశ్వరుల కుటుంబాల వరకు వారివారి ఇళ్లల్లో జరిగే అన్ని పండుగలతోపాటు పెళ్లిళ్లు, పేరంటాలకు సంబంధించిన విందుల్లో మద్యాన్ని తప్పనిసరి పానీయంగా సమకూర్చాల్సిరావడం ఒక రకంగా ఓ సామాజిక కట్టుబాటుగా మారడం దురదృష్టకరం. దీనికితోడు మద్యం సేవించే ప్రజల బలహీనతను సొమ్ము చేసుకునే క్రమంలో లిక్కర్‌కు ఏర్పడుతున్న డిమాండ్ నేపథ్యంలో కోట్లాది రూపాయలను లాభాలుగా సంపాదించుకునే వీలుండడంతోపాటు ఎన్నికలలో గెలవడానికి మద్యం అత్యవసరమైనందున అధికార ప్రతిపక్షమనే తేడా లేకుండా రాజకీయ నాయకులు, వారి బంధువులు మద్యం వ్యాపారులుగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. ఇటీవలే పత్రికల్లో పతాక శీర్షికలకెక్కిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు ఉదాహరణగా చెప్పకతప్పదు. మద్యపాన అలవాటు ఓ సామాజిక రుగ్మతగా మారి అవి సేవిస్తున్న వారిని అనారోగ్య ఊబిలోకి తోసివారి ప్రాణాలను హరించడమే కాకుండా వారి కుటుంబాల ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేసే మహమ్మారిగా రూపాంతరం చెందుతున్న వైనాన్ని గమనించి దశాబ్దాల క్రితమే మహారాష్ట్రలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ప్రారంభించిన మద్యపాన నిషేధ ఉద్యమం ర్యాలేగావ్ సిద్ధిని మద్యపాన రహిత ప్రాంతంగా మార్చగలిగింది. ఆ ఉద్యమ స్ఫూర్తితో అనేక మంది సంఘ సేవకులు, సామాజిక కార్యకర్తలు మద్యపాన నిషేధ ఉద్యమాన్ని ముందుండి నడిపించే ప్రయత్నం చేయడం గమనార్హం.అందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దూబగుంట రోషమ్మ లాంటి మహిళా నేతల నేతృత్వంలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడి ఆనాడు పాక్షిక మద్యపాన నిషేధానికి దారి తీసినా ప్రభుత్వ చిత్తశుద్ధిలోపం ఫలితంగా అది సంపూర్ణ మద్య నిషేధంవైపు సాగక మళ్లీ మద్యాన్ని ప్రభుత్వమే తెలుగు వారుణీ వాహిని పేరుతో ప్లాస్టిక్ సాచెట్లలో ప్రభుత్వ సారాయి దుకాణాల ద్వారా పంపిణీ చేసేస్థాయికి తీసుకెళ్లడంశోచనీయం. దీనికి ప్రభుత్వాలు పదేపదే చెబుతున్నకారణాలు రెండు.ఒకటి ప్రజల్లోమద్యం సేవించే అలవాటును మార్చడం చాలాకష్టం. ఒకవేళ ప్రభుత్వం మద్యాన్ని నిషేధిస్తే దానికలవాటైన ప్రజలుఅధిక సంఖ్య లో కల్తీ మద్యానికలవాటై తమ ప్రాణాలను కోల్పోయే ప్రమాద ముందనే వాదన. రెండు మద్యంద్వారా వచ్చే ఆదాయం లేకపోతే ప్రభుత్వం ఆర్థిక వనరుల లేమితో కొట్టుమిట్టాడుతూ ప్రజా సంక్షేమ కార్య



క్రమాలను చేపట్టలేని దుస్థితికి నెట్టివేయబడే ప్రమాదముందనే వాదన. ఈ వాదనలు ఇలాఉంటే ఎన్నికల రాజకీయాలలో నాయకుల గెలుపు ఓటములను ప్రభావితం చేసే శక్తి మద్యాని కున్న నేపథ్యంలోనేమో ప్రభుత్వాలు మద్యపాన నిషేధంపై మొగ్గు చూపడం లేదనే ప్రజాభిప్రాయం ఎంతోప్రాధాన్యత సంతరించుకుంటోంది.ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం వినూత్న ఎక్సైజ్ విధానాలతో రాబడులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడం కోసం మద్యాన్ని ఏరులుగా పారిస్తుండడం గమనార్హం. ఫలితంగా ప్రభుత్వాలే ప్రజాపంపిణీ వ్యవస్థను మించిన పకడ్బందీఏర్పాట్లలో భాగంగా అర్ధరాత్రివరకు మద్యం దుకాణాలను తెరచి ఉంచడంతో పాటు వినియోగదారుల సౌకర్యార్థం పర్మిట్ రూమ్‌ల సదుపాయాలను కల్పిస్తుండడం కొసమెరుపు.వీటికితోడు ఊరూరా,వాడవాడా మద్యపాన వ్యసనపరులకు ఇరవైనాలుగు గంటలు మద్యాన్ని అందించడానికి బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నపాత్ర అగ్నికి ఆజ్యంపోస్తున్నవైనం ఆందోళన కలిగిస్తోంది.భారత రాజ్యాంగం సాక్షిగా ఈ దేశ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించే పర్యావరణ సృష్టిలో భాగంగా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తూ వారిని రోగాల కుంపటిగా మారుస్తున్న వివిధరకాల మద్యాల ఉత్పత్తి పంపిణీలను ఎప్పటి కప్పుడు నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాని ఆచరణలో దీనికిభిన్నంగా ప్రభుత్వాలు మద్యం ఉత్పత్తులు, అమ్మకాల ద్వారా వస్తున్న రాబడులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడం కోసం తానే ఓ వ్యాపారిగామారి సంబంధిత ప్రభుత్వశాఖ అధికారులకునెలసరి అమ్మకాల కోటాలను నిర్ణయించి బలవంతంగా ప్రజలతో మద్యం తాగిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు మద్యపాన అలవాటు కుటుంబ ఆరోగ్యవ్యవస్థపై చేస్తున్న కర్కశ దాడితో కేన్సర్, కాలేయ వ్యాధులబారిన పడి అనారోగ్యంతో అర్థాంతరంగా మృత్యువాతపడుతున్నారు. దానికితోడు అతి భయంకర రోగాలతో జీవన్మరణ పోరాటం చేస్తున్న తమ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడుకోవడానికి తమ కుటుంబ ఆర్థిక వ్యవ స్థలను అప్పులకుప్పగా మార్చుకుంటున్న వైనం ఆందోళన కలిగి స్తోంది. నేడు సమాజంలో మహిళలపై జరుగుతున్న గృహహింస తోపాటు మెజారిటీ హేయమైన నేరాలకు, హత్యలకే కాదు మెజారిటీ రోడ్డు ప్రమాదాలకు కూడా మూలం మద్యపాన అలవాటేనని సత్యం దిగ్భ్రాంతిని గొలుపుతోంది.అనారోగ్యాలతో, అకాల మరణాలతో మానవజాతి మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్న మద్య పాన దురలవాటును ఓ భయంకరమైన సామాజిక దురాచారంగా భావిస్తూ పౌర సమాజమే సదరు అలవాటుకు దూరంగా ఉండేలా తమతమ కుటుంబాలను మానసికంగా సిద్ధం చేయాలి. మద్యం అలవాటుకు బానిసలైన తాగుబోతులను డీ అడిక్షన్ సెంటర్లద్వారా ట్రీట్ చేయాలి. నిన్నటికి నిన్న ఈ దేశ కేంద్రమంత్రి ఎంతో నిజాయితీగా మద్యపాన వ్యసనంతో యుక్తవయస్సులోనే ప్రాణాలను కోల్పోయిన తన కుమారుడి ఉదంతాన్ని వివరిస్తూ తాగుబోతులకు ఏ తల్లిదండ్రులు కూడా తమ కూతుళ్లనిచ్చి వివాహం చేయరాదని, వారు అర్థాయుష్కులని చెప్పినవైనం,గుండెల్ని పిండేసేదేననిచెప్పక తప్పదు. మద్యపాన దురలవాటు దుష్ఫలితాలను తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉగ్గుపాలతోనే అలవర్చాలి. దానితోపాటు పాఠ్య ప్రణాళికతో సైతం ఆ మహమ్మారి సృష్టిస్తున్నఘోరకలికి సంబంధించిన ఉదంతాలను చేర్చివిద్యార్థులను చైతన్యపరచాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిఉంది.నేడుసమాజంలో జరిగే అన్ని పండగలూ,విందుల్లో మద్యపానాన్ని సేవించడమే ఓ గొప్ప సాంప్రదాయమనే వర్తమానస్థితి నుండి మద్యపానం లేకుండానే పండుగలనూ,విందులనూ ఉత్సవాలనూ జరుపుకోవడమే గొప్ప సాంప్రదాయమనే స్థితికి ఈ సమాజ వైఖరిని మార్చాల్సినబాధ్యత పౌర సమాజం తీసుకోవాల్సిఉంది.ప్రభుత్వాలు మద్యంద్వారా వచ్చేరాబడి స్థానంలో ప్రత్యామ్నాయ రాబడి మార్గాలను ఎంపిక చేసుకోవాలే తప్ప రాబడివనరుల సేకరణకోసం మద్యపాన అలవాటునుప్రజల్లో పెంచిపోషిస్తూ వారిని బలిపశువులుగా మార్చి అల్పాయుష్కులుగా మృత్యువు ఒడిలోకి నెట్టివేయరాదనే బుద్ధి జీవుల అభిప్రాయాన్ని పాలకులూ, ప్రజలు ఆదరించి మద్యపాన రహిత ఆదర్శసమాజ నిర్మాణం కోసం కృషి చేస్తారో లేదో కాలమే తేల్చి చెప్పాలి. ●

# సామాజిక శాస్త్రపరిశోధనలకు గ్రంథాలయాలు కీలకం

డాక్టర్ రాధికా రాణి

గ్రంథాలయం అనేది ఒక విషయ, విజ్ఞాన భాండాగారం. బాల్యదశలో బాల గ్రంథాలయం, పాఠశాల గ్రంథాలయం,కళాశాల గ్రంథాలయం ఇలా మొదలుకొని గ్రామ,మండల, జిల్లా, మునిసిపల్, రిజినల్ స్టేట్ గ్రంథాలయాలు వివిధ స్థాయిలో, వివిధ రూపాల్లో చదువరులకు జ్ఞానభిక్షను ప్రసాధిస్తూనే ఉన్నాయి. ఇతర విద్యారంగాల్లో గ్రంథాలయాల పాత్ర ఎంత ముఖ్యమైనదో విశ్వవిద్యాలయాల్లో కూడా గ్రంథాలయం పాత్ర కూడా అంతకంటే ముఖ్యమైనది.ముఖ్యంగా పరిశోధనలో లైబ్రరీ పాత్ర అత్యంత కీలకమైనది. పరిశోధకుడు తాను పరిశోధించే అంశంపై విస్తృతంగా సమాచారం సేకరించి, లోతుగా అధ్యయనం చేయవలసి ఉంటుంది. అందుకోసం ప్రతి పరిశోధకులు విధిగా గ్రంథాలయాలను సందర్శించవలసి ఉంటుంది. ముఖ్యంగా విశ్వవిద్యాలయ గ్రంథాలయాల్లో సాధారణంగా పుస్తకాలు, పత్రికలు, మ్యాగజైన్‌లు, వ్యాససూచీలు, గ్రంథపట్టికలు, బిబిలోగ్రఫి ఇండెక్స్‌లు,ఎన్సైక్లోపీడియాలు,డిక్షనరీలు,ఆడియో, వీడియోలు, మైక్రోఫిలింలు, తాళపత్ర గ్రంథాలు, రాతప్రతులు, ప్రభుత్వ రికార్డులు, జీవోలు,ప్రాచీన చారిత్రక మ్యాపులు అరుదైన, పురాతన గ్రంథాలు. రాజకీయ నేతల, ప్రముఖుల డైరీలు, ఉత్తరాలు మొదలైన వెలకట్టలేని వనరులను వివిధ రూపాలలో కలిగి ఉంటాయి. లైబ్రరీలు విద్యార్థులు నేర్చుకోవడానికి, పరిశోధన కోసం అద్భుతమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిశ్శబ్దంతో తగిన వసతులతో కూడిన ప్రశాంతమైన స్థలాన్ని అందిస్తాయి. పరిశోధకుడికి అవసరమైన సమాచారాన్ని గుర్తించడంలో విద్యార్థులకు సహాయపడేందుకు తగినఉన్నత విద్యార్హతలు, నైపుణ్యం కలిగిన లైబ్రేరియన్, ఇతర సిబ్బందిని గ్రంథాలయాలు కలిగి ఉంటాయి. నిజానికి ఒక్క సమర్థుడైన అధునాతన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌లలో శిక్షణపొందిన లైబ్రేరియన్ వందమంది అధ్యాపకులకు సమానం.అతని సహాయ సహకారాలు లేనిదే పరిశోధకుని 'పరిశోధనా అంశం' ఒక్క అడుగు కూడా ముందుకు సాగదు. ఒక నూతన పరిశోధక విద్యార్థి తన పరిశోధనా శీర్షికను తీసుకుని విశాలమైన పుస్తకాల అరణ్యంలోకి ప్రవేశిస్తాడు. ఎటుచూసినా పుస్తకాలే పుస్తకాలు. మాగజైన్‌లు, జర్నల్స్, ఎటువెళ్లాలో, పుస్తకాలను ఎలా వెతకాలో, ఏసమాచారం ఎక్కడ దొరుకుతుందో తెలియని ఒక అయోమయ స్థితిని ఎదుర్కొంటాడు. అప్పుడే పరిశోధనకు సంబంధించిన సమాచార సేకరణకు లైబ్రేరియన్ అవసరం ఏర్పడుతుంది. నేడు మారుతున్న శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో భాగంగా చాలా లైబ్రరీలు క్రమబద్ధమైన డిజిటలైజ్డ్ సమాచారాన్ని కలిగి ఉంటున్నాయి. ఆధునిక గ్రంథాలయాలు నూతన సమాచారాన్ని, పుస్తకాలు మొదలైన వాటికి డిజిటల్ యాక్సెస్‌ను అందిస్తున్నాయి. ప్రస్తుత సమాచార యుగంలో వాటి ప్రాముఖ్యతను మరువలేం. ఇటీవలి పరిశోధనలో ఎలక్ట్రానిక్, డిజిటల్ సేవలు లైబ్రరీ తనవిద్యార్థులకు అందించే అత్యంత ముఖ్యమైన సేవగా భావించాలి. డిజిటల్ లైబ్రరీ అనేది ఒక కొత్త ట్రెండ్. దీని సహాయంతో విద్యార్థులు, పరిశోధకులు తాము ఉన్నచోటు నుంచే ఏదైనా సమాచారాన్ని శోధించే సౌలభ్యాన్ని కలిగివుంది. మరింత ప్రభావవంతంగా ఉండటానికి విద్యార్థులకు ఇతర పరిశోధన సంబంధిత సాంకేతిక శిక్షణ, గ్రంథాలయ సాఫ్ట్‌వేర్ల మద్దతు సేవలను అందించాల్సిన అవసరం ఏర్పడింది. నూతన పరిశోధక విద్యార్థి, పరిశోధనను ప్రారంభించడానికి అత్యంతసాధారణ మార్గంస్థానిక లైబ్రరీ లేదా ఆన్‌లైన్ లైబ్రరీ డేటాబేస్, విధి, విధానాలు, రిఫరెన్స్‌రూమ్, కార్డ్ కేటలాగ్, పీరియాడికల్స్, ఇన్ఫర్మేషన్ డెస్క్ గురించి తెలుసుకోవాలి. ఈ విధంగా గ్రంథాలయాలు పిజిస్థాయి విద్యార్థులకు పరిశోధక విద్యార్థులకు, ప్రొఫెసర్లకు విద్యాబోధనలోనూ, పరిశోధనా వ్యాసాలు రాయడానికి, సిద్ధాంత గ్రంథాలు రూపొందించడానికి కావలసిన సమాచార సేవలను అందిస్తుంది. ●

# చైనా కొంప ముంచిన కోవిడ్ మహమ్మారి!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

కమ్యూనిస్టు దేశం చైనాను కొవిడ్-19 కొత్త వేరియంట్ బి.ఎఫ్.7 అతలాకుతలం చేస్తోంది. సరిగ్గా మూడేళ్ల క్రితం చైనాలోని హువాన్ వైరాలజీల్యాబ్‌నుంచి వెలువడి ప్రపంచం మొత్తాన్ని వణికించి, అపార ప్రాణనష్టం కలిగించి ప్రజా జీవనం పూర్తిగా అస్తవ్యస్తం కాగా ఏదో మేరకోలుకుంటున్న ప్రస్తుతం సందర్భంలో ఆ మహమ్మారి తిరిగి చైనా ప్రజల్ని వణికిస్తోంది. రాజధాని బీజింగ్, వాణిజ్యరాజధాని షాంఘై ఇతర ప్రధాన నగరాలు, పట్టణాలు, చిన్న పట్టణాలు, గ్రామాలు మొత్తం దేశమంతా కొవిడ్ మహమ్మారి కబంధహస్తాల్లో, దాని కోరల్లో చిక్కుకొని ప్రజలు విలవిల్లాడుతున్నారు.బాధితుల వ్యథలు, కష్టాలు వర్ణనాతీతం.వాస్తవాల్ని, సమాచారాన్ని, మరణాల సంఖ్యను చైనా పాలకులు దాచిపెడుతున్నారని, అబద్ధాలాడుతున్నారని అక్కడి ప్రజలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం అదే అభిప్రాయంతో ఉంది. మొన్నటివరకు జీరో కొవిడ్ విధానం పేర అసమర్థ పద్ధతులు అనుసరించడంవల్ల ప్రజల జీవనం నిస్సారమైనవేళ తెల్లకాగితాలతో తెలుపు విప్లవం ప్రకటించిన విషయం విదితమే. జీరో కొవిడ్ ఆంక్షల్ని సడలించడం, ప్రభావవంతమైన టీకాలు ప్రజలందరికి ఇవ్వకపోవడం కారణంగా కొవిడ్ మహమ్మారి తాజాగా తిరగబెట్టి విలయతాండవం సృష్టిస్తోంది. కోట్ల మంది ప్రజలు దానిబారిన పడుతున్నారు.వేలమంది మరణిస్తున్నారు. చైనాలో తయారైన టీకా ఇచ్చినా పనిచేయలేదని, అది పసలేనిదని అక్కడి ప్రజలే విమర్శిస్తున్నారు. దాంతో ప్రజల్లో రోగ నిరోధకశక్తి కొరవడగా కొవిడ్ తన ప్రతాపం చూపుతోంది. పంజా విసురుతోంది. కోరలు చాస్తోంది.ప్రజల్ని కబళిస్తోంది. ఈ భయంకర బీభత్సపరిస్థితులు ఎక్కడికి దారితీస్తాయో? ఎవరూ ఊహించలేని పరిస్థితి. చైనాలోనే కాదు ప్రపంచం మొత్తం ఇప్పుడు ఉత్కంఠతో ఆందోళనలో ఉంది. ఆ వైరస్ ఎప్పుడు ఎక్కడికి విస్తరించి, విజృంభించి, విలయతాండవం సృష్టిస్తుందోనన్న ఉద్విగ్నస్థితిలో ఉన్నారు. 2020 సంవత్సరం నాటిపరిస్థితులను, ఆనాటి బీభత్సవాహ వాతావరణాన్ని,దృశ్యాల్ని తలచుకుంటే చాలా మంది భయవిహ్వలురవుతున్నారు. అలాంటి పరిస్థితి పునరావృతం అవుతుందా? అన్న బెంగ, విచారం, భయం చాలా మందిలో కనిపిస్తోంది. కేవలం ఒక వారం రోజుల వ్యవధిలోనే చైనాలో మొత్తం పరిస్థితి తారుమారైంది. దాంతో అధ్యక్షుడు జిన్‌పింగ్‌పై ప్రజలు ఆక్రోషం ఆగ్రహం వెళ్లగక్కుతున్నారు. పదవికి రాజీనామా చేయాలని బలమైన డిమాండ్ వినిపిస్తోంది. గత ఏడు దశాబ్దాల కమ్యూనిస్టు పరిపాలన చరిత్రలో ఇలాంటి తీవ్రప్రజానిరసన,ఆగ్రహం,డిమాండ్ గతంలో ఎప్పుడూలేదు. అసలు కమ్యూనిస్టుపార్టీ వద్దనే కీలక మాట సైతం అంతే బలంగా ప్రతిధ్వనిస్తోంది. ఈ నియంతృత్వం, రాక్షస,దాపరికాల పాలనతమకొద్దని, స్వేచ్ఛగా, వాక్ స్వాతంత్ర్యం గల వాతావరణం, పౌరులకు హక్కులు, గౌరవంగల ప్రజాస్వామ్య వ్యవస్థకావాలని, ప్రపంచంలో ఎక్కువ దేశాల్లోని ప్రజలు స్వేచ్ఛ



గా, సర్వస్వతంత్రులుగా జీవిస్తుంటే తామెందుకు ఇలా బానిస జీవితాలు గడపాలని పాలకులను నిలదీస్తున్నారు. నియంతృత్వ పాలనలోని దోషాలు,తప్పులు, అసమర్థతను పాలకులు చాపకిందకు తోసేసి అంతా సవ్యంగా,సజావుగా ఉందని, డాబు ప్రదర్శించే ద్వంద్వవైఖరిని వారు నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నారు.మిగతా ప్రపంచంతోపాటు తాము ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాగాలులు పీలుస్తామని తెగేసి చెబుతున్నారు. మొన్నటి 'తెలుపు విప్లవం' దశాబ్దాల క్రితపు తియాన్మన్ స్క్వేర్ తిరుగుబాటుకు ఈ ఆగ్రహం,ఆందోళన పరాకాష్ఠగా, శిఖరాయమానంగా కనిపిస్తోంది. ఇప్పటికే దేశవృద్ధి రేటు మందగించింది. చాలా పరిశ్రమలు మూతపడ్డాయి. ఎగుమతులు తగ్గాయి. అశాంతి అంతటా వ్యాపిస్తోంది. చివరికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలోకి ఈ అసంతృప్తి విస్తరిస్తే పరిస్థితి ఏమిటన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా కనిపిస్తోంది.ఇటీవలనే జిన్‌పింగ్ ముచ్చటగా మూడవసారి దేశాధ్యక్షుడయ్యారు. చైనా ఛైర్మన్ మావోకన్నా తానే శక్తిమంతమైన నాయకుడినన్న భావన కొంతకాలం ప్రజల్లో కలిగించగలిగినప్పటికీ ఇప్పుడు పరిస్థితులు అందుకు అనుకూలించడం లేదు. కొవిడ్ మహమ్మారి ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మిగతా ఎన్నో సమస్యల్ని మొండిగా దాటవేసినా, కమ్యూనిజం శైలిలో ఖండించినా, ఈ ఉత్పాతాన్ని మాత్రం అరికట్టే నైపుణ్యం, విద్యను ఆ 'ఇజం' అందించలేకపోయింది. దాంతో ఆయన పరిస్థితి ఎప్పుడూ లేనంత సున్నితంగా మారింది.అమెరికా, భారత్ నుంచి ప్రభావశీలమైన కొవిడ్ టీకాలను అందుకోవడానికి జిన్‌పింగ్ మొండిగా తిరస్కరిస్తూ స్వదేశీ తయారీ టీకాపై ఆధారపడటంతో అది అంతగా పనిచేయడంలేదు. ప్రభావం చూపడంలేదు. పరిస్థితి చేయిదాటినా జిన్‌పింగ్ వైఖరిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. దాంతో ప్రజల్లో మరింత ఆగ్రహజ్వాలలు ఎగిసిపడుతున్నాయి.ఓవైపు మహమ్మారితో పోరాటం,మరోవైపు పాలకులతోప్రజలు ఘర్షణ పడుతున్నారు. అటు హాంకాంగ్, ఇటు తైవాన్ ప్రజల అసంతృప్తిని నిరసనల్ని, ఆందోళనల్ని, ఉక్కుపాదంతో అణచివేసిన జిన్‌పింగ్ అదే తరహాలో తన వారిని అదుపు చేయగలనని ఇంత కాలం భావించారు.కాని ఇప్పుడు ఆ తిరుగుబాటుస్వభావం, అసంతృప్తి జ్వాలలు, ఆగ్రహకీలలు కమ్యూనిస్టు వ్యవస్థనే ప్రశ్నించడం ప్రారంభం కావడంతో పునాదులు కదులుతున్న భావన తొలిసారి కలుగుతోంది.ప్రజాశక్తి ముందు ఏశక్తి నిలవదని విశ్వసించే ఇంత కాలం ప్రచారం చేసిన పాలకులు ఇప్పుడు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి అచేతనావస్థలోకి జారుకున్నట్టు కనిపిస్తోంది. ప్రజాగ్రహం కారణంగా జీరో కొవిడ్ ఆంక్షల్ని సడలించినప్పుడే ప్రజలపై పాలకులపట్టు సడలినవైనం స్పష్టమైంది.అయితే వర్తమానప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో స్వేచ్ఛ,ప్రజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం, కొత్తరాజకీయ భావాలకు ఆహ్వానం పలకడం, తోటి సమాజాలతో సమానంగా ఊపిరి పీల్చుకోవాలన్న ఆకాంక్ష, కోరిక ప్రజల్లో బలంగా బయల్దేరడం ఏవిధంగాచూసినా శుభపరిణామం. దశాబ్దాలతరబడి కమ్యూనిస్టు నియంతృత్వం, కట్టడి, కలలు, వికసించకుండా ఆంక్షలు విధించే వైనం, జాక్‌మా లాంటి ఆధునిక వ్యాపార, వాణిజ్యవేత్తల నోళ్లు మూయించి, కొందరిని అదృశ్యం చేయడం, యూగర్స్‌లాంటి మైనార్టీలపై దశాబ్దాలుగా సాగుతున్న దమనకాండ,టిబెట్‌పై దౌర్జన్యం,దలైలామాను వేధించడం, తైవాన్‌ను బలవంతంగా కలిపేసుకుంటానని రంకెలు వేయడం, హాంకాంగ్‌లో ఇచ్చిన మాటతప్పి ఆధిపత్యం చెలాయించడం అంతిమంగా ప్రపంచాన్ని చాపలాచుట్టేయాలని అప్పుల పన్నాగంపన్ని ఆయా దేశాల్లో సైనిక స్థావరాలు ఏర్పాటు చేసి బెదిరించడంతో చివరికి జిన్‌పింగ్ పాపం ఇలా పండిందా? అని అనిపిస్తోంది. అంతిమంగా ఎవరు గెలుస్తారు? ఇది మిలియన్ డాలర్ల ప్రశ్న. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 8.30%కి పెరిగిన నిరుద్యోగం

## గ్రామీణ ప్రాంతాల్లోను నత్తనడకన ఉపాధికల్పన

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశంలో నిరుద్యోగం రానురాను పెరుగుతోందని లెక్కలు స్పష్టంచేస్తున్నాయి. డిసెంబరునెలలో భారత్‌లో నిరుద్యోగిత రేటు 8.30శాతంగా ఉంది. గడచిన 16 నెలలతో పోలిస్తే అత్యధికంగా ఉన్నట్లు తేలింది. భారత ఆర్థికవ్యవస్థపర్యవేక్షణ కేంద్రం (సిఎంఐఇ) ఆదివారం



నిరుద్యోగం వృద్ధి వివరాలను వెల్లడించింది. డిసెంబరులో 10.09శాతానికిపెరిగింది. అంతకుముందు నవంబరునెలలో 8.86శాతంగా ఉంది. ఇక గ్రామీణనిరుద్యోగంరేట్ 7.55శాతంనుంచి 7.44శాతానికి తగ్గింది.సిఎంఐఇ ఎండి మహేశ్ వ్యాస్ మాట్లాడుతూ నిరుద్యోగితరేటుపెరిగినా ప్రమాదకరస్థాయిలో లేదని కార్మికులభాగస్వామ్యం కూడా పెరుగుతున్నందున పెద్ద ప్రమాదం లేదన్నారు. డిసెంబరులో కార్మిక భాగస్వామ్యం 40.48శాతంగా ఉంది. 12 నెలల్లో అత్యధికంగా కార్మికులకు ఉపాధి లభించిందని ఆయన అన్నారు. డిసెంబరునెలలో 37.1శాతంగా ఉపాధిగణాంకాలుపెరిగాయి. జనవరి 2022నుంచి చూస్తే అత్యధికంగా డిసెంబరులోనే ఉంది. ద్రవ్యోల్బణ పెరుగుదలను కట్టడిచేయడంవల్ల లక్షలాదిమంది యువతకు ఉపాధి లభించింది. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వానికి ఇపుడు నిరుద్యోగం కట్టడిచేయడమే ప్రధాన సవాల్‌గా ఉంది. 2024లో సార్వత్రిక ఎన్నికలకు వస్తున్నందున నిరుద్యోగం అదుపులో ఉంటే యువత ఓటుబ్యాంకు పటిష్టంగా ఉంటుందని ఎన్‌డిఎ ప్రభుత్వం భావిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ నిరుద్యోగం పెరుగుదలపైనే ప్రధాన ప్రతిపక్షం ఐదునెలల పాటు సుదీర్ఘ పాదయాత్రను చేపట్టింది. కన్యాకుమారి నుంచి శ్రీనగర్‌వరకూ చేపట్టిన ఈ భారత్‌జోడో యాత్రలో నిరుద్యోగంకూడా అజెండాలో ఒక అంశంగా ఉంది. ధరలపెరుగుతల, నిరుద్యోగం వృద్ధి వంటివి మోడీప్రభుత్వంలో పెరిగిపోయాయన్నది కాంగ్రెస్ వాదన. జిడిపి వృద్ధి ఏకైక అంశంపైనే ఉంచిన ఫోకస్‌ను ఇపుడు ఉపాధి కల్పన, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యాలపెంపు, ఎగుమతుల వృద్ధి వంటివాటిపై దృష్టిసారించాల్సి ఉంది. జులై సెప్టెంబరు త్రైమాసికంలో 7.2శాతానికి పెరిగింది. అదే అంతకుముందు త్రైమాసికంలో 7.6శాతంగా ఉంది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన వివరాల్లోనే నిరుద్యోగం వృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. డిసెంబరులో నిరుద్యోగిత రేటు హర్యానాలో 37.4శాతంగా ఉంది. రాజస్థాన్‌లో 28.5శాతం, ఢిల్లీలో 20.8శాతంగా ఉందని సిఎంఐఇ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి.



# నడ్డాకు అధ్యక్ష పదవీ గండం!

## బిజెపిలో మోడీ చెప్పిందే వేదం

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశ రాజకీయాల్లో కమలం పార్టీ హవా అప్రతిహతంగా కొనసాగుతోంది. 2014లో మొదలైన బిజెపి సునామీ దేశాన్ని చుట్టేస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం, హోంమంత్రి అమిత్ షా చాణక్యంతో కాషాయ సేన విపక్షాలను తునాతునకలు చేస్తూ ముందుకు సాగుతోంది. బిజెపి బండిని జోడెద్దుల లాగా ఈ ఇద్దరు నేతలే తమ భుజస్కంధాలపై పెట్టుకుని లాగుతున్నారు. దేశంలోని ఏ పార్టీకి అందనంత ఎత్తులో బిజెపిని నిలబెట్టగలిగారు. ఈ ఏడాది ఏడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా ఐదు రాష్ట్రాల్లో బిజెపి అధికారాన్ని నిలబెట్టుకుంది. పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా సొంత రాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్‌లో అధికారం పోగొట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది. నడ్డా గ్రూప్ రాజకీయాలే హిమాచల్ కొంప ముంచాయనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో త్వరలోనే నడ్డాను సాగనంపడం ఖాయమనే వార్తలు గుప్పుమంటున్నాయి. గుజరాత్ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 151 సీట్లు గెలిచి నరేంద్ర మోడీ, షా ద్వయం ప్రభంజనాన్ని సృష్టించింది. వరుసగా ఏడోసారి గుజరాత్‌లో బిజెపి సునాయాసంగా తన అభ్యర్థులను గెలిపించుకోగలిగింది. రాష్ట్రపతి అభ్యర్థిగా ఆదిమ గిరిజన వర్గానికి చెందిన ద్రౌపది ముర్మును ఎంపిక చేసి ప్రతిపక్షాలను చెల్లా చెదురు చేయడంలో విజయం సాధించారు. తొలుత ప్రతిపక్ష క్యాంపులో చేరిన జెడిఎస్, జార్ఖండ్ ముక్తి మోర్చా లాంటి పార్టీలు సైతం తిరిగి బిజెపి అభ్యర్థికి మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితి మోడీ కల్పించారు. విపక్షాల మధ్య ఐక్యతను దెబ్బతీయడంలో మోడీ సఫలీకృతులయ్యారు. 60 శాతానికి పైగా ఓటింగ్ సాధించి ద్రౌపది ముర్ము భారత రాష్ట్రపతిగా ఎన్నికైనారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైతం బిజెపి అభ్యర్థి జగదీప్ ధంకడ్ సునాయాసంగా గెలుపొందారు. జాట్ సామాజిక వర్గానికి చెందిన జగదీప్ ధంకడ్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసి నరేంద్రమోడీ అందరినీ ఆశ్చర్యపరిచారు.

అయితే దాని వెనుక మోడీ రాజకీయ ఎత్తుగత కనిపించింది. రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదిన్నర పాటు ఢిల్లీని ముట్టడించిన రైతుల్లో అత్యధికులు జాట్ వర్గానికి చెందిన వారే. ఈ నేపథ్యంలో జాట్ రైతులను సంతృప్తిపరిచేందుకు ఆ వర్గానికి చెందిదిన జగదీప్ ధంకడ్‌ను ఎంపిక చేసి జాట్లను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. అంతకుముందే పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా ఉన్న జగదీప్ ధంకడ్ తనదైన స్టైల్‌లో ముఖ్యమంత్రి మమత బెనర్జీని ఇబ్బంది పెడుతూ నరేంద్ర మోడీ దృష్టిలో పడేందుకు ప్రయత్నించారు.

ఆ ప్రయత్నాలన్నీ జగదీప్ ధంకడ్‌కు కలిసి వచ్చాయి. 2022 సంవత్సరం ప్రారంభంలో బిజెపి 17 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఏడాది ముగిసే సరికి ఒక రాష్ట్రం తగ్గినా మరో పెద్ద రాష్ట్రం మహారాష్ట్ర బిజెపి ఆధీనంలోకి వచ్చింది. బీహార్‌లో నితీష్‌కుమార్ బిజెపి కూటమి నుంచి కాంగ్రెస్ కూటమిలోకి జంప్ చేశారు. మహారాష్ట్రలో ఏక్‌నాథ్‌షిండే సహకారంతో ఉద్ధవ్ థాకరే ప్రభుత్వాన్ని కూలగొట్టి బిజెపి ఆ రాష్ట్రాన్ని తన చేతిలోకి తీసుకోగలిగింది. ఒక రాష్ట్రం చేజారినా మరో రాష్ట్రాన్ని దక్కించుకుని 17వ రాష్ట్రాన్ని కాపాడుకుంది. అయితే యేడాది చివరలో హిమాచల్ ప్రదేశ్ చేజారడంతో ప్రస్తుతం 16 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతోంది. బిజెపిలో నరేంద్ర మోడీ మాటే వేదవాక్కుగా కొనసాగుతోంది. మోడీకున్న ప్రజాదరణను ఎన్నికల్లో ఓట్లుగా మలుచుకునేందుకు అమిత్ షా అత్యంత పదునైన వ్యూహాలు రూపొందిస్తున్నారు. బిజెపి కార్యకర్తల యంత్రాంగం, ఆర్‌ఎస్‌ఎస్ అండతో పార్టీ పకడ్బందీగా ప్రజల్లోకి చొచ్చుకుపోతోంది.



# రూ.49 రూపాయలతో కోటి గెలుచుకున్న బీహార్ వ్యక్తి

**పాట్నా, జనవరి1:** క్రికెట్ ఆధారిత డ్రీమ్ 11 బెట్టింగ్ యాప్‌లో బీహార్ వ్యక్తికి జాక్‌పాట్ తగిలింది. రూ.49తో అతడు రూ.కోటి గెలుచుకున్నాడు. నవాదా జిల్లాలోని పిప్రా గ్రామానికి చెందిన రాజురామ్ స్థానిక వేడుకల్లో డిజెగా పనిచేస్తున్నాడు. గత ఏడాదిన్నరగా డ్రీమ్ 11లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. తాజాగా ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిపిఎల్ టోర్నీకి సంబంధించి రూ.49తో పందెం కాశాడు. బ్రిస్బేన్ హీట్, సిడ్నీ థండర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తనకు నచ్చిన ఉత్తమ ఆటగాళ్లతో జట్టును ఎంపిక చేసుకున్నాడు. ఆ జట్టే అగ్రస్థానంలో నిలవడంతో రూ.కోటి గెలుచుకున్నాడు.

పనులు రూ.30 లక్షలు పోగా మిగిలిన రూ.70 లక్షలు అతడి ఖాతాలో జమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న రాజురాం కుటుంబ సభ్యులు సంబరాల్లో మునిగారు.

# కొత్త సంవత్సరంలో సెల్ఫీల రగడ

## భర్తలపై దాడిచేసి

## భార్యలతో సెల్ఫీలకు ఒత్తిడి

**నోయిడా(యుపి), జనవరి 1:** కొత్తసంవత్సర ప్రారంభ వేడుకల సందర్భంగా ఒక హౌసింగ్‌సొసైటీలో జరిగిన కార్యక్రమంలో సెల్ఫీలకోసం ఎగబడిన యువకులు నివాసితులను ఇబ్బందులకు గురిచేసారు. ఈ సందర్భంగా కాలనీలోని నివాసితుల భార్యలతో సెల్ఫీలు దిగేందుకు కొందరు యువకులు అత్యుత్సాహం చూపించారు. దీన్ని అడ్డుకున్న వారి భర్తలతో ఈయువకులు వాగ్వాదానికి దిగారు. ఒక గ్రూపుగా వచ్చిన వ్యక్తులు కొత్తసంవత్సర వేడుకల్లో గౌర్‌సిటీ ఫస్ట్ అవెన్యూ సొసైటీ ఆవరణలో ఇద్దరు మహిళలతో సెల్ఫీలు తీసుకునేందుకు ఒత్తిడిచేసారు. దీనితో వారి భర్తలు అక్కడకు వచ్చి వారిని వారించారు. అయినా వినకుండా ఈ యువకులు సెల్ఫీలు దిగాలని పట్టుబట్టడంతో వాగ్వాదం పెరిగిపెద్దదయింది. అంతేకాకుండా నిందితుల్లో ఇద్దరు కాలనీలో ఇద్దరు భర్తలపై దాడిచేసి దౌర్జన్యం చేసినట్లు తేలింది. ఈ ఘర్షణలో సెక్యూరిటీ గార్డులు, కొందరు నివాసితులు కూడా గాయపడినట్లు తేలింది. ఈ వ్యక్తులు బలవంతంగా తమ భార్యలతో సెల్ఫీలు దిగేందుకు దౌర్జన్యం చేసారని తనభార్యతోపాటు తన స్నేహితుని భార్యతో కూడి సెల్ఫీలు దిగేందుకు వారిని ఒత్తిడిచేసారని అజిత్‌కుమార్ అనే నివాసితుడు తెలిపాడు. మేం అభ్యంతరం చెప్పడంతో ఇద్దరు వ్యక్తులు తమను కొట్టారని, మరికొందరు వారిని ప్రతిఘటిస్తే వారినిసైతం గాయపరిచారని కుమార్ తెలిపారు. ఈ ఘర్షణలో నలుగురు వ్యక్తులు ఆసుపత్రుల్లోచేరారని కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు నోయిడా పోలీసులు తెలిపారు.

# 66.50 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 66.97 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జనవరి 1:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ వేధిస్తూనే ఉంది. చిన్నచిన్నదేశాల్లో అయితేప్రజలు ఈ వైరస్‌కు మరింతగా సతమతం అవుతున్నారు. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 66.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.97 లక్షలమంది చనిపోయారు. మరో 40,752 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 63.69 కోట్లవరకూ నమోదుకాగా మరో 2.14 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.30 కోట్లమందికి వైరస్క్ సోకి 19.82 లక్షలమందిచనిపోయారు. మరో 7561 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23.72 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.83 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.13కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.78 లక్షలమంది చనిపోయారు. మరో 9638 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.70 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.12 లక్షలమంది చనిపోయారు. మరో 12,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.21కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.42 లక్షలమంది చనిపోయారు. మరో 10,344 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 12.16 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాసోకి 2,58,344 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. వీరుకాకుండామరో 4,44,181 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స అందక సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.36 కోట్లకుపైగా కరోనాబాధితులున్నారు. వారిలో 23,389 మంది చనిపోయారు. రికవరీలు 1.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,65,623 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది.

# నమ్మక్కల్‌లో బాణాసంచా, గ్యాస్ సిలిండర్లుపేలి నలుగురు మృతి

**చెన్నై, జనవరి1:** నామక్కల్ జిల్లా మోగనూరులో వేకువజామున బాణసంచా మోతతో దద్దరిల్లింది. ఓ వ్యాపారి ఇంట్లో నిలువ ఉంచిన టపాసులకు గ్యాస్ సిలిండర్లు పేలుడు తోడు కావడంతో భారీ విస్ఫోటనం జరిగింది. అయిదు ఇళ్ల నేలమట్టం అయ్యాయి. నలుగురి శరీరాలు పూర్తిగా ఛిద్రమయ్యాయి. కొన్ని గంటల పాటుగా శ్రమించి మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తెచ్చారు. నామక్కల్ జిల్లా మోగనూరుకు చెందిన తిల్‌లైకుమార్ (35) బాణసంచా వ్యాపారి. ఆయనకు ఒడపాళయంలో గోడౌన్ కూడా ఉంది. మోగనూరు మేట్టు వీధిలోని నివాసంలో భార్య ప్రియాంక (30), కుమార్తె సజనీ, (4), తల్లి సెల్వి(55)తో తిల్‌లైకుమార్ నివసిస్తున్నాడు. కొత్త సంవత్సరం సందర్భంగా బాణసంచా వ్యాపారం అధికంగా జరిగే అవకాశం ఉండడంతో శివకాశి నుంచి స్టాక్‌ను ఓ మినీ వ్యాన్‌లో మోగనూరుకు తెప్పించాడు. గోడౌన్‌కు తరలించే ఇంటి వద్ద స్టాక్‌ను ఉంచి నిద్రపోయాడు. తెల్లవవారుఝామున భారీవిస్ఫోటనం తరహాలో శబ్దాలు రావడంతో జనం నిద్ర నుంచి లేచి బయటకు పరుగులు తీశారు. తిల్లైకుమార్ ఇంటి నుంచి మంటలు రాగా అటు వెళ్లేందుకు ఎవరూ సాహసించలేదు. బాణసంచా మోతకు తోడు గ్యాస్ సిలిండర్లు పేలడంతో స్థానికులు కలవరం చెందారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసు ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి పరుగులు తీశారు. విద్యుత్ స్విచ్ బోర్డుల వద్ద టపాకాలయ బాక్సులను ఉంచడంతో విద్యుదాఘాతం ఏర్పడిందని పోలీసులు అన్నారు. రెండు ఇళ్లల్లోనూ సిలిండర్లు పేలడంతో భారీ విస్ఫోటనం జరిగిట్టు తేల్చారు. సమాచారం అందుకున్న మంత్రి మందివేందర్, ఎంపి రాజేష్‌కుమార్, ఎమ్మెల్యే రామలింగం ఘటనస్థలికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఘటనపై సిఎం స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తలా రూ.2 లక్షలు, గాయపడ్డ వారికి రూ.50వేల ఎక్స్‌గ్రేసియా అందజేశారు. పేలుడు ధాటికి నాలుగు ఇళ్లు నేలమట్టం అయ్యాయి.



# యమునానగర్‌లో మహిళ కిడ్నాప్ విఫలం

**యమునానగర్,(హర్యానా),జనవరి 1:** హర్యానాలోని యమునానగర్‌లో తృటిలో కిడ్నాప్‌నుంచి ఒక మహిళ చాకచక్యంగా తప్పించుకోగలిగింది. ముందురోజు జరిగిన ఈకిడ్నాప్ సంఘటన అక్కడి సిసికెమేరాల్లో రికార్డు అయింది. నలుగురు వ్యక్తులు ఈ మహిళను కిడ్నాప్‌చేసేందుకు యత్నించారు. జిమ్‌లో వ్యాయామంచేసి వచ్చినతర్వాత ఆ మహిళ తన కారులో కూర్చుని ఉంది. ఇదే సమయంలో నలుగురు వ్యక్తులు ఆ కారువద్దకు వచ్చి కారులోప్రవేశించి ఆమెను కిడ్నాప్‌చేసేందుకు యత్నించారు. దీనితో వెంటనే ఆ మహిళ పెద్దగా అరుస్తూ వారిని ప్రతిఘటించి ఎదురుదాడికి దిగడంతో వారు పరారయ్యారు. అయితే ఈ నలుగురిలో ఒక నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. మిగిలిన వారికోసం గాలింపు జరుపుతున్నట్లు డిఎస్‌పి కమల్‌దీప్‌సింగ్ వెల్లడించారు. కిడ్నాపర్ల వ్యూహం ఏమిటన్నది కూడా ప్రస్తుతం అదుపులో ఉన్న నిందితుడినుంచి రాబట్టేందుకు యమునానగర్‌పోలీసులు యత్నిస్తున్నారు.

# రూ.1.5 లక్షలకోట్లు జిఎస్‌టి వసూళ్లు

**న్యూఢిల్లీ, జనవరి 1:** ఆర్థికశాఖపరిధిలోని వస్తుసేవల పన్ను వసూళ్లు గత ఏడాది డిసెంబరునెలలో 1.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. ఆఏడాది నవంబరునెల వసూళ్లతోపోలిస్తే 2.5శాతం ఎక్కువ వసూళ్లు వచ్చాయి. అలాగే 2021 డిసెంబరునెల వసూళ్లతోపోలిస్తే 15శాతం ఎక్కువ జిఎస్‌టి వసూళ్లు ఉన్నట్లు కేంద్రంప్రకటించింది. దిగుమతులద్వారా వచ్చిన ఆదాయం ఎనిమిదిశాతం ఎక్కువ ఉంది. దేశీయ లావాదేవీల్లో 18శాతం ఎక్కువ ఉన్నట్లు తేలింది. వరుసగా పదోనెలలో కూడా జిఎస్‌టి రాబడులు 1.4 లక్షలకోట్లకు ఎక్కువ వచ్చినట్లయింది. డిసెంబరు నెలలో 1,49,507 కోట్లరూపాయలు వసూలు చేసినట్లు ఆర్థికశాఖప్రకటించింది.సిజిఎస్‌టి 26,711 కోట్లు, ఎస్‌జిఎస్‌టి 33,357కోట్లు, ఐజిఎస్‌టి 78,434 కోట్లు వసూలయ్యాయి. వస్తువుల దిగుమతులద్వారా ఈ మొత్తంలో 40,263 కోట్ల రాబడులున్నాయి. ఇక పరిహారం రూపేణా సెస్ విధించి 11,005 కోట్లు వసూలుచేసారు. ఈ సెస్‌లో దిగుమతుల వాటా కూడా 850 కోట్లు ఉంది. అయితే రాష్ట్రాలకు చేయాల్సిన సెటిల్‌మెంట్లలో సిజిఎస్‌టిపరంగా 36,669 కోట్లు, ఎస్‌జిఎస్‌టిపరంగా 31,094 కోట్లు కేటాయించింది. ఐజిఎస్‌టినుంచి ప్రతినెలా జరిగే సెటిల్‌మెంట్‌పరంగా ఈమొత్తం జమచేసారు.




# బీహార్ డిప్యూటీ మేయర్‌గా పారిశుధ్య కార్మికురాలు



**పాట్నా, జనవరి1:** బీహార్‌లో విడుదలైన రెండో దశ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో చింతాదేవి అనే పారిశుధ్య కార్మికురాలు సత్తా చాటారు. గయ నగరంలో పోటీ చేసిన ఆమె ఘనవిజయం సాధించి ఉపమేయర్‌గా ఎన్నికైనారు. ఈ పదవికి చింతాదేవితో పాటు మరో 10 మంది పోటీ చేయగా ఆమెకు 50,417 ఓట్లు పోలయ్యాయి. తన సమీప అభ్యర్థిపై 16 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఓ పారిశుధ్య కార్మికురాలు ఈ పదవి చేపట్టడం గయ చరిత్రలో ఇదే తొలిసారి. చింతాదేవి గత 40 ఏళ్లుగా మున్సిపల్ కార్పొరేషన్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్నారు. ఎన్నికల్లో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందితో పాటు కార్మికుల యూనియన్, స్థానికుల మద్దతుతో ఆమె విజయం సాధించారు. పలు రాజకీయ పార్టీలు కూడా ఆమెకు మద్దతిచ్చాయి. మరోవైపు నగర పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో సన్నూ కుమారి అనే 21 ఏళ్ల వైద్య విద్యార్థిని అరారియా స్థానం నుంచి చీఫ్ కౌన్సిలర్‌గా గెలుపొందింది. అయిదు సార్లు ఎంపిగా చేసిన సుఖ్‌దేవ్ పాసవాన్ భార్య నీలం దేవిని ఆమె ఓడించింది.

# అణ్వస్త్రాలను గణనీయంగా పెంచాలని అధికారులకు ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ ఆదేశం

**సియోల్, జనవరి 1:** నూతన సంవత్సరం సందర్భంగా అధికార పార్టీ సమావేశంలో మాట్లాడిన కిమ్‌జాంగ్ ఉన్..అణ్వస్త్రాల తయారీని గణనీయంగా పెంచుతామని ప్రతిజ్ఞ చేశారు. మరింత శక్తిమంతమైన ఖండాంతర క్షిపణులను తయారు చేస్తామని ప్రకటించారు. అమెరికాసహా తమ శత్రు దేశాలను ఎదుర్కొనేందుకు సైనిక శక్తిని మరింత బలోపేతం చేస్తామన్నారు. దేశ సార్వభౌమత్వం, భద్రతను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. వ్యూహాత్మక అణ్వస్త్రాల తయారీని గణనీయంగా పెంచాల్సిన పరిస్థితులను సృష్టిస్తున్నారని పరోక్షంగా అమెరికా, దక్షిణకొరియాలను విమర్శించారు. వేగవంతమైన ప్రతీకార దాడి చేయగల కొత్తరకం ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆ దేశ అధికార మీడియా కెసిఎన్ఎ పేర్కొంది. అలాగే తొలి గూఢచార ఉపగ్రహాన్ని త్వరలో ప్రయోగించాలని యోచిస్తున్నట్లు కిమ్ తెలిపారు. శనివారం




ఉత్తరకొరియా మూడు స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను తన తూర్పు జలాల్లోకి ప్రయోగించింది. ఉత్తర ప్రాంతంపై అంతరిక్షం నుంచి నిఘాను పెంచుకునేందుకు దక్షిణ కొరియా ఘన ఇంధన రాకెట్‌ను ప్రయోగించిన మరుసటిరోజే ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. క్షిపణి ప్రయోగాలను దక్షిణకొరియాతోపాటు అమెరికా ఇండో పసిఫిక్ కమాండ్ తీవ్రంగా ఖండించాయి. ఉత్తర కొరియా తీవ్రమైన కవ్వింపు చర్యలకు దిగుతోందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ కిమ్ స్యూంగ్ క్యుమ్ విమర్శించారు. అమెరికాతో కలిసి ఉత్తరకొరియా చర్యలను ఎప్పటికపుడు గమనిస్తున్నామని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దక్షిణకొరియాతోపాటు జపాన్‌ను కాపాడుకునేందుకు అమెరికా కట్టుబడి ఉందని అమెరికా ఇండో పసిఫిక్ కమాండ్ తెలిపింది.

# పాక్‌లోని వాయవ్య ప్రాంతంలో ఉగ్రదాడి


## కాల్పుల్లో సైనికుడు సహా నలుగురు మిలిటెంట్లు హతం

**ఇస్లామాబాద్, జనవరి 1:** పాకిస్థాన్‌లోని వాయువ్య ప్రాంతంలో ఆ దేశ సైన్యం సైనిక చర్య చేపట్టగా మిలిటెంట్లు కూడా కాల్పులకు తెగబడ్డారు. దాంతో ఓ సైనికుడు సహా నలుగురు ఉగ్రవాదులు మృతి చెందారని ఆదివారం పాక్ ఆర్మీ మీడియా విభాగం తెలిపింది. వాయువ్య ప్రాంతంలోని ఉగ్రవాద వ్యతిరేక కేంద్రం వద్ద పాకిస్థాని తాలిబన్ ఖైదీలు అక్కడి గార్డులపై దాడికి దిగి వారి వద్ద ఉన్న ఆయుధాలను లాగేసుకుని, వారిని బందీలుగా చేసుకున్న వారం తర్వాత పాక్ సైన్యం సైనికచర్యకు దిగింది. గత దశాబ్దంన్నర కాలంలో దేశంలోకి పాకిస్థాని తాలిబన్లు చొరబడి ఇస్లామిక్ చట్టాన్ని కఠినంగా అమలుచేయాలని పోరాడుతున్నది. అలాగే దేశంలో గతంలో గిరిజన ప్రాంతాల్లో పాకిస్థాన్ సైనిక బలగాలను తగ్గించాలని, ప్రభుత్వ అదుపులో ఉన్న తమ సహచరులను విడిపించుకోవడానికి వారు పోరాటం చేసున్నారు. అయితే పాకిస్థానీ తాలిబాన్ల నుంచి శనివారం అర్థరాత్రి దాటాక నలుగురు ఉగ్రవాదులు మృత్యువాత పడిన వెంటనే తెలియరాలేదు. భద్రతా దళాలపై, పౌరులపై దాడికి పాల్పడిన విషయంలో ఉగ్రవాదులకు సంబంధం ఉందని భావించిన వారిని లక్ష్యంగా చేసుకుని ఖైబెర్ ఫఖ్తూన్‌ఖ్వాలోని బన్ను ప్రాంతంలో జానీ ఖేల్ వద్ద సైనిక చర్య చేపట్టినట్లు పాక్ ఆర్మీ తెలిపింది. సైనికులు, మిలిటెంట్ల మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు జరిగిన తర్వాత నలుగురు ఉగ్రవాదుల మృతదేహాల వద్ద ఉన్న ఆయుధాలను, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాదుల ప్రాంతంలో సైనికచర్యను బన్ను సైనిక నియంత్రణ కేంద్రం ధృవీకరించినా మిగతా వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది. ఉగ్రవాద వ్యతిరేక కేంద్రం వద్ద గత నెలలో అదుపులోకి తీసుకున్న బంధీలున్న ప్రాంతం జానీ ఖేల్‌కు సమీపంలోనే ఉంటుంది. శనివారం బాగా పొద్దుపోయిన తర్వాత ఖైబెర్ పఖ్తూన్‌ఖ్వా ప్రాంతంలోని లక్కీ మార్వట్‌లో పోలీసు చెక్‌పాయింట్ వద్ద ఉగ్రవాదులు దాడికి పాల్పడి ఓ అధికారిని చంపేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 265, మృతులు ముగ్గురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,78,649

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 265కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,78,649కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,45,238మంది కోలుకోగా 2706 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,705కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,663కి చేరగా,79,88,082మంది వరకు కోలుకున్నారు.



# రైల్వేబోర్డు ఛైర్మన్‌గా అనిల్‌కుమార్ లహోటి

**న్యూఢిల్లీ, జనవరి 1:** రైల్వేబోర్డు కొత్త ఛైర్మన్ సిఇఒగా అనిల్‌కుమార్ లహోటి బాధ్యతలు స్వీకరించారు. కేబినెట్ నియామకాల కమిటీ లహోటి ఎంపికను ఆమోదించి ఉత్తర్వులు జారీచేసింది.రైల్వే ఇంజనీరింగ్ సర్వీసు 1984 బ్యాచ్ అధికారి అయిన లహోటి రైల్వే మేనేజ్‌మెంట్ సేవల్లో ఎంపానల్ అయిన సీనియర్ అధికారి. మాధవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నుంచి సివిలింజినీరింగ్‌లో పట్టభద్రుడేకాకుండా గోల్డ్‌మెడల్‌సాధించారు. అలాగే ఎంఎస్‌లో స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌కూడా పూర్తిచేసారు.

# బొకేలకు బదులుగా పెన్నులు, పుస్తకాలు

## తన పిలుపునకు స్పందించిన వారికి మంత్రి సబిత ధన్యవాదాలు



**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో తనను కలవడానికి వచ్చే వారు బొకేలు, శాలువాలకు బదులుగా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ ఇవ్వాలని సూచించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునకు స్పందించిన నాయకులు ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా మంత్రిని కలిసి నోట్‌బుక్స్‌ను అందించారు. తన పిలుపు మేరకు తనను కలవడానికి వచ్చిన వారు నోట్‌బుక్స్ ఇచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తనను కలవడానికి వచ్చిన వారు తీసుకొచ్చిన నోట్‌బుక్స్ పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఇకపై కూడా ప్రతి ఒక్కరూ ఇదే విధానాన్ని పాటించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు, అంగన్‌వాడీ పిల్లలకు అవసరమయ్యే వాటిని ఇవ్వటం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని .. తనతనోపాటు ఎవరి కలిసిన ఇదేవిధంగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. తనకు అందించిన నోట్‌బుక్స్‌ను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తామని మంత్రి తెలిపారు.

# కొత్త సంవత్సరం వేళ భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

## కుటుంబసమేతంగా వెళ్లి మొక్కులు తీర్చుకున్న నేతలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1:** కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు దేవాలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే పోటెత్తారు. భక్తుల రద్దీతో ఆయా ఆలయాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కొత్త ఏడాదిలో మంచి జరగాలని కోరుకుంటూ ప్రజలు,నేతలు కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లి తమ మొక్కులు తీర్చుకున్నారు. హైదరాబాద్ పాతబస్తీ చార్మినార్ వద్ద శ్రీభాగ్యలక్ష్మీ అమ్మవారిని గవర్నర్ తమిళిసై దర్శించుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్‌లోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఆదర్శ్‌నగర్‌లోని బిర్లా మందిర్‌కు భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. పంజాగుట్టలోని సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు భక్తులతో కలిసి కేక్ కట్ చేశారు. మాసబ్‌ట్యాంక్ వద్ద పోలీస్ ఆఫీసర్స్ మెస్‌లో నిర్వహించిన వేడుకలకు డిజిపి అంజనీకుమార్ హాజరయ్యారు. గుడిమల్కాపూర్‌లోని వీరభద్ర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరభద్ర స్వామి ఆలయం వద్ద దివ్యాంగులకు వీల్‌చైర్స్,బెడ్‌షీట్స్, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వృద్ధులకు కర్రలు అందజేశారు.

### ఉదయం నుంచే పోటెత్తిన భక్తులు

యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుంచే పోటెత్తారు. స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లలో బారులు తీరారు. భక్తుల రద్దీతో కొండపైన బస్ బే, కల్యాణ కట్ట, పుష్కరిణి,ఆలయ ఘాట్‌రోడ్ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

### ఘనంగా తెప్పోత్సవం

భద్రాద్రి రామయ్య సన్నిధిలో భక్తుల రద్దీ పెరిగింది. నూతన సంవత్సరంతో పాటు.... ముక్కోటి ఏకదాశి ఉత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం గోదావరి నదిలో తెప్పోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఓరుగల్లు వాసులు ఇలవేల్పు దైవం శ్రీ భద్రకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. కుటుంబ సమేతంగా వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.వికారాబాద్ జిల్లా అనంతగిరి పద్మస్వామి ఆలయానికి ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. అనంతగిరి అటవీ ప్రాంత పరిసరాలన్నీ భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్‌లో శ్రీరాధా గోవర్ధనదారి ఇస్కాన్ ఆలయంలో ధనుర్మాస వేడుకలు వైభవంగా జరిగాయి. హనుమకొండలోని పలు ప్రాంతాల్లో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మహిళలు వేసిన రంగ వల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. వేకువ జాము నుంచే అందమైన ముగ్గులు వేయడంలో మునిగిపోయారు. పరకాల పట్టణానికి చెందిన ఎల్లంకి శోభారాణి స్నేహితులతో కలిసి చరిత్రను వివరించే విధంగా వేసిన ముగ్గురు కనువిందు చేశాయి.

# యుపి కేంద్రంగా నిరుద్యోగులకు వల ఉపాధికల్పనపేరిట కోట్లు కొల్లగొట్టిన టెక్కీలు

## ఐదురాష్ట్రాల్లో 50వేలమందిని బురిడీకొట్టిన ఆలిఘర్‌సంస్థ

**భువనేశ్వర్,జనవరి 1:** ఉత్తరప్రదేశ్ కేంద్రంగా నిరుద్యోగులకు వలవేసి ఉద్యోగాలిప్పిస్తామని ప్రకటనలిస్తూ వారినుంచి కోట్లాదిరూపాయలు కొల్లగొట్టిన విద్యారంగ మోసాన్ని ఒడిశా ఆర్థికనేరాల విభాగం పోలీసులు కట్టడిచేసారు. సుమారు 50వేలమందికిపైగా నిరుద్యోగులు వీరి మాయలోపడి సొమ్ములుపోగొట్టుకున్నారు. వీరి మాయలో ఐదురాష్ట్రాల అభ్యర్థులుపడిపోయారు. గుజరాత్; కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు వేలాదిగా వీరిమాయలోపడి సొమ్ములు పొగొట్టుకున్నట్లు ఆర్థికనేరాలవిభాగం ఐజి జైనారాయణ్ పంకజ్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆలీఘర్ కేంద్రంగా ఈ కుంభకోణం నడిచింది. ప్రాథమికంగా జాఫర్ అహ్మద్ (25) అనే యువకుడిని పోలీసులు అరెస్టుచేసారు. యుపిలోని ఆలిఘర్ పట్టణంలోని సివిల్‌లైన్స్‌లో ఈ యువకుడు ఉంటున్నాడు. బిటెక్ చదివిన జాఫర్ ఈ కుంభకోణంలో మాస్టర్‌మైండ్‌గా నిలిచాడు. ఆలిఘర్‌లోని స్థానిక కోర్టులో ఆతడిని అరెస్టుచేసి ట్రాన్సిట్‌రిమాండ్ తీసుకున్నట్లు ఐజి తెలిపారు. భువనేశ్వర్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. యుపిలోని ఆలిఘర్‌పోలీసులు ఇచ్చిన సహకారం మరువలేనిదని ఆయన ఈసందర్భంగా తెలిపారు. కోట్లాదిరూపాయలే ఈ కుంభకోణంలో మోసగాళ్లు రాబట్టినట్లు తేలింది. అత్యధికంగా టెక్నాలజీ సామర్థ్యం ఉన్న ఇంజనీర్లు యుపినుంచి ఈ కుంభకోణం నడిపారు. అందులోనూ వెబ్‌సైట్ డెవలపర్లలో నిపుణులైనవారు నడిపించినట్లు తేలింది. వీరికి 50 మంది కాల్‌సెంటర్ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ ఉద్యోగకలు నెలకు 15 వేల రూపాయలు చెల్లించారని, జమాల్‌పూర్, ఆలిఘర్‌ప్రాంతాలనుంచే వీరిని నియమించారు. అంతేకాకుండా వెయ్యికిపైగా నకిలీసిమ్‌కార్డులు, 530 హ్యాండ్‌సెట్లు, మొబైల్‌ఫోన్లను ఈ కుంభకోణానికి వినియోగించినట్లు ఒడిశా ఐజి తెలిపారు. వీరు అత్యంత తెలివైన వారుకావడంతోపోలీసుల ప్రతి కదలికను కూడా పసిగట్టేవారని ఆయన అన్నారు. వాట్సాప్ వాయిస్‌కాల్స్‌ను ఫేక్‌సిమ్‌కార్డులు వినియోగించి చేసేవారు. కాలర్ గుర్తింపు అవకాశం లేకుండా వారి సిమ్ నెంబర్లను కేవలం స్కీంపేరుతో నమోదుచేసేవారు. ఎవరైనా ట్రూకాలర్‌లో చెక్‌చేస్తే ఆస్కీమ్‌పేరు మాత్రమే వస్తుంది. అంతేకాకుండా వారి పర్సనల్ మొబైల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోను వినియోగించేవారుకాదు. సుమారు 100కుపైగా బ్యాంకు ఖాతాలను నిర్వహించారు. జనసేవా కేంద్రాలనుంచి క్యూఆర్‌కోడ్‌సాయంతో వాటిని విత్‌డ్రాచేసుకునేవారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌ను తలపించే తరహాలోనే వెబ్‌సైట్‌ను అభివృద్ధిచేసి ప్రభుత్వ ఉపాధి ప్రకటనలు ఇచ్చినట్లుగా ప్రకటనలు జారీచేసారు. ప్రత్యేకించి ఆరోగ్యశాఖ, నైపుణ్యాభివృద్ధి విభాగాలే లక్ష్యంగా ఈప్రకటనలు ఉండేవి. ప్రధానమంత్రి స్కీమ్స్ పేరిట నిరుద్యోగులను భారీగా వలవేసి వారినుంచి సొమ్ములు గుంజారు. అంతేకాకుండా స్థానిక దినపత్రికల్లో కూడా వీరు బోగస్ గుర్తింపు పత్రాలు సాయంతో ఉద్యోగప్రకటనలు జారీచేసేవారు. కేవలం వాట్సాప్‌కాల్ లేదా ఇతర గుర్తించలేని వ్యవస్థలను వినియోగించి బ్యాంకు ఖాతాలు ఏర్పాటుచేసుకుని సొమ్ములు కేవలం క్యూఆర్‌కోడ్‌సాయంతోమాత్రమే విత్‌డ్రాచేసేవారు. అభ్యర్థులనుంచి రిజిస్ట్రేషన్‌కోసం, ఇంటర్వ్యూలు, శిక్షణ ఇతరత్రా పేరిట మూడువేలనుంచి 50 వేలరూపాయలవరకూ వసూలుచేసేవారు. రిజిస్టరుచేసుకున్నవారు, ఉద్యోగార్థులను మాత్రమే వారిని ఎంపికచేసుకునేవారు. మరింతగా నమ్మకం కలిగించేందుకుగాను వారుకేవలం తమ అధికారిక వెబ్‌సైట్‌నుంచే సంప్రదింపులుచేయాలని ఉద్యోగార్థులను ఒత్తిడిచేసేవారని ఒడిశా ఆర్థికనేరాలవిభాగం ఐజి వివరించారు.

# నుమాయిష్‌తో హైదరాబాద్‌కు ఎంతో గుర్తింపు

- మంత్రులతో కలిసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (గోషామహల్), జనవరి 1, ప్రభాతవార్త:** ప్రతియేటా ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన ద్వారా దేశంలోనే హైదరాబాద్ నగరానికి ఎంతో గుర్తింపు వస్తుందని ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, సొసైటీ అధ్యక్షుడు టి.హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన 82వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను మంత్రులు మహమూద్‌అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సొసైటీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలనచేసి ఎగ్జిబిషన్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతియేటా కలిసికట్టుగా అఖిల భారత ప్రదర్శన చేయడం పట్ల వారిని ప్రత్యేక అభినందించారు. ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా నుమాయిస్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న ఉత్పత్తులను అమ్మకాలు చేయడం ద్వారా సొసైటీకి, హైదరాబాద్ నగరానికే గర్వకారణమన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఎంతోమంది వ్యాపారులు ఇక్కడి వస్తారన్నారు. 30వేల మంది విద్యార్థినులకు ఈ సొసైటీ ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. 45 రోజులపాటు ఉపాధి లభిస్తుందన్నారు. నుమాయిష్‌తో వచ్చే ఆదాయంతో పాఠశాల, కళాశాల విద్యాసంస్థలను నడవడం గొప్ప విషయమన్నారు. 10 వేల మంది సొసైటీ ద్వారా ఉపాధి పొందుతున్నట్లు వివరించారు. కరోనాను దృష్టిలో పెట్టుకుని హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ మాట్లాడుతూ ప్రతియేటా జనవరిలో జరిగే ఎగ్జిబిషన్ ద్వారా అన్ని కులాలు, మతాలకు చెందిన బడా వ్యాపారులను, చిరు వ్యాపారుల వరకు ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. ఆర్‌టిసి కూడా ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. 45 రోజులపాటు ఎంతోమందికి ఉపాధి లభిస్తుందన్నారు.

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ స్థలం విషయంలో ప్రత్యేక చొరవ చూపినట్లు తెలిపారు.

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ నుమాయిష్ అంటే చిన్నప్పటి నుంచి ఎంతో అనుభూతి కలుగుతుందన్నారు. 45రోజులపాటు జరిగే ఎగ్జిబిషన్‌లో రకరకాల వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి సాయినాథ్ దివాకర్‌శాస్త్రి, ఉపాధ్యక్షులు అశ్విన్‌మార్గం, వనం సురేందర్, బి.పాపయ్య చక్రవర్తి, అశ్వాక్‌హైదర్, డాక్టర్ ఎస్. రాజేందర్, బి.ప్రబాశంకర్,ఎన్.రాజేశ్వర్,హరినాథ్‌రెడ్డి, ధీరజ్‌కుమార్‌జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా చుక్‌బుక్ రైల్‌లో మంత్రులు, సొసైటీ ప్రతినిధులు ఎగ్జిబిషన్‌ను చుట్టిముట్టి వచ్చారు. మొదటిరోజు కావడంతో ఎగ్జిబిషన్ సందర్శకులతో కీటకీటలాడింది.



82వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు తదితరులు

# వాణిజ్య సిలిండర్ల ధరలు రూ.25 పెంపు

## తక్షణమే ధరల పెంపు అమల్లోకి

**న్యూఢిల్లీ, జనవరి 1:** ప్రభుత్వరంగంలోని ఆయిల్ మార్కెటింగ్‌కంపెనీలు ఆదివారం వాణిజ్య సిలిండర్లధరలను రూ.25 పెంచాయి. తక్షణమే ఈ పెంపు అమలులోకి వస్తుందని ప్రకటించాయి. కొత్తసంవత్సరం కానుకగా వాణిజ్యసంస్థలకు గ్యాస్ కంపెనీలు ఝలక్ ఇచ్చాయి. ఈపెంపుతో 19 కిలోల వాణిజ్యసిలిండర్‌ధర ఢిల్లీలో 1769 రూపాయలు, ముంబయిలో 1721 రూపాయలు, కోల్‌కత్తాలో 1870 రూపాయలు, చెన్నైలో 1971 రూపాయలుగా ఉంది. వంటగ్యాస్ సిలిండర్లపరంగా ధరల్లో ఎలాంటి మార్పులులేవని ప్రకటించాయి. ఆయిల్‌మార్కెటింగ్‌కంపెనీలు దేశీయంగా వంటగ్యాస్ సిలిండర్లధరలను చివరిసారిగా 2022 జులైలో పెంచాయి. గత ఏడాది నాలుగుసార్లు ధరలను పెంచాయి. మొదటిసారిగా కొత్తసంవత్సరంలో ఆదివారం పెంచాయి. గత ఏడాది మార్చిలో 50 రూపాయలు, తదనంతరం మరో 50 రూపాయలు, మేనెలలో 3.50 రూపాయలు పెంచాయి. చివరిగా గత ఏడాదిజులైలో 50 రూపాయలు పెంచాయి. దీనితో ఇపుడు వంటగ్యాస్ 14 కిలోల సిండర్ 1100 రూపాయలు దాటేసింది. అలాగే సబ్సిడీరూపంలో ప్రభుత్వం ఖాతాలకు జమచేసే మొత్తంకూడా రానురాను చిన్నబోతోంది. దశలవారీగా మొత్తం రాయితీలు సబ్సిడీలు ఎత్తివేసేదిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు ఈధరల పెంపు స్పష్టంచేస్తోంది.



# తెలంగాణ గవర్నర్ ప్రజాదర్బార్‌కు అధికారులు డుమ్మా!

## రాజ్‌భవన్‌లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి1:** రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆదివారంనాడు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో గవర్నర్ కేక్ కట్ చేసి తెలంగాణ సమాజాన్ని ఉద్దేశించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 సంవత్సరం అందరికీ సంతోషాన్ని ఇవ్వాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సకల సౌకర్యాలు కలగాలని గవర్నర్ ఆకాంక్షించారు. గతేడాది కరోనా అనేక రకాల ఏదు అనుభవాలను మిగిల్చిందని అన్నారు. ఈ కరోనా వల్ల చైనా సురక్షితంగా లేదని... కానీ మనం మాత్రం చాలా సురక్షితంగా ఉన్నామన్నారు. కరోనా కాలంలోనూ అందరం సంతోషంగా ఉన్నామంటే అది కేవలం మనం తీసుకున్న జాగ్రత్తలు వల్లేనని గుర్తు చేశారు. మన దేశం ఉపాధి,ఆర్థిక రంగంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 81 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తుందని గవర్నర్ తెలిపారు. ఆకలితో ఎవ్వరూ ఇబ్బంది పడొద్దన్నారు. కేవలం వ్యాక్సినేషన్ మెడిసిన్స్ ద్వారానే 45 లక్షల మందిని కోవిడ్ కాలంలో బ్రతికించుకున్నామని మెడికల్ మ్యాగ్జిన్ ప్రకటించిందని చెప్పారు. కరోనాపై కేంద్ర ప్రభుత్వ చొరవలను ఐక్య రాజ్య సమితి కూడా ప్రశంసించిందని గవర్నర్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకున్న అనేక రకాల చర్యల వల్లే కరోనా పూర్తిగా అదుపులోకి వచ్చిందని గవర్నర్ వివరించారు. రాష్ట్రంలో కేంద్ర సహకారం వల్లే కరోనా తగ్గుముఖం పట్టిందని గవర్నర్ తమిళిసై తెలిపారు. కేంద్రం సకాలంలో టీకాలు ఇవ్వడం వల్లే కరోనా కట్టడి అయిందని పేర్కొన్నారు. కరోనా కట్టడిలో టిఎస్ సర్కార్ చేసిన అంశాలను గవర్నర్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు ప్రజలు పాల్గొన్నారు. కాగా, నూతన సంవత్సర వేడుకలకు మంత్రులు, ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎవ్వరూ హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాజ్‌భవన్,ప్రగతి భవన్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. రాజ్‌భవన్‌లో ప్రజా దర్బార్‌కు అధికారులు డుమ్మా కొట్టారు. న్యూఇయర్ వేళ రాజ్‌భవన్‌లో మంత్రులు,ఎమ్మెల్యేలు కనిపించలేదు.

# సెమీఫైనల్స్‌కు పార్టీలు రెడీ! కొత్త యేడాదిలో ఎనిమిది అసెంబ్లీలకు పోలింగ్

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశంలో ఈ ఏడాదిజరిగే తొమ్మిదిరాష్ట్రాల ఎన్నికలు రానున్న సార్వత్రిక ఎన్నికలకు సెమిఫైనల్స్‌అని చెప్పుకోవచ్చు. ఈ ఎన్నికలతో దేశంలో రాజకీయ పరిణామాలు కూడా శరవేగంగా మారిపోతాయని స్పష్టం అవుతోంది. ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ ఇప్పటికే భారత్‌జోడో యాత్రతో తన కేడర్‌ను ఉత్తేజపరుస్తోంది. జనాకర్షణలో కీలకంగా మారింది. పలువురు సెలబ్రిటీలు, ప్రముఖులుసైతం రాహుల్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రకు సంఘీభావం ప్రకటిస్తున్నారు. అదేవిధంగా బిజెపి కూడా ఇపుడు అభివృద్ధి అజెండాతో ముందుకుపోతోంది. ప్రతిష్టాత్మకమైన జి20 దేశాల కూటమి సదస్సును భారత్‌లో నిర్వహిస్తున్న విధానంపైనా విస్తృత ప్రచారంచేస్తూ పలుదేశాలను ఆకర్షించి పెట్టుబడులపరంగా మరింత ముందుకు పోవచ్చన్న అంచనాతో ఉంది. అదే కీలకప్రచారంతో ఉపాధికల్పన, నిరుద్యోగం కట్టడి, ధరల అదుపు వంటి అంశాలపై పనిచేస్తోంది. ఇక ఈ కొత్త ఏడాదిలో దక్షిణాదిన కీలకమైన కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్,ఛత్తీస్‌ఘర్, తెలంగాణ రాష్ట్రాలు ఈ ఏడాది ఎన్నికలకు వస్తున్నాయి. వీటితోపాటే ఈశాన్యంలోని నాగాలాండ్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు కూడా అసెంబ్లీ ఎన్నికలకు వస్తున్నాయి. ఈ రాష్ట్రాలకు ఫిబ్రవరి మార్చినెలల్లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మార్చినెలలోని వేరువేరు తేదీల్లో ఈ ఈ అసెంబ్లీల కాలపరిమితి ముగుస్తోంది. త్రిపురలో బిజెపి ప్రభుత్వం, నాగాలాండ్‌లో నేషనల్ డెమొక్రాటిక్ ప్రొగ్రెసివ్‌పార్టీ అధికారంలో ఉంది. అలాగే మేఘాలయలో జాతీయ పార్టీగా నేషనల్ పీపుల్స్ పార్టీ ఏకైక జాతీయ పార్టీగా గుర్తింపుపొందింది. మేఘాలయలో ప్రస్తుతం అధికారంలో ఉంది. ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన సమాచారం మేరకు ఈ మూడు రాష్ట్రాల ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తారు.

ఆ తర్వాత కర్ణాటకలో ఎన్నికలు జరుగుతాయి. 224 మంది సభ్యుల కర్ణాటక అసెంబ్లీ కాలపరిమితి మేనెల 24 తేదీతో ముగుస్తుంది. బిజెపి పాలిత రాష్ట్రంలో కొత్త అసెంబ్లీ ఏప్రిల్ చివరిలో లేదా మే తొలివారంలో ఏర్పాటు కావాల్సి ఉంటుంది. 2023 సంవత్సరంలో వరుసవెంబడి అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తోంది. మిజోరమ్, ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితులు ఈ ఏడాది డిసెంబరు, 2024 జనవరిల్లో ముగుస్తోంది.

# అంగరంగ వైభవంగా రామయ్య తెప్పోత్సవం

## గౌతమీనదిలో హంసవాహనంపై స్వామివారి విహారం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం నందు శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం గౌతమీనదిలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోదావరి నది వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనంపైకి ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి శాస్త్రయుక్తంగా నదిలో స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేదపండితులు వేదమంత్రోచ్చరణాల నడుమ బాణసంచా, మేళతాళాల నడుమ మూడు పర్యాయాలు నదిలో విహరింపజేశారు. తొలుత ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఆలయం నుండి వేలాదిమంది భక్తులతో మేళతాళాలతో, కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చ రణాలు, జైశ్రీరాం జైజై శ్రీరాం నామజపాల నడుమ పల్లకీపై ఊరేగింపుగా సమీప గౌతమీ నది తీరాన ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులతో అలంకరించిన హంసవాహనం వద్దకు తోడ్కొని వెళ్లారు. గోదావరి వద్ద పూజా కార్యక్రమాల అనంతరం శ్రీసీతారామచంద్ర స్వామి వారిని హంసవాహనంపై కూర్చోబెట్టారు. ఈ తెప్పోత్సవాన్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులకు భద్రతచర్యలు పటిష్టంగా చేపట్టాలని హంస వాహనంలోకి అనుమతి పొందిన అర్చకులను, అధికారులను, విఐపీలను మాత్రమే అనుమతించాలని ఆదేశించారు. భక్తులను గోదావరి నదిలోకి అనుమతించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా నిపుణులైన గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్లను అందుబాటులో ఉంచారు.



తెప్ప వద్ద పూజలు నిర్వహిస్తున్న అర్చకస్వాములు

తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రదేశాలలో పారిశుధ్య కార్యక్రమాలకు 400ల మంది కార్మికులను కేటాయించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎఎస్పీ రోహిత్‌రాజ్, ఆర్‌డీవో రత్నకళ్యాణి, దేవస్థానం ఇఒ బి.శివాజీ, తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, ఎఇఒ శ్రావణ్‌కుమార్, జిల్లా అధికారులు పర్యవేక్షించారు. కట్టుదిట్టమైన పోలీసు పర్యవేక్షణలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులు తిలకించి తరించారు. భక్తుల జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అనే నినాదాలతో గోదావరి నదీతీరం మారుమ్రోగింది.

### నేడు ఉత్తరద్వార దర్శనం

శ్రీసీతారామచంద్రస్వామి వారి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా 11వరోజు అయిన సోమవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల వరకు ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్వామివారి ఆలయం ఉత్తరద్వారం వైకుంఠ ఏకాదశి నాడు మాత్రమే తెరువబడుతుంది. ఇట్టి దర్శనాన్ని స్వర్గద్వార ఏకాదశి అని పిలుస్తారు. ఈ సమయంలో దర్శనం చేసుకున్న భక్తులకు స్వవైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే ముక్కోటి దేవతలను దర్శించుకున్నట్లేనని భక్తుల ప్రగాఢ నమ్మకం.

ఇట్టి ముక్కోటి ద్వారదర్శనం కొరకు అధికారులు సుమారు 500ల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత నడుమ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనభాగ్యం కలిగేవిధంగా సకల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఇప్పటికే ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకోవడానికి ఆన్‌లైన్‌ల ద్వారాను, దేవస్థానం ప్రత్యేక కౌంటర్‌లలోను, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోను టిక్కెట్ల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు ప్రధాన కూడళ్లలో ప్రత్యేక మంచినీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలను, ప్రసాదవిక్రయ కేంద్రాలను, సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. సుమారు 50వేల మంది జనాభా వైకుంఠ ఉత్తరద్వార దర్శనానికి రానున్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్.. యేడాదిలో 1,040 మంది మృతి

**న్యూఢిల్లీ, జనవరి 1:** డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ఫోన్‌ను వాడటం వల్ల 2021లో 1997 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో మొత్తం 1040మంది మరణిం చారు. రోడ్ యాక్సిడెంట్స్ ఇన్ ఇండియా..2021 పేరుతో కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ ఆదివారం నివే దిక విడుదల చేసింది. 2021 లో సిగ్నల్ వద్ద రెడ్‌లైట్‌ను ధిక్క రించి డ్రైవిం గ్ చేసిన ఘటనల్లో 555 రోడ్డు ప్రమాదాలు జరి గాయని నివేదిక పేర్కొంది. ఈ ఘటనల్లో 222 మంది మృతి చెందారు. అలాగే రోడ్లపై గుంతల కారణంగా 3625 ప్రమాదాలు జరిగి, 1484మంది చనిపోయారు.



ఇలా అనేక కారణాల వల్ల ఏటా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని నివేదిక పేర్కొంది. వీటి నివారణకు కేంద్ర రోడ్డు రవాణాశాఖ ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ కేర్ అనే పలు దశల ప్రణాళికలు రూపొందించామని తెలిపింది. 2021లో మొత్తం 4,12,432 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో 1,53,972మంది మరణించారు. 3,84,448మంది గాయపడ్డారు.



# ప్రయాణికుల సంక్షేమానికి పెద్దపీట

ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** ప్రయాణీకుల సంక్షేమానికి తాము పెద్ద పీట వేస్తున్నట్లు ఆర్టీసీ ఎండి సజ్జనార్ వెల్లడించారు. ప్రయాణీకులు, సిబ్బంది తమకు రెండు కళ్లు లాంటివన్నారు. త్వరలోనే ఆర్టీసీ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ బస్టేషన్‌లో ఆదివారం కేకు కట్ చేశారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన ప్రజా రథాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ గత ఏడాది ప్రయాణికులు ఆర్టీసీని బాగా ఆదరించారన్నారు. రాఖీ పౌర్ణమి రోజునే 40 లక్షల మంది ప్రయాణించారని, తద్వారా 20 కోట్ల రూపాయల రాబడి వచ్చిందని చెప్పారు. సంస్థ సంక్షేమానికి గాను లేఖలు, ట్విట్టర్ ద్వారా ప్రయాణీకుల నుండి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు.

# యాసంగిలో 25.90 శాతం సాగు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 25.90 శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. యాసంగి సాగు సాధారణ విస్తీర్ణం రాష్ట్ర వ్యాప్తంగా 47,85,513 ఎకరాలు కాగా, ఇందులో ఇంత వరకూ 12,39,327 ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం వరి, కంది, మొక్కజొన్న తదితర ఆహార ధాన్యాల సాధారణ విస్తీర్ణం 43,29,909 ఎకరాలకు 22.51 శాతం మేర 9,74,505 ఎకరాల్లో సాగయ్యాయి. ప్రధాన పంట అయిన వరి అంతంత మాత్రంగానే నాట్లు పడ్డాయి. వరి సాధారణ విస్తీర్ణం 33,53,921 ఎకరాలు కాగా, ఇందులో 10.05 శాతం చొప్పున 3,37,120 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. అలాగే 2,42,225 ఎకరాల్లో మొక్కజొన్న, 3,06,654 ఎకరాల్లోన ఉలవలు, 1,94,973 ఎకరాల్లో వేరుశెనగ వేశారు. కాగా రాష్ట్రంలోనే అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 106.17 శాతం చొప్పున యాసంగి పంటలు సాగయ్యాయి. ఈ జిల్లాలో 1,03,706 ఎకరాల సాధారణ విస్తీర్ణం కాగా, ఇప్పటి వరకూ 1,10,105 ఎకరాల్లో వివిధ పంటలను వేశారు. ఇక రాష్ట్రంలోని మంచిర్యాల (2.97 శాతం), మెదక్ (2.56 శాతం), సిద్దిపేట్ (6.29 శాతం), సిరిసిల్లా (7.44 శాతం), వరంగల్ (2.17 శాతం), హన్మకొండ (7.17 శాతం), భూపాలపల్లి (2.24 శాతం) జిల్లాల్లో యాసంగి పంటల సాగు నత్తనడకగా సాగుతోంది.

# ప్రధాని మోడీ ప్రజలకు హామీలు ఇవ్వడమే తప్ప వాటిని నెరవేర్చడం లేదు

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బీహార్ సిఎం నితీష్‌కుమార్, లాలుప్రసాద్‌యాదవ్ ఇద్దరు రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని సమర్థించడం హర్షణీయం అన్నారు. ఇది శుపరిణామం అన్నారు. మిగిలిన పార్టీలు కూడా ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌గాంధీకి మద్దతు ఇవ్వాలన్నారు. 2024 ఎన్నికల కోసం పార్టీలన్ని మద్దతు ఇవ్వాలని కోరుతున్నానన్నారు. పార్టీలు స్పందించేందుకు ఇదే సరైన సమయం అన్నారు. దేశ ప్రజలు ఇబ్బందులలో ఉన్నారని, వారి సమస్యలు తెలుసుకోవడానికి కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తున్నారన్నారు. దేశానికి ప్రత్యామ్యాయ నేత రాహుల్‌గాంధీ అన్నారు.

# నేడు ఇందిరాపార్కు వద్ద సర్పంచ్‌ల ధర్నా

పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి,
రాజీవ్ పంచాయతీరాజ్ సంఘటన ఛైర్మన్ సిద్దేశ్వర్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** సర్పంచులకు పంచాయతీలకు నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నిరసిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపట్టనున్నట్లు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రవి, రాజీవ్ పంచాయతీరాజ్ సంఘటన్ ఛైర్మన్ సిద్దేశ్వర్ తెలిపారు. కాంగ్రెస్ పక్షన మేము ధర్నా చౌక్ వద్ద ధర్నాకు అనుమతి కోరామన్నారు. అసెంబ్లీ ముట్టడికో, రాస్తారోకో కోసమే అనుమతి అడగలేన్నారు. ధర్నాచౌక్ వద్ద అనుమతి ఇవ్వకపోతే ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్పంచుల ధర్నా జరిగి తీరుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచుల పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. సర్పంచ్‌లు ధర్నాను పోలీసులు అడ్డుకుంటే ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామన్నారు. ధర్నాచౌక్ ఏర్పాటు చేసింది ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు అక్కడ కూడా అనుమతులు ఇవ్వకపోవడం ఏమ్పుటని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రతిపక్ష పార్టీలపై అనుమతి ఇవ్వాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేసి ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. 12,750 గ్రామపంచాయతీ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడుతామన్నారు.

# ముగియనున్న ధాన్యం కొనుగోళ్లు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** వానాకాలం మార్కెట్ సీజనుకు సంబంధించి రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయి. తెలంగాణలో రైతుల వద్ద నుండి ప్రైవేటు వ్యాపారులు పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో రాష్ట్ర వ్యప్తంగా మొత్తం మీద సుమారు 12,051 కోట్ల రూపాయల విలువైన దాదాపు 60 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. ఈ సొమ్ములో 11 వేల కోట్ల రూపాయల మేర చెల్లించినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 6 లక్షల టన్నులకు పైగా ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. అత్యల్పంగా రంగారెడ్డి, వికారాబాద్, గద్వాల, ఆదిలాబాద్ జిల్లాల్లో అత్యల్పంగా ధాన్యం కొనుగోలు జరిగాయి. మరో మూడు నాలుగు లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావచ్చని అంచనా. కాగా ధాన్యం కొనుగోలు నిమిత్తం తెలంగాణలో 7,011 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వీటిలో 80 శాతం కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలోని 4,700 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-7

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,357 పాజిటివ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటల్లో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4,111 వరకు చేరింది. ఒక్క రోజులో 2,748 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3,82,71,211 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. కరోనా నుంచి 8,37,184 మంది కోలుకోగా (99.50శాతం) ఆదివారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 62కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 6 మందికి కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

# ప్రభుత్వాస్పత్రుల ఔట్‌సోర్సింగ్ స్టాఫ్ నర్సులను యధావిధిగా పర్మనెంట్ చేయాలి

● స్టేట్ మెడికల్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ స్టాఫ్‌నర్సులను యధావిధిగా పర్మినెంట్ చేయాలని తెలంగాణ స్టేట్ మెడికల్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. గత 15 సంవత్సరంగలుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో స్టాఫ్‌నర్సులుగా పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వారికి కేవలం వెయిటేజీ మాత్రమే ఇస్తామనటం అన్యాయమని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం నర్సింహ్మా ప్రధాన కార్యదర్శి ఎం సత్యం విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ ఎడ్యుకేషన్‌లో అనేక మార్పులను తీసుకురావటం వలన ప్రస్తుతం పనిచేస్తున్నట్టువంటి ఔట్‌సోర్సింగ్ స్టాప్ నర్సులు ఆ సిలబస్‌ను అందుకోలేకపోతున్నారని.. ప్రభుత్వ హాస్పిటల్స్ ల్లో గత 15 ఏళ్ళుగా పనిచేస్తూ ఆసుపత్రుల్లో పేషంట్లు, వారికి అందించే వైద్యపై పూర్తి అవగాహన ఉన్న ఔట్‌సోర్సింగ్ స్టాఫ్‌నర్స్ ఉంటుందన్నారు. వారు అనేక సంవత్సరాలుగా చదువకు దూరమై.. సర్వీస్ మాత్రమే చేస్తున్న ఔట్‌సోర్సింగ్ స్టాఫ్‌నర్సులను యధావిధిగా పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అనేక ఇబ్బందుల్ని ఓర్చుకొని, తక్కువ జీతాలు ఉన్నప్పటికీ సౌకర్యాలు లేకున్నా ఎప్పికైనా తమ ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయనే ఆశతో స్టాఫ్‌నర్సులు సేవలందిస్తున్నారని తెలిపారు. కరోనా లాంటి క్లిష్టపరిస్తితుల్లో అన్ని సేవలు బంద్ అయినప్పటికీ కేవలం ప్రభుత్వ ఆసుపత్రులే విధులు నిర్వహించడం జరిగిందని, అలాంటి సేవలు అందించిన ఔట్‌సోర్సింగ్ స్టాఫ్‌నర్సులను రాష్ట్ర ప్రభుత్వం సహృదయంతో ఆలోచించి యధావిధిగా క్రమబద్ధీకరించాలని ఎం నర్సింహా, సత్యం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్టాఫ్‌నర్సుల భర్తీ కోసం జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 03-2022లో పొందుపర్చిన వయస్సును సైతం అనేక మంది స్టాఫ్‌నర్సులు దాటిపోయారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి డీఎంఈ పరిధిలో, హెల్త్‌డైరక్టర్ పరిధిలో, ఎంఎన్‌జే డైరక్టర్ పరిధిలో, ఇఎస్ఐ పరిధిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ నర్సింగ్ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఈ నెలలో పోడు రైతులకు పట్టాలు

గిరిజన సంక్షేమ శాఖ



మంత్రి సత్యవతి

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** తెలంగాణలోని పోడు రైతులకు ఈ నెలలో పట్టాలు మంజూరు చేస్తామని గిరిజన సంక్షేమ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే గ్రామ, డివిజన్ స్థాయిలో దరఖాస్తుల పరిశీలన పూర్తయిం దని చెప్పారు. జిల్లా కమిటీల ఆమోదం తదుపరి వారికి హక్కులు కల్పిస్తామన్నారు. హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ భవన్‌లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా మూడు గిరిజన గురుకులాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే గిరిజన ఆవాసాల్లో బిటి రోడ్లు కోసం 1,000 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని వెల్లడించారు. రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్లను 6 నుండి 10 శాతానికి పెంచామని చెప్పారు. గిరిజన గురుకులాల్లో చదివిన 1,200 మంది విద్యార్థులు దేశ వ్యాప్తంగా వివిధ విద్యా సంస్థల్లో ఉన్నత చదువులో ఉన్నారన్నారు. ఈ విద్య కోసం 20 లక్షల రూపాయల ఉపకార వేతనాలు ఇస్తున్నట్లు తెలియచేశారు. అలాగే ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అంగన్వాడీలోని పిల్లలు, బాలింతలు, గర్భిణులకు పోషకాహారం అందిస్తున్నట్లు చెప్పారు.

# రేపు చౌటుప్పల్‌లో డయాలసిస్ కేంద్రం ప్రారంభం

● 5న మరో 3 ప్రాంతాల్లో ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డయాలసిస్ రోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రంలోని 5 కేంద్రాల్లో కొత్తగా డయాలసిస్ కేంద్రాలను ప్రారంభించనుంది. అందులో భాగంగా రేపు(మంగళవారం) చౌటుప్పల్‌లో డయాలసిస్ కేంద్రాన్ని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించనున్నారు. డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మర్రిగూడలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)ను ప్రారంభించ నున్నారు. రాష్ట్రంలోని డయాలసిస్ రోగుల కోసం మరో 3 కేంద్రాలను ఈ నెల 5న మంత్రి ప్రారంభించనున్నారు. ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లిలో కూడా డయాలసిస్ కేంద్రాలను మంత్రి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో ఉన్న పేద, మధ్య తరగతి డయాలసిస్ రోగులకు డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోంది. ప్రైవేటు కేంద్రాల్లో డబ్బులు చెల్లిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి వారికి ప్రభుత్వమే ఉచితంగా డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసింది.

ఇప్పటికే రాష్ట్రంలో 102 డయాలసిస్ కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కేవలం డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఉచితంగా డయాలసిస్ సేవలను



అందించడమే కాకుండా డయాలసిస్ రోగులకు డయాలసిస్ చేయించుకోవడానికి వెళ్లే సమయంలో ఆర్‌టీసీ బస్సులోలన ఉచిత రవాణా సౌకర్యం సైతం కల్పించింది. అలాగే డయాలసిస్ రోగులకు ఆసరా పెన్షన్‌లలో భాగంగా వారిలో అర్హులైన వారికి ఆసరా పెన్షన్లను సైతం నెలకు రూ. 2016 అందిస్తోంది. రాష్ట్రంలో డయాలసిస్ రోగులు సుమారు 12 వేల మంది వరకు ఉంటారని అధికారులు చెబుతున్నారు. వారిలో సుమారు 10వేల మంది వరకు ప్రభుత్వ డయాలసిస్ కేంద్రాల్లోనే ఉచితంగా డయాలసిస్ సేవలను పొందుతున్నారు. ఇక డయాలసిస్ రోగుల్లో సుమారు 5 వేల మందికి నెలకు రూ. 2016 ఆసరా పెన్షన్‌ను పొందుతున్నారు. త్వరలోనే మరికొన్ని డయాలసిస్ కేంద్రాలను కూడా ప్రారంభించే యోచనలో ప్రభుత్వం ఉంది. అందుకు తగిన ఏర్పాట్లను సైతం చేస్తోంది

# ఎస్సై, కానిస్టేబుల్ తుదిపరీక్షల తేదీలు ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1:** రాష్ట్రంలో ఎస్సై, కానిస్టేబుల్ తుది పరీక్షల తేదీలను తెలంగాణ పోలీసు నియామక మండలి (టిఎస్‌ఎల్‌పిఆర్‌బి) ప్రకటించింది. సివిల్, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్, ఫింగర్‌ప్రింట్ పోస్టులకు వేర్వేరుగా తేదీలను వెల్లడించింది. ప్రస్తుతం జరుగుతున్న దేహదారుఢ్య పరీక్షలు ఈ నెల 5తో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 12 నుంచి 23 వరకు అన్ని తుదిపరీక్షలను పూర్తి చేసేందుకు టిఎస్‌ఎల్‌పిఆర్‌బి ఏర్పాట్లు చేసింది. ఎస్సై తుదిపరీక్షల్లో మొత్తం నాలుగు పేపర్లు ఉండగా, ఏప్రిల్ 8న సివిల్, ఐటీ, ట్రాన్స్‌పోర్ట్ ఎస్సై, ఫింగర్ ప్రింట్ విభాగం ఎఎస్సై అభ్యర్థులకు మొదటి రెండు పేపర్లను నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆర్థమెటిక్, రీజనింగ్... మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఇంగ్లీష్ పరీక్ష జరగనుంది. ఏప్రిల్ 9న ఉదయం సివిల్ ఎస్సై అభ్యర్థులకు మూడో పేపర్ జనరల్ స్టడీస్, మధ్యాహ్నం తెలుగు లేదా ఉర్దూ పరీక్షలు జరగనున్నాయి. ఎస్సై తుది పరీక్షలకు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. సివిల్, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏప్రిల్ 23న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జనరల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. అదేరోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు ఐటీ అండ్ కమ్యూనికేషన్ కానిస్టేబుల్ అభ్యర్థులకు టెక్నికల్ పరీక్ష నిర్వహించారు. మార్చి 12న ఉద యం ఐటీ అండ్ కమ్యూనికేషన్స్ ఎస్సై అభ్యర్థులకు టెక్నికల్ పరీక్ష, మధ్యాహ్నం ఫింగర్ ప్రింట్ ఎఎస్సై అభ్యర్థులకు టెక్నికల్ పరీక్ష జరగనుంది. మార్చి 26న ఉదయం ట్రాన్స్‌పోర్ట్ ఎస్సై టెక్నికల్ పరీక్ష, ఏప్రిల్ 2న ఉదయం కానిస్టేబుల్(డ్రైవర్) పోస్టులకు టెక్నికల్ పరీక్షలను నిర్వ హించనున్నారు. అదేరోజు మధ్యాహ్నం కానిస్టేబుల్, మెకానిక్ అభ్యర్థులకు టెక్నికల్ పరీక్ష జరగ నుంది. ఈ పరీక్షను కేవలం హైదరాబాద్‌లోనే నిర్వహించనున్నట్లు రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్, డ్రైవింగ్ టెస్టులకు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించింది.

**మార్చి 12 నుంచి 23 వరకు తుది పరీక్షలు**

# వేసవి కొరతను అధిగమించేందుకు 4.5 గిగావాట్ల విద్యుత్ కొనుగోలు

ఐదేళ్ల కాలపరిమితికి ఒప్పందాలు
త్వరలో టెండర్ల ఖరారు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** వచ్చే వేసవి కాలంలో అధిక డిమాండ్ నమోదయ్యే నేపథ్యంలో దేశంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఎటువంటి అవాంతరాలు లేకుండా ఉండేందుకు కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలైన జెన్‌కోల నుండి 4.5 గిగావాట్ల మేర కొనుగోలు చేసేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ బిడ్‌లను పిలిచింది. డిసెంబరు నెలతో బిడ్లు దాఖలు చేసేందుకు గడువు ముగిసింది. వచ్చిన బిడ్లను ఈ వారం పది రోజుల్లో ఖరారు చేయనున్నారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక విద్యుత్ సరఫరా కోసం టారిఫ్ ఆధారిత పోటీ బిడ్డింగ్‌ను విజయవంతంగా నిర్వహించే బిడ్డర్ కోసం బొగ్గు కేటాయించబడుతుంది. మిగులు విద్యుత్ లభ్యత లేదా ఉత్పత్తి సామర్థ్యం ఉన్న రాష్ట్రాలు ఈ బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం కల్పించింది. వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఇప్పటికే ఐదు సంస్థలు ముందుకు వచ్చాయి. వీటిలో గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్, మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, మధ్యప్రదేశ్ పవర్ మేనేజ్‌మెంట్ కంపెనీ, న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్‌లు ఉన్నాయి. ఎంపికైన జెన్‌కో సంస్థలు సరఫరా ఐదేళ్ల కాలపరిమితి వరకూ విద్యుత్‌ను సరఫరా చేయాల్సి ఉంటుంది. ఎంపికైన విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఏప్రిల్ నెల నుండి కరెంటు సరఫరాను ప్రారంభించే విధంగా నిబంధనలు విధించింది. ఇందుకు అనుగుణంగా అర్హత పొందిన జెన్‌కోలకు విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం అదనపు బొగ్గు కేటాయించబడుతుందని మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. విద్యుత్ సరఫరా నిమిత్తం ఎంపికైన విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరఫరా చేసేందుకు గాను ఈ కొత్త సంవత్సరానికి దాదాపు 27 మిలియన్ టన్నుల బొగ్గును కేటాయించాల్సింగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖను విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు కోరారు. విద్యుత్ సరఫరా బిడ్లు వ్యవహారాన్ని చూసేందుకు పవర్ ఫ్యాక్టర్ కరెక్షన్ (పిఎఫ్‌సి) లిమిటెడ్‌కు చెందిన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ పిఎఫ్‌సి కన్సల్టింగ్ లిమిటెడ్ ను నోడల్ ఏజెన్సీగా నియమించింది. దేశ వ్యాప్తంగా విద్యుత్ సరఫరా కోసం బొగ్గు అనుసంధాన కార్యక్రమాల నిమిత్తం ఏర్పాటు చేసిన శక్తి పథకం కింద ఈ నోడల్ ఏజెన్సీ ద్వారా రాష్ట్రాల విద్యుత్ అవసరాలను పర్యవేక్షించనుంది. విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు సహాయం చేయడంతో పాటు, ఉత్పతిన ప్లాంట్లు వాటి సామర్థ్యాలను పెంచుకునేందుకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి.

# సిఎం కెసిఆర్ చెత్త పాలనకు చివరి సంవత్సరం

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరం మొదటి రోజునే, వైఎస్సాఆర్ నాయకత్వం వహిస్తున్న వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ, కెసిఆర్ వైఫల్యాలు మోసాల పాలనను ట్విట్టర్ హాష్ టాగ్, వేదికగా హాష్ 2023 తెలంగాణ కెసిఆర్ ఫ్రీ ద్వారా ప్రపంచమంతా గమనించేలా ఎండగట్టి బయట పెట్టినట్లు వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాల పాలనలో, ప్రస్తుత బిఆర్ఎస్ సర్కారు వల్ల తెలంగాణ ఎన్ని విధాల దెబ్బతిందో, జాతీయ స్థాయిలో ఎన్ని రంగాల్లో, ఎన్ని సూచీల్లో అట్టడుగు స్థానానికి పడిపోయిందో, వీటన్నింటికి నెటిజన్ల ముందుంచి కెసిఆర్‌కు తేరుకోలేని షాకిచ్చినిట్లు తెలిపారు. తెలంగాణ వచ్చిననాటి నుంచి 2014 నుంచి రాష్ట్రాన్ని పాలించిన అప్పటి టిఆర్ఎస్, ఇప్పటి బిఆర్ఎస్ అవినీతి, అహంకార, అసమర్ధ పాలన వలన విద్యా, వైద్యం, శాంతి భద్రత పారిశుధ్యం ఇంకా ఎన్నో రంగాలలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకంటే చిట్టచివరి స్థానంలో నిలుస్తుందన్నారు. ఈవిధంగా నాలుగుకోట్ల ప్రజల ఆకాంక్షలు వమ్ముకాగా, భవిత పట్ల భయంతో యువత కలవర పడుతుందన్నారు.

అవినీతి కంపులో కూరుకుపోయిన కెసిఆర్ సర్కారు, దుబారా ఖర్చులతో, కమిషన్లు, కాంట్రాక్టులతో ప్రభుత్వం ఖజానాకు గండి కొట్టి, నేడు రాష్ట్రాన్ని నాలుగు లక్షల కోట్ల అప్పులో ముంచి, ప్రతి వ్యక్తికి లక్ష రూపాయల భారాన్ని నెత్తిన వేస్తున్నారన్నారు. అదేవిధంగా హాష్‌ట్యాగ్ 2023 తెలంగాణ కెసిఆర్ ఫ్రీ ప్రచారంలో భాగంగా, తెలంగాణ బడుగు హీనస్థితి, మరుగుదొడ్లు లేక విద్యార్థినులు పడుతున్న అవస్థలు, మహిళలపై హెచ్చు మీరిన నేరాలు, సామాజిక పురోగతిలో దేశంలోనే చివరి స్థానాల్లోకి పడిపోయిన రాష్ట్ర స్థితి. రైతులు యువత ఆత్మహత్యలు అన్నదాత అప్పులు, కౌలు రైతుల దారుణ స్థితి, ఈవిషయాన్నింటి ద్వారా తెలంగాణ సర్కార్ పనితీరు, పురోగతి ఎంత చెత్తగా ఉందో ప్రపంచానికి సునిశితంగా వివరించే ప్రయత్నం చేసిందన్నారు

**వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

# పల్లా రాజేశ్వర్‌రెడ్డి అహంకార మాటలను ఖండిస్తున్నాం

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంట నష్టం జరగలేదని మాట్లాడుతుంటే పల్లారాజేశ్వర్‌రెడ్డిని ఎలా రైతు బంధు సమితికి అధ్యక్షుడిగా చేశారో సిఎం కెసిఆర్ ఆలోచన చేయా లని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకెట వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల సమస్యలపై స్వరాజ్య వేదిక వాళ్లు చేస్తున్న ఆరోపణల మీద సమీక్ష చేసుకోవాలన్నారు. కానీ నోటికి ఏది వస్తే అది మాట్లాడటం చూస్తుంటే రైతు బంధు సమితి అధ్యక్షులు కాదు రైతుల రాబందు సమితి అధ్యక్షుడు అన్నారు.. 2022 ఫిబ్రవరిలో వర్షాలతో పంట నష్టపోతే వరంగల్ జిల్లాకు మీ మంత్రులు వెళ్లింది నిజం కాదా?మీరు చెప్తున్నట్లు పంటనే నష్ట జరగకపోతే మీ మంత్రులు విహార యాత్రకు వెళ్లినట్లా అంటూ ప్రశ్నించారు. 2022 జూన్‌లో భారీ వర్షాలతో రాష్ట్రంలో దాదాపు 20 లక్షల ఎకరాల్లో నష్టం జరిగింది మీ కళ్లకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం పంటలకు నష్టం జరిగితే మీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పంటల భీమా ద్వారా రైతులకు పరిహారం అందాల్సింది మీ నిర్లక్ష్యం వల్ల రాలేదు అని కోర్టు చెప్పిన సంగతి మరిచిపోయారా అన్నారు. 2021 నవంబరు నుంచి 2022 ఫిబ్రవరి వరకు కేవలం పంటలో నష్టం వచ్చి ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయన్నారు. మీకు కనపడకపోతే మేము ఆ కుటుంబాలను చూపిస్తాం వచ్చే దమ్ము ఉందా అన్నారు. నాలుగు సంవత్సరాలుగా రుణమాఫీ ఏకకాలంలో రుణమాఫీ చేయకపోవడం వల్ల వడ్డీలు పెరిగి కొత్త రుణాలు దొరకక ఎన్ని లక్షల మంది రైతుల అవస్తలుపడుతున్నారో మీకు తెలియదా అన్నారు. కేవలం పంటల రుణమాఫీ చేయకపోవడం వల్ల దాదాపు 16లక్షల మంది రైతులు డిఫాల్టర్లుగా మారి ఏ బ్యాంకులు రుణం ఇవ్వని పరిస్థితి వచ్చిందన్నారు. అంతే ఇది కేవలం ప్రభుత్వ అసమర్ధతత వల్లే అన్నారు. ఆరోపణలు చేసిన వారి మీద నోటికి ఏది వస్తే అది మాట్లాడితే కెసిఆర్ మెప్పు పొందగలమో కానీ రైతుల దృష్టిలో రైతు వ్యతిరేకిగా నిలిచిపోతారన్నారు.

**తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట**

# ఐపిటి-2022 ఒలింపియాడ్‌లో 100 సెలక్షన్స్‌తో శ్రీచైతన్య సంచలనం

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** డిసెంబరు 31న విడుదలైన ఇండియన్ అసిసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్(ఐపీటీ) ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఆస్ట్రానమీ, మేథ్స్ ఒలింపియాడ్స్-2022 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలనం సృష్టించింది. అత్యధికంగా 100 సెలక్షన్స్ సాధించి తనకు తాను సాటి అని మరోసారి నిరూపించింది. నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్(ఎన్ఎస్ఈ) - ఎన్ఎస్ఈపీ (ఫిజిక్స్)లో 27 సెలక్షన్స్, ఎన్ఎస్ఈసీ(కెమిస్ట్రీ)లో 30 సెలక్షన్స్ మరియు ఐవోక్యూఎం(మేథ్స్)లో 11 సెలక్షన్స్ మొత్తం 100 సెలక్షన్స్ ఒక్క శ్రీచైతన్య విద్యార్థులే సాధించి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ సుష్మ మాట్లాడుతూ అటు బోర్డ్ ఎగ్జామ్స్‌తోపాటు ఇటు పోటీ పరీక్షలు, ఒలింపియాడ్స్‌లోనూ శ్రీచైతన్య విద్యార్థులే టాపర్స్‌గా నిలవటానికి శ్రీచైతన్య సృష్టించిన ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్, ఎక్స్‌పర్ట్ ఫ్యాకల్టీ, మైక్రోషెడ్యూల్స్, ప్రాపర్ మానిటరింగ్ కారణమని తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒలింపియాడ్స్‌లో సెలక్షన్స్ సాధించిన విద్యార్థులను, వారి తల్లితండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు అభినందించారు.

# చివరి త్రైమాసికంలో రూ.6,572 కోట్ల రుణం

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో 6,572 కోట్ల రూపాయల మేర రుణాలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి నెలాఖరుతో ముగియనున్న ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి మూడు నెలల కాలానికి గాను బహిరంగ మార్కెట్‌లో బాండ్ల వేలం ద్వారా రుణాలు సేకరించనుంది. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పంపించింది. ఇందులో ఈ నెలలో 2,500 కోట్ల రూపాయల మేర రుణం తీసుకురానుంది. ఈ నెల 10వ తేదీన 1,000 కోట్ల రూపాయలు, 17వ తేదీన 500 కోట్ల రూపాయలు, 31వ తేదీన 1,000 కోట్ల రూపాయల చొప్పున బండ్లను వేలం వేసి తద్వారా రుణాలు చేయనుంది. దీంతో 10 నెలల కాలానికి 30,500 కోట్ల రూపాయల చొప్పున అప్పులు చేసినట్లవుతుంది. ఈ 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి డిసెంబర్ నెలాఖరు వరకూ మూడు త్రైమాసికాల్లో 28 వేల కోట్ల రూపాయల రుణాలను సేకరించింది. కాగా ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 55 వేల కోట్ల రూపాయల మేర అప్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ అంచనాల్లో పేర్కొంది. అయితే వివిధ రాష్ట్రాలు ఇబ్బడి ముబ్బడిగా రుణాలు చేస్తుండడంతో వాటిని నియంత్రించేందుకు కేంద్రం దేశ వ్యాప్తంగా ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్ఎంబి)ని కఠినంగా అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన బడ్జెట్ వెలుపలి రుణాలను సైతం ఎఫ్ఆర్ఎంబి పరిధిలోకి తీసుకొచ్చింది. దీంతో ఎఫ్ఆర్ఎంబికి మించిపోవడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో చేయతలపెట్టిన 55 వేల కోట్ల రూపాయల అప్పుల్లో కేంద్రం కోత పెట్టింది. అంతేకాకుండా గడచిన 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో బడ్జెట్ వెలుపల తీసుకున్న రుణాల మొత్తాన్ని నాలుగు భాగాలుగా విభజించి వాటిని నాలుగేళ్ల కాలంలో తీసుకునే అప్పుల్లో సర్దుబాటు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరంలో తీసుకోవాలను కున్న 55 వేల కోట్ల రూపాయల అప్పుల్లో దాదాపు 14 వేల కోట్ల రూపాయల మేర కోత పడింది.

**రిజర్వ్‌బ్యాంక్‌కు తెలంగాణ సర్కార్ ఇండెంట్**
**ఇప్పటి వరకూ రూ.28 వేల కోట్లకు చేరిన అప్ప**

# ఫిబ్రవరి నుంచి ఎన్టీఆర్ 30 రెగ్యులర్ షూటింగ్

ఆర్ఆర్ఆర్ వంటి పాన్ఇండియా మూవీతో సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అందుకున్న హీరో ఎన్టీఆర్.. ఆయన కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే.. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ బ్యానర్‌పై కొసరాజు హరికృష్ణ, సుధాకర్ మిక్కిలినేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న 30వ చిత్రమిది.. ప్రస్తుతం ప్రీపొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని యూనిట్ సభ్యులు తెలిపారు.. న్యూఇయర్ సందర్భంగా ఎన్టీఆర్ 30 నుంచి ఇటు ఫ్యాన్స్‌కి, అటు ఆడియెన్స్‌కు కిక్ ఇచ్చేలా దర్శక,నిర్మాతలు ఓ ప్రకటన చేశారు.. 2024 ఏప్రిల్ 5న ఎన్టీఆర్ 30వ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు. పోస్టర్‌ను గమనిస్తూ అందులో కత్తులు, పట్టుకున్న తారక్ చేతులు మాత్రం కన్పిస్తున్నాయి. పాన్ఇండియా మూవీగా ఈచిత్రాన్ని తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో విడుద చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. సినీ ఇండస్ట్రీలో టాప్ టెక్నీషియన్స్‌గా పేరున్న సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్ సాబు సిరిల్, ఎడిటర్ శ్రీకర ప్రసాద్ పనిచేస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.




# 'అమిగోస్'.. నందమూరి హీరో లుక్

'బింబిసార'తో బ్లాక్ బస్టర్ హిట్ సాధించిన బాక్సాఫీసు వద్ద సత్తా చాటిన నందమూరి హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ .. ఆయన మరో డిఫరెంట్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు.. కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన చిత్రాలు, విలక్షణమైన పాత్రలతో మెప్పించటానికి కళ్యాణ్‌రామ్ ఆసక్తి చూపిస్తుం టారు.. తనదైన పంథాలో నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అమిగోస్.. డెబ్యూ డైరెక్టర్ రాజేందర్‌రెడ్డితో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈచిత్రం టైటిల్ వినగానే అందరినీ ఆకట్టుకుంది.. అమిగోస్ అంటే ఫ్రెండ్‌ను పిలిచే స్పానిష్ పదం.. రాజేందర్‌రెడ్డి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఇప్పటికే ఈమూవీ నుంచి విడుదలైన పోస్టర్‌కు మంచి



స్పందన వచ్చింది. న్యూఇయర్ సందర్భంగా అమిగోస్ నుంచి నందమూరి కళ్యాణ్‌రామ్ లుక్ మరో పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఇందులో ఆయన మీసాలు తిప్పుకుని స్టైలిష్‌గా కన్పిస్తున్నారు.. తన పాత్ర పేరు సిద్ధార్ధ్ అని పోస్టర్‌లో తెలుస్తోంది.. దానిపై మనిషిని పోలిన మనిషి అని అర్ధం వచ్చేలా డోపల్ గ్యాంగర్ అని రాశారు.. దాని వెనుక అసలు విషయం తెలియాలంటే మాత్రం సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే అని మేకర్స్ అంటున్నారు. కళ్యాణ్ సరసన అషికా రంగనాధ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్ర నిర్మాణం ఫైనల్ దశకు చేరుకుంది.. దీంతోపాటు పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలతోనూ టీం బిజీగా ఉంది.. ఈసినిమాను ఈఏడాది ఫిబ్రవరి 10న విడుదల చేస్తున్నారు. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.

# రణబీర్ కపూర్ 'యానిమల్' ఫస్ట్‌లుక్

తన తొలిచిత్రం 'అర్జున్‌రెడ్డి'తో సంచలనం సృష్టించిన దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా,, అర్జున్‌రెడ్డి రీమేక్ కబీర్‌సింగ్‌తో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ ను అందించారు.. తెలుగు, హిందీలో తనదైన ముద్ర వేసిన సందీప్, బాలీవుడ్ స్టార్ రణబీర్‌కపూర్‌తో ప్రతిష్టాత్మక పాన్ఇండియా ప్రాజెక్టుగా రూపొందిస్తున్న 'యానిమల్'తో సౌత్, నార్త్ ప్రేక్షకులను మునుపెన్నడూ లేని అనూభూతిని అందించనున్నారు.. భూషణ్‌కుమార్, ప్రణయ్‌రెడ్డి వంగా తో కలిసి టి.సిరీస్, భద్రకాళి పిక్చర్స్ పతా కాలపై ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. అందరికీ న్యూ ఇయర్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ చిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్‌లుక్‌లో రణబీర్ కపూర్, మాస్‌స్టర్ అవతార్‌లో కన్పించారు..



యానిమల్ సందీప్‌రెడ్డి వంగా మార్క్ యాక్షన్, ఎమో షన్‌తో కూడిన ఇంటెన్స్ డ్రామాగా రూపొం దుతోంది.. రణబీర్ ను తొలిసారిగా యాక్షన్‌తో కూడిన పాత్రలో సందీప్ ప్రజెంట్ చేస్తున్నారు.. పొడవాటి జుత్తు, రగ్డ్ గడ్డంతో, రణబీర్ పదునైన గొడ్డలిని పట్టుకుని సిగరెట్ తాగుతూ కన్పించారు.. అతని శరీర మంతా రక్తం ఉంది.. ఆసక్తి రేకెత్తించే ఫస్ట్ లుక్ పోస్టర్ టెర్రిఫిక్‌గా ఉంది.. కేవలం ఇది ఫస్ట్‌లుక్ పోస్టర్.. అయతే ఈ పోస్టరే మాసివ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. రణబీర్ కపూర్, సందీప్ రెడ్డి వంగా క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈచిత్రంలో కొంత మంది ప్రముఖ నటులు ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. రణబీర్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.. అనీల్‌కపూర్ కీలకపాత్రలో కన్పించ నున్నారు.అగ్రశ్రేణి నిపుణులు పనిచేస్తున్నఈచిత్రం ఆగస్టు 11న ఇండిపెండెన్స్ డే వీకెండ్‌లో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## న్యూఇయర్ వేడుకల్లో సెలబ్రిటీలు








# 'వీరసింహారెడ్డి' మాస్ మొగుడు .. 3న విడుదల

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి.. సంక్రాంతి కానుకగా ఈచిత్రం ఈనెల 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనెల 6న ఒంగోలులో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించనున్నారు.. ఈ ఈవెంట్‌లో ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు.. అంత


vaartha.com

కంటే ముందు ఈచిత్రంలోని నాల్గవ పాట చివరి పాట మాస్ మొగుడు, లిరికల్ వీడియో జనవరి 3న విడుదల చేయనున్నారు. బాలకృష్ణ, శ్రుతిహాసన్ ల రాకింగ్ కెమిస్ట్రీని చూపించే పోస్టర్ ద్వారా సాంగ్ డేట్‌ను విడుదల చేశారు.. బాలకృష్ణ ట్రెడిషనల్ వేర్‌లో రాయల్‌గా కన్పించారు. శ్రుతిహాసన్ ట్రెండీ డ్రెస్‌లో గ్లామర్‌గా కన్పిస్తోంది.. మాస్ మొగుడు థన్ మార్క్ మాస్ నంబర్‌గా ఉండనుంది.. ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. చందు రావిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

# నాగచైతన్య 'కస్టడీ' పవర్‌ఫుల్ గ్లింప్స్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు, క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం రెండు నెలల క్రితమే సెట్స్‌పైకి వెళ్లింది.. కస్టడీ అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. అరవింద్‌స్వామి విలన్ పాత్రలో నటిస్తున్నారు.. ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనుంది.. సంపత్ రాజ్, శరత్‌కుమార్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్, ప్రేమి విశ్వనాథ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఇటీవలే ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా మే 12న విడుదల కానుంది.. గ్రాండ్‌గా న్యూఇయర్ 2023కి స్వాగతం పలుకు తూ, ఆదివారం మేకర్స్ ఒక స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.. ఈచిత్రానికి సంబంధించిన మొదటి గ్లింప్స్‌లో ప్రేక్షకులను, నాగ చైతన్య అభిమానులను ఎక్సయిట్ చేసే అన్ని అంశాలు ఉన్నాయి.. గ్రిప్పింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, ఏరియల్ షాట్‌లతో టీజర్ ప్రారంభమవుతుంది.. ట్రైన్ దూసుకురావటం , రివర్స్ కార్లు పేలటం, నాగ చైతన్య విలన్స్‌కు పవర్‌ఫుల్ పంచ్‌లు, కిక్‌లు ఇస్తూ యాక్షన్‌లోకి దిగటం ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. నాగచైతన్య మాసియస్ అవతార్‌లో కన్పించారు. యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు గ్లింప్స్ చివర్లో నాగచైతన్య ఫెరోషియ్ లుక్ క్యూరియాసిటీని పెంచింది.. ఇళయరాజా, యువన్‌శంకర్‌రాజా అద్భుతమైన నేపథ్య సంగీతం అందించారు. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటి.. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.



# రచయిత, దర్శకుడిగా పరిచయం

'మాయబజార్ జగన్మోహన్' ..సినిమా రంగంలో ఆ చిత్రానికి రంగులద్దిన వ్యక్తిగా పరిచయం.. ఇలా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో వందల నలుగు, తెలుపు చిత్రాలను రంగులసినిమాలుగా మార్చారు. ఇంతకాలం తెర వెనుక సాంకేతిక సేవలందించిన ఆయన ఇపుడు రచయితగా, దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.. టెంపుల్ మీడియా సంస్థ ద్వారా ఆయన మరోసారి పరిచయంకాబోతున్నారు. కాగా ఇటీవల డిసెంబర్ 29న ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ముహూర్తం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన సంగతి విదితమే. యతీష్ అండ్ నందిని నిర్మించే ఈచిత్రానికి సంబంధించిన షెడ్యూల్, ఇతర విశేషాలను త్వరలో తెలియజేయనున్నామని మేకర్స్ ప్రకటించారు.



# 'ఘోస్ట్' న్యూఇయర్ మోషన్ పోస్టర్

ప్రస్తుత బిగ్‌స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఏజ్‌లో ప్రేక్షకులు ఉత్కంఠ రేపే రోమాంచితమైన సినిమాలనే థియేటర్‌లో చూడటానికి ఇష్టపడుతున్నారు.. సరిగ్గా ఇలాంటి చిత్రంతోనే కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్‌కుమార్ వస్తున్నారు.. హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా పాన్ఇండియా స్థాయిలో ఘోస్ట్‌చిత్రం రూపొందుతోంది.. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఘోస్ట్ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ రాజకీయ నేత , నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఘోస్ట్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. న్యూఇయర్ సందర్భంగా టీం అద్భు తంగా డిజైన్ చేసిన రెట్రో మోషన్ పోస్టర్ తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు.. ఘోస్ట్ మోషన్ పోస్టర్‌ను ఎంతో కేర్ తీసుకుని డిజైన్ చేశారు. చిత్రానికి సం బంధించిన కీలక అంశాలు అన్నీ కల గలిపి థీమ్‌కి తగ్గట్టు ఆసక్తి రేపేలా పోస్టర్ ఉంది.. కార్ స్పీడో మీటర్‌తో మొదలై, ఎగిరే బుల్లెట్లు, గన్ ఫైర్ అవగానే కార్ దూసుకు రావటం, ఎగిరే బుల్లెట్లు, మెషీన్ గన్.,, వీటికి తోడు అర్జున్ జన్య అందిం చిన పవర్‌ఫుల్ బ్యా గ్రౌండ్ స్కోర్ చివరగా శివన్న వింటేజ్ లుక్ మోషన్ పోస్టర్‌ను మరో స్థాయికి తీసు కెళ్లాయి.. ఈ లుక్ ఘోస్ట్ చిత్రంలో కీలకమైన ఫ్లాష్‌బ్యాక్‌లో రానుంది. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఘోస్ట్ సెకండ్ షెడ్యూల్ ఇటీవల మైసూర్‌లో పూర్తిచేసుకుంది.. ఈ షెడ్యూల్‌లో శివరాజ్‌కుమార్, జయరామ్, ప్రశాంత్ నారాయణ్‌ల మీద భారీగా నిర్మించిన ప్రిజన్ ఇంటీరియర్ సెట్‌లో కీలక సన్నివేశాలు చిత్రీకరించారు.. మూడో షెడ్యూల్ ఫిబ్రవరి మొదటి వారంలో బెంగళూరులో వేసిన భారీ సెట్‌లో ప్రారంభమవుతుంది.. ఈ షెడ్యూల్‌లో ఇంట్రడక్షన్ , క్లైమాక్స్ సన్నివేశాలు షూట్ చేయనున్నారు.. ప్రముఖ మలయాళ నటుడు జయరామ్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రానికి టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. అర్జున్ జన్య సంగీతం అందిస్తున్నారు.. సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత సందేశ్ నాగరాజ్ ఘోస్ట్ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు.



న్యూఇయర్ వేడుకల్లో సెలబ్రిటీలు








# ముక్తిప్రదమైన వైకుంఠ ఏకాదశి



మనకు సంవత్సరకాలంలో 24 ఏకాదశులు వస్తాయి. అందులో ధనుర్మాసంలో వచ్చే శుద్ధ ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా పరిగణిస్తారు. ఈ రోజు శ్రీ మహావిష్ణువు వైకుంఠ ద్వారం ద్వారా సర్వాలంకార భూషితుడై తన దేవేరులతో కలిసి దర్శనమిస్తారు. ఈ అపురూపరమైన దర్శనానికై దేవతులు ఉత్తరద్వారము ద్వారా వైకుంఠములోనికి ప్రవేశించి స్వామివారి అనుగ్రహాన్ని పొందుతారు. అంతేకాకుండా శ్రీమహావిష్ణువు ముక్కోటి దేవలతలతో కలిసి భూలోకానికి విచ్చేసి తన భక్తకోటిని అనుగ్రహిస్తాడని నమ్మిక. అందువలన కూడా ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అనే ప్రశస్తి కలిగింది. సాగర మథన సమయంలో అమృతం మరియు హాలాహలం ఉద్భవించినది ఈరోజే. హాలాహలాన్ని పరమేశ్వరుడు తన కంఠంలో ధరించగా, శ్రీమహావిష్ణువు అమృతాన్ని దేవతలకు పంచి అమరులుగా మారుస్తాడు. అందువలన ఈ రోజు శైవులకు, వైష్ణవులకు అత్యంత పర్వదినం.

పద్మ పురాణాన్ని అనుసరించి 'మురి' అనే రాక్షసి లోకాలను పీడిస్తుంటే, దేవతలు పరమశివుని సలహా ప్రకారం శ్రీమహావిష్ణువును ఆశయించగా, ఆయన హైమవతి అనే స్త్రీశక్తి సహాయంతో ఆ రాక్షసిని సంహరిస్తాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శాక్తేయులు కూడా ఈ రోజు అత్యంత పవిత్రంగా భావిస్తారు. మహాభారత కాలంలో శ్రీకృష్ణార్జునుల మధ్య గీతా సంవాదం జరిగింది కూడా ఈ రోజే అని శాస్త్ర ప్రవచనం. ఈ విధంగా అనేక ప్రాధాన్యతలు, విశేషాలు కలిగిన ఈ రోజు సర్వులకు అత్యంత పుణ్యప్రదమైనది.

ఈ రోజు ఏకాదశి వ్రతం చేసి శివకేశవులను పూజించి, ఉపవాస మరియు జాగరణ విధులను పాటించటం ద్వారా పుణ్యఫలాలు సంప్రాప్తిస్తాయని నమ్మిక. విష్ణుపురాణం ప్రకారం ఈ రోజు ఉపవాస తదిత విధులు నిర్వర్తించటం ద్వారా మూడుకోట్ల ఏకాదశుల ఉపవాస పుణ్యఫలాలు దక్కుతాయని పెద్దలు చెబుతారు. ఒకసారి బ్రహ్మదేవుని చెమటబిందువు భూలోకంలో పడగా అది ఒక రాక్షసి రూపం ధరించి, బ్రహ్మదేవుని తనకు నివాస స్థానం చూపించమని కోరగా, ఏకాదశినాటి అన్న కణంలో పురుగు రూపంలో ప్రవేశించి నివసించమని చెబుతాడు. అందువలన ఎవరైతే ఏకాదశినాడు అన్నం సేవిస్తారో, పురుగు రూపంలో వారి గర్భంలో ప్రవేశించి వ్యాధలు కలుగచేయమని ఆదేశించాడు.

అందువలన ఏకాదశి రోజున అన్న సేవనం విసర్జించి, ఉపవాసం ఉండి, మరుసటి రోజైన ద్వాదశి రోజున విష్ణువును ఆరాధించి భోజనం చేస్తారు. దీని ప్రభావం వలన జనులకు ఆరోగ్యం కలిగి సుఖశాంతులతో జీవిస్తారని శాస్త్ర వచనం. వైజ్ఞానికంగా కూడా ఒక రోజున ఉపవాసం చేస్తే జఠరశక్తి పెరిగి చక్కని ఆరోగ్యం కలుగుతుంది. దైవోపాసన చేయటానికి ఉపవాసం చక్కని మార్గం. ఇతరత్రా వ్యాపకాలు లేకుండా భగవత్ కైంకర్యంలో కాలంగడపటం ఉపవాసం. (ఉప' అంటే 'దగ్గర' అని మరియు 'వాసం' అంటే



'నివసింటం'. అంటే దైవానికి దగ్గరగా ఉండి ఆయన సేవలో కాలక్షేపం చేయటం, నామసంకీర్తన చేయటం. ముక్కోటి ఏకాదశి రోజు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి, అభ్యంగనాది కార్యక్రమాల ద్వారా శుచిగా పూజా మందిరంలో శ్రీ మహా విష్ణువుని లేక శ్రీపరమశివుని బిల్వదళాలు, శంఖం పూలు, తులసిదళాలు మొదలైన వాటితో అర్చన చేయాలి. ఉత్తరం లేదా తూర్పు లేదా ఈశాన్యం వైపు చూచే విధంగాదీపాలు వెలిగించాలి. గృహంలో పూజాధికాలు యధావిధిగా నిర్వహించి, విష్ణాలయంలోగాని, శివాలయంలోగాని ఏర్పచిన ఉత్తరద్వారం ద్వారా పార్వతీ పరమేశ్వరులను లేదా లక్ష్మీనారాయణులను దర్శనం చేసుకోవాలి. ఈవిధమైన దర్శన భాగంతో పునర్జన్మ ఉండదని భక్తుల విశ్వాసం. పూజానంతరం పొంగలి నివేదన చేయాలి. ఏకాదశి వ్రత ప్రభావము వలన జన్మజన్మాంతరములనుండి పట్టిపీడిస్తున్న భయంకర వ్యాధులు, పీడలు తొలగిపోయి, ఐశ్వర్య మరియు సుఖజీవన సంప్రాప్తి కలుగుతుందని పురాణ ప్రవచనము. రోజంతా శివకేశవుల నామ పారాయణతో గడపాలి. శివకేశవుల మధ్య బేదం చూపరాదు. యధాశక్తి దానధర్మాలు చేయాలి. గీతోపదేశం జరిగిన రోజు కావున ఈ రోజు గీతాపఠనం చేసి, భగవద్గీతను దానంగా సమర్పించాలి. 'శివాయ శిష్ణురూపాయ శివరూపాయ విష్ణవే, శివస్య హృదయం విష్ణుః ర్విష్ణోశ్చ హృదయగం శివ!! దీని అర్థం ఏమనగా 'శివుని హృదయంలో విష్ణువు, విష్ణువు హృదయంలో శివుడు కొలువైవుంటారు. విష్ణువేరీతి శివమయమైయున్నాడో అట్టి శివుడును విష్ణుమయమైవున్నాడు. ముక్కోటి ఏకాదశినాడు దేశ, విదేశాలలోని అన్ని దేవాయాలలో విశేషమైన పూజలు నిర్వహిస్తారు. మన రాష్ట్రం తిరుపతిలో వైకుంఠ ద్వారం తెరచి భక్తులను అనుమతిస్తారు. ఈ ద్వారాన్ని మరునాటి ద్వాదశిరోజున కూడా తెరచి ఉంచుతారు. స్వామివారికి చక్రస్నానం నిర్వహిస్తారు. సంవత్సరంలో ఈ రెండు రోజులు మాత్రమే ఈ ద్వారాన్ని తెరుస్తారు. అందువలన లక్షలాది భక్తులు ఈ ద్వార ప్రవేశం కోసం తహతహలాడతారు. శ్రీరంగంలో శ్రీరంగనాథస్వామి వారి దేవాయంలోనూ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని వైకుంఠ ద్వారాలు తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. మిగిలిన రోజులలో ఈ ద్వారం మూయబడి వుంటుంది. పురాణాల ప్రకారం రంగనాథస్వామి దక్షిణ ముఖంగా నిలిచి ఉత్తర ముఖముగా నిలచివున్న విభీషణునకు దర్శమిచ్చాడని చెబుతారు. ఇక్కడ వరుసగా 20 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. హైందవ సాంప్రదాయాము అనేక ఆటుపోటులకు నిలబడి విరాజల్లుతుంది. అనేక అన్యమతస్తులు దీని నాశనం కొరకు ప్రయత్నిస్తూనే వున్నారు. అందువలన హిందువులందరూ ఐకమత్యంగా నిలబడి, మన సంస్కృతి సంప్రదాయాన్ని పాటిస్తూ ముందు తరాలవారికి మార్గదర్శనంగా నిలవాలి. హిందూ ధర్మ పరిరక్షణకై, పటిష్టతకూఐ పాటుపడాలి. ఇది ప్రతి ఒక్కరి కర్తవ్యంగా భావించి ముందుకు సాగాలి. ఎంతో ముక్తిప్రదమైన ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని మనమంతా భక్తిశ్రద్ధలతో నిర్వహించి, యధాశక్తి దానధర్మాలు చేసి, ఇహపర సుఖాలను పొందుదాం.

'జై శ్రీ లక్ష్మీనారాయణ' 'జై శ్రీపార్వతీపరమేశ్వరా'

**- డా.దేవులపల్లి పద్మజ**

# 18వ పాశురం



**ఉన్దు మదకళిత్తన్ ఓడాద తోళ్ వలియన్**
**నన్దగోపాలన్ మరుమగళే! నప్పిన్నాయ్!**
**కన్దమ్ కమళుమ్ కుళలీ! కడైతిఅవాయ్,**
**వన్దు ఎంగుమ్ కోళి యళైత్తనకాణ్, మాదవి**
**ప్పన్దల్ మేల్ పల్కాల్ కుయిలినంగళ్ కూవినకాణ్,**
**పన్దార్‌విరలి! ఉన్‌మైత్తునన్ పేర్‌పాడ!**
**శెన్దామరైక్కైయాల్ శీరార్ వళైయొలిప్ప**
**వన్దుతిఅవాయ్ మకిళ్ న్దేలో రెమ్బావాయ్!**

**పద్ధెనిమిదవ పాట**

**గురువింద పొదకింద కోయిలలు కూసె**
**కొక్కోరోక్కో అనుచు తొలుకోళ్లు కూసె**
**గజబలము, భుజబలము ఉన్న**

## తిరుప్పావై

**ఓనందు కోడలా! నప్పిన్న తల్లి!**
**ఘల్లు ఘల్లున పాద ఘజ్జెలదర**
**అల్లనల్లన కంఠహారాలు కదల**
**చేమంతిపూబంతి చేతపట్టి**
**అడుగుఅడుగున సింగారమొలుకుచుండ**
**చిరునవ్వు మొగముపై వెలుగుచుండ**
**చెంగల్వ పూవంటి చేతులతో వచ్చి**
**దయచూపి మాపైన ద్వారాలు తెరువు**
**చేరి మీరిద్దరు చెండులాడేవేళ**
**రసరమ్య భావాల బాసలాడే వేళ**
**చేరి నీ పక్షాన గెలిపింతుమమ్మ**
**సేవచేసి మీకు తరియింతుమమ్మ.**

**భావం:** ఏనుగులతో పోరాడే శక్తిగలిగిన, చాలా ఏనుగులు కలవాడైన, యుద్ధములో శత్రువులను చూచి వెనుకంజవేయని, భుజబలము గలిగిన నందగోపాలుడి కోడలైన, నీలాదేవిని తలుపు తెరువమంటున్నారు. కోడికూతలు వినవస్తున్నాయి. మాధవీలత ప్రాకిన పందిరిమీద, గుంపులు గుంపులుగ చేరి కోకిలలు కూస్తున్నాయి. సుగంధము వెదజల్లుతున్న కేశపాశములుగల, బంతిని చేతపట్టుకొన్న, ఎర్రతామరను పోలిన బంగారు గాజుల శబ్దముతో ఓ నీలా! సంతోషముతో నడిచివచ్చి తలుపు తీయవమ్మా! మేము నీ బావను కీర్తించుటకు వచ్చినాము"అని వెలుపలి గోపికలు నీలాదేవిని కోరుతున్నారు. **ఫలం:** లక్ష్మీ కటాక్షం. ❑

# రుచికరమైన పొడులు



పొడులు.. ఇలా రకరకాల పొడులు ఇప్పుడు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. అయితే వీటిని ఇంట్లోనే సులువుగా చేసుకోవచ్చు. ఇలా చేస్తే డబ్బు ఆదాతోపాటు రుచి, శుచిగానూ ఉంటాయి. మరి ఎలా తయారుచేసుకోవాలో చూద్దామా.. టామాటో, వెల్లుల్లి, అల్లం పొడులను..

### టామాటో పొడి..

కిలో టొమాటోలను శుభ్రంగా కడిగి తడి పోయేలా తుడవాలి. ఆ తర్వాత పెద్ద ముక్కలుగా కోసుకోవాలి. పొయ్యి మీద పాన్ పెట్టి ఈ ముక్కలను వేసి చిన్న మంటపై మగ్గించాలి. టామాటోలోని నీరు పూర్తిగా ఇంకిపోయేలా చాలాసేపటి వరకు ఉడికించాలి. ముక్కలు పూర్తిగా దగ్గరకు అయ్యే వరకు ఉడికించాలి. ఇప్పుడు మూతకు నూనె రాసి టొమాటో గుజ్జును వేసి చెంచాతో వెడల్పుగా నొక్కి పూర్తి ఎండిపోయే వరకు ఎండలో పెట్టాలి. దీన్ని రెండు రోజుల తర్వాత అట్టకాడతో తిరగేసి మరో రెండు రోజులు ఎండబెట్టాలి ఆ తర్వాత మిక్సీలో వేసి పొడి చేసుకుని ఆ తర్వాత జల్లించాలి.

### అల్లంపొడి...



దీన్నీ మట్టిపోయేలా శుభ్రంగా కడిగి పొట్టు తీసి మరోసారి కడిగి సన్నగా తరగాలి. ప్లేట్‌పై బటర్ పేపర్ వేసి దానిపై ఈ తరుగును పరిచి ఎండలో ఆరబెట్టాలి. ఆరిన పొట్టును మిక్సీలో వేసుకుని పొడి చేసుకుంటే సరి. దీన్ని జల్లించకుండా నేరుగా కూడా వాడుకోవచ్చు.

### వెల్లుల్లి పొడి.



అర కేజీ వెల్లుల్లి రెబ్బలను విడదీసి నీటితో శుభ్రంగా కడగాలి. స్టెయినర్ లో వేస్తే నీరంతా పోతుంది. ఆ తర్వాత కచ్చాపచ్చాగా మిక్సీ పట్టాలి. పళ్లానికి నూనె రాసి వెల్లుల్లి ముద్దను సమంగా పరవాలి. బరకగా ఉన్న ఈ మిశ్రమాన్ని ఎండలో పూర్తిగా ఆరే వరకు అంటే నాలుగైదు రోజులవరకు పెట్టాలి. ఇది పూర్తిగా పొడి పొడిగా మారాక ఓసారి పళ్లెంతోనే చెరిగితే పొట్టు వేరవుతుంది. దీన్ని తీసేసి మిగతా వెల్లుల్లి మిశ్రాన్ని ఓసారి మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి. దీన్ని జల్లించి, పొడిని శుభ్రమైన గాజుసీసాలో భద్రపరచుకోవాలి.

# కోటా చీరెల సొగసులు

పండగ వేళ సొగసుగా, సౌకర్యంగా ఉండే చీరెలు ప్రతి మగువ ఇష్టపడే కోటా చీరెలు.. ఆకట్టుకునే రంగుల్లో అందమైన డిజైన్లతోవస్తున్నాయి. అన్ని వయసుల వారికి నప్పే చీరలు .. కట్టుకుంటే చూపరుల్ని ఇట్టే ఆకర్షిస్తున్నాయి..










# బాల్కనీలో తమలపాకు..

జీర్ణశక్తి మెరుగుపరిచే ఔషధగుణాలున్న తమలపాకును పెరట్లో లేదా బాల్కనీలో పెంచుకోవచ్చు. తగు జాగ్రత్తలు పాటిస్తే పచ్చని తమలపాకు మీకెదురుగా ఉంటుంది. తమలపాకు మొక్కను పెంచుకోవడానికి పెరట్లో చోటులేనప్పుడు బాల్కనీలో



తొట్టెలో నాటొచ్చు. రోజంతా ఎండ పడే ప్రాంతంలో కాకుండా ఉదయం లేదా సాయంత్రం రెండుగంటలపాడు నీరెండ పడేలా ఉంటే ఈ మొక్క ఏపుగా ఎదుగుతుంది. తీవ్రమైన ఎండ వేడిని, పొడి వాతావరణాన్ని ఇది తట్టుకోలేదు. దీనికి పెద్ద తొట్టెను ఎంచుకోవాలి. లేదంటే ఎరువులుగా కలిసి ఉండేలా చూడాలి. మట్టి గుల్లగా, తొట్టెలో తేమ దూరం కాకుండా జాగ్రత్తపడాలి. రోజూ నీటిని అందించాలి. అలాగని నీరు ఎక్కువగా నిల్వ ఉండకూడదు. లేదంటే ఫంగస్ చేరే ప్రమాదం ఉంది. తొట్టె లడుగున రెండు మూడు రంధ్రాలు చేస్తే, అదనపు నీరు బయటకు పోతుంటుంది. తొట్టె మధ్యలో మొక్క పాకడానికి వీలుగా మాస్‌సిక్ తప్పనిసరి. నాటిన మూడునాలుగు వారాల్లో కొత్తచిగుర్లతో నవనవలాడుతూ గుబురుగా ఎదగడం ప్రారంభమవుతుంది. హైడ్రోజన్ ఎక్కువ శాతం ఉండే ఎరువు ఈ మొక్కకు అవసరం. రసాయన ఎరువుల జోలికి వెళ్లకపోవడం మంచిది. మూడు నెలలకొకసారి ఆవుపేడ, ఆకులు వంటి వాటితో తయారుచేసే సేంద్రియ ఎరువులను అందించాలి. ఆకులపై చేరే చీడపురుగుల బెడద నివారణకు, ఎక్కువ నీటిలో తక్కువ సబ్బునీరు, వేపనూనె కలిపి ఆ మిశ్రమాన్ని చల్లితే చాలు. ఆకులు చెదపట్టినట్లు మారితే వాటిని గిల్లేసి దూరంగా పడేయాలి.

**అంటు కట్టొచ్చు...** మొక్క నుంచి చిగుర్లున్న కొమ్మను కత్తిరించి విడిగా తీయాలి. చిగుర్లను మాత్రం ఉంచి, మిగతా ఆకులను తీసేసి నీటిని నింపిన గాజు గ్లాసులో ఉంచితే వారంలో కొమ్మకు వేర్లు మొదలవుతాయి. దీన్ని విడిగా తొట్టెలో ఉంచితే చాలు. అలాగే వేర్లున్న కణుపుల వద్ద ఒక కొమ్మను కత్తిరించాలి. భూమిలో వేర్లు ఉండేలా కొమ్మను వాలుగా పాతి, నీటిని అందిస్తే చాలు. మూడు నాలుగు వారాల్లో చిగురిస్తుంది. దీన్ని తీసి తొట్టెలో నాటుకోవచ్చు. మొక్క పొదవుగా పెరుగుతున్నప్పుడు చివర్లు కత్తిరించి వాటిని వేరే చోట నాటుతుంటే మొక్క అడుగుభాగాన కొత్త ఆకులు చిగురిస్తాయి. ❑



**కాసర లక్ష్మీ సరోజారెడ్డి**
**జంగారెడ్డి గూడెం**


# చిట్టి చిట్కాలు


- సాంబారు తెర్లేటప్పుడు కొద్దిగా నిమ్మరసం వేసిన సాంబారు రుచిగా ఉంటుంది.
- లెదర్‌వస్తువులు మురికిపట్టివుంటే నిమ్మబద్దతో రుద్దండి
- రవ్వలడ్డులు చేసేటపుడు అందులో కొంచెం పాలపొడి కలిపితే రుచిగా వుంటాయి.
- మునగాకు నూరి కురుపులకు కడితే ఉరుపులు తగ్గుతాయి.
- బీరువాలో బట్టలు బాగా వాసనగా వుండాలంటే సెంట్ స్ప్రే చేయండి.
- గోరువెచ్చని నీటిలో ఆరచెక్క నిమ్మరసము కలిపి పుక్కిలిస్తే నోటి దుర్వాసన రాదు
- స్త్రీలు దుస్తులను కొనేటప్పుడు కుటుంబసభ్యులను దృష్టిలో వుంచుకొని కొనాలి. ❑

**ముగ్గులకు ఆహ్వానం.... మా చిరునామా:**
**ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :**
**cheli@vaartha.com**

# ముత్యాల ముగ్గు

**21 చుక్కలు**
**మధ్యచుక్క**
**11 వరకు**







**మాదేపల్లి లక్ష్మి**
**చోడవరం**
**ప.గోదావరి జిల్లా**

**17 చుక్కలు**
**మధ్యచుక్కలు**
**9 వచ్చేవరకు మధ్య**

# వరుస సిరీస్‌లతో టీమిండియా బిజీబిజీ..



**న్యూఢిల్లీ:** కొత్తసంవత్సరంలోకి నూతనోత్సాహంతో అడుగుపెట్టిన టీమిండియాకు కొత్త ఏడాదిలో వన్డే ప్రపంచకప్‌తోపాటు టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్, ఆసియాకప్ పోటీలు ఎదురుచూస్తున్నాయి. ఈ మెగాటోర్నీల్లో టీమిండియా సత్తాచాటేందుకు సమాయత్తం అవుతోంది. టి20 ప్రపంచకప్, ఆసియాకప్ పోటీల్లో ఎదురైన ఓటములను మరిచిపోతూ కొత్త జోష్‌తో టీమిండియా తయారవుతోంది.

ఈ ఏడాది మొత్తం టోర్నీల సిరీస్‌తో టీమిండియా అత్యంత బిజీ టీమ్‌గా మారుతోంది. 2023లో టీమిండియా విరామంలేని షెడ్యూలుతో గడపనున్నది. జనవరి3నుంచి ముంబయిలో తొలిటి20, ఐదున రెండు, ఏడున మూడో టి20 ముంబయి, పూణె, రాజ్‌కోట్, పదోతేదీ గువాహతిలో తొలి వన్డే, రెండో వన్డే 12న కోల్‌కత్తా, 15న మూడో వన్డే తిరువనంతపురంలలో జరుగుతాయి.

ఇక న్యూజిలాండ్‌తో మూడు వన్డేలు టి20లు ఈనెల 18నుంచే ప్రారంభం అవుతాయి. 18న తొలివన్డే హైదరాబాద్, రెండో వన్డే రాయ్‌పూర్‌లో 21వ తేదీ, 24న మూడో వన్డే ఇండోర్‌లలో జరుగుతాయి. అలాగే 27వ తేదీ తొలి టి20 రాంచీలోను, 29వ తేదీ లక్నోలో రెండో టి20, అహ్మదాబాద్‌లో మూడో టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ జరుగుతాయి. ఇక భారత గడ్డపై ఆస్ట్రేలియాతో కూడా టీమిండియా పోటీపడుతోంది. ఫిబ్రవరి తొమ్మిదినుంచి 14వరకూ నాగ్‌పూర్‌లో తొలిటెస్టు, 17నుంచి 21వ తేదీ వరకూ ఢిల్లీలో రెండో టెస్టు, మార్చి 1నుంచి ఐదువరకూ ధర్మశాలలో మూడో టెస్టు, అహ్మదాబాద్‌లో 9నుంచి 13వరకూ నాలుగోటెస్టు జరుగుతుంది. ఇక వన్డేలపరంగా ఆసీస్‌తో మార్చి 17న ముంబయిలో తొలివన్డే, 19న విశాఖలో రెండో వన్డే, 22న చెన్నైలో మూడో వన్డేలు జరుగుతాయి. ఇక ఐపిఎల్‌కారణంగా ఏప్రిల్, మేనెలల్లో అంతర్జాతీయ మ్యాచ్‌లకు కొంత విరామం లభించింది. జూన్‌లో ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్ జరుగుతుంది. తేదీలు నిర్ధారించాలి. ర్యాంకింగ్స్‌లో ఆసీస్ అగ్రస్థానంలో ఉంటే భారత్ రెండోస్థానంలో ఉంది. ఈజట్లమధ్యనే ఫైనల్ ఉంటుంది. జులై ఆగస్టుమధ్య టీమిండియా వెస్టిండీస్‌పర్యటనకు వెళుతుంది. కరీబియన్‌జట్టుతో రెండుటెస్టులు, మూడు వన్డేలు, టి20లు ఆడుతుంది. సెప్టెంబరులో స్వదేశంలో ఆస్ట్రేలియాతో భారత్‌మూడు వన్డేలు, తొమ్మిదో నెలలోనే ఆసియాకప్ జరుగనున్నాయి. అక్టోబరునవంబరునెలల్లో కీలకమైన వన్డే ప్రపంచకప్ ఉండనే ఉంది. ప్రపంచకప్ ముగిసాక నవంబరులో భారత్ ఆసీస్‌జట్లమధ్య ఐదు టి20లు జరుగుతాయి. 2023 డిసెంబరు 2024 జనవరిమధ్య టీమిండియా దక్షిణాఫ్రికా పర్యటనకు వెళుతుంది. ఆతిథ్యజట్టుతో రెండు టెస్టులు, మూడేసి వన్డేలు,టి20లు ఆడేందుకు బిసిసిఐ ప్రణాళికలు ఖరారుచేసింది.



## కొత్త యేడాదిలో తొలిసిరీస్

### శ్రీలంకతో టెస్ట్, వన్డేలకు టీమిండియా రెడీ

**ముంబయి:** బంగ్లాదేశ్‌పై టెస్టుసిరీస్ విజయంతో 2022ను ముగించిన టీమిండియా కొత్త ఏడాదిలో ఫాన్స్‌కు మెగా సిరీస్‌తో అలరించనుంది. తొలుత శ్రీలంకతో టి20, వన్డేసిరీస్‌లలో తలపడుతోంది. మూడో తేదీనుంచి శ్రీలంకతో మూడు టి20లు మూడు వన్డేలసిరీస్‌కు తలపడుతోంది. ఇప్పటికే ఇరుజట్లకు సంబంధించిన టీమ్‌ను రెండుదేశాలక్రికెట్‌బోర్డులుప్రకటించాయి. టీమిండియా కెప్టెన్‌గా హార్థిక్‌పాండ్య ఉంటాడు. సీనియర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి, కెఎల్‌రాహుల్‌లు అందుబాటులో ఉండరు. అయితే వన్డేసిరీస్‌లో ఆడతారు. రెండుసిరీస్‌ల్లోను రిషబ్‌పంత్ దూరం అవుతాడు. ఆతడి స్థానంలో సంజూశాంసన్‌కు అవకాశం ఇచ్చింది. తుదిజట్టులోమాత్రం ఇషాన్‌కిషన్‌తో సంజూ పోటీపడక తప్పదు. ఇప్పటికే బంగ్లాదేశ్‌పై డబుల్‌సెంచరీ సాధించి ఇషాన్ మంచి జోష్‌మీద ఉన్నాడు. 3న ముంబయిలోను, ఐదున పూణె, ఏడున రాజ్‌కోట్‌లోను టి20 మ్యాచ్‌లుజరుగుతాయి. భారత జట్టులో పాండ్యతోపాటు సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, రుతురాజ్ గైక్వాడ్, శుభమన్‌గిల్, దీపక్ హుడా, రాహుల్‌త్రిపాఠి, సంజూశాంసన్, వాషింగ్టన్‌సుందర్, యజ్వేంద్రచాహల్, అక్షర్‌పటేల్; అర్ష్‌దీప్‌సింగ్, హర్షల్‌పటేల్, ఉమ్రాన్‌మాలిక్, శివంమావి, ముకేష్‌కుమార్‌లుంటారు. ఇక శ్రీలంక జట్టులో పాతుమ్ నిస్సంక, ఆవిష్క ఫశ్రీర్నాండో, దసున్‌శనక, చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వా, వనిందు హసరంగ, చమిక కరుణరత్నె, సదీర సమరవిక్రమ, కుశాల్‌మెండిస్, భానుక రాజపక్స, అషెన్ బండార, మహీశ్ తీక్షణ, దిల్షాన్ మదుషంక, కాసున్ రజిత, దునిల్ వెల్లలాగే, ప్రమోద్‌మదుషాన్, లాహిరుకుమార, నువాన్‌తుషారాలుంటారు. ఇక మొదటి వన్డే గువాహతి, రెండో వన్డే కోల్‌కత్తా, మూడో వన్డే తిరువనంతపురంలలో జరుగుతాయి. వన్డేలతో రోహిత్‌శర్మ కెప్టెన్సీకి కోహ్లి తిరిగి ఎంట్రీ ఇస్తారు. శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్‌లు కూడా జట్టులోకి వచ్చిచేరతారు.

## గాయాలపాలైన క్రికెటర్లకు మరిన్ని షరతులు

### యోయోటెస్ట్‌తోపాటు డెక్సాటెస్ట్‌కూడా తప్పనిసరి: బిసిసిఐ



**న్యూఢిల్లీ:** భారత జట్టుప్రదర్శనపై ముంబయిలో నిర్వహించిన బిసిసిఐ సమీక్షలో అనేక అంశాలు చర్చించారు. బోర్డు ఎక్కువగ ఆగాయాలు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికలను మాత్రమే పైకి వెల్లడించినా వన్డే ప్రపంచకప్‌కోసం 20 మంది ఆటగాళ్లను బోర్డు జాబితా రూపొందించడం కూడా కీలక అంశంగా మారింది. ఆటగాళ్ల పనిభారం పరంగా ఐపిఎల్ టీమ్‌లతో కలిసి పనిచేయాలని ఎన్‌సిఎకు బిసిసిఐ సూచించింది. గాయాల తర్వాత ఆటగాళ్లు తిరిగి భారత జట్టులోకి అడుగుపెట్టేందుకు యోయోటెస్టుతోపాటు డెక్సా టెస్ట్‌ను కూడా బోర్డు ఇకపై తప్పనిసరిచేసింది. డెక్సా అనేది ఎముకల సాంద్రతకు స్కానింగ్. ఈ టెస్టు సమయంలో డ్యుయల్ ఎనర్జీ ఎక్స్‌రే అని పిలిచే ఒకరకమైన ఎక్స్‌రే అబ్జార్పి యోమెట్రీని శరీరం గుండా పంపిస్తారు. భారత జట్టులోకి ఎంపిక కావడానికి యువ క్రికెటర్లు తగినన్ని దేశవాళీ మ్యాచ్‌లు కూడా ఆడాలని బిసిసిఐ సూచించింది. బిసిసిఐ అధ్యక్షుడు రోజర్‌బిన్నీ, కార్యదర్శి జైషా, కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తోపాటు ఎన్‌సిఎ హెడ్ వివిఎస్ లక్ష్మణ్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ చేతన్‌శర్మలు ఈసమావేశంలో పాల్గొన్నారు. 2023 రోడ్‌మ్యాప్‌తోపాటు ఆటగాళ్ల అందుబాటు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్, ఫిట్‌నెస్ తదితర అంశాలను ఈసమావేశంలో చర్చించారు. భారత కీలకఆటగాళ్లు జస్‌ప్రీత్‌బుమ్రా, రవీంద్ర జడేజా గాయాల బారినపడటం ఆ ప్రభావం ఆసియా కప్ టి20 ప్రపంచకప్‌లలో భారత్ విజయాలపై పడటంతో బిసిసిఐ ఈ నిర్ణయాలు తీసుకుంది.

## చంపేస్తామని హెచ్చరించారు.. అందుకే బుల్లెట్‌ప్రూఫ్‌కారు

### పాక్‌బోర్డు మాజీ ఛైర్మన్ రమీజ్ రజా



**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు మాజీ ఛైర్మన్ తనను చంపుతానని బెదిరించారని అందుకే బుల్లెట్‌ప్రూఫ్ కారు కొన్నట్లు ప్రకటించాడు. రమీజ్ అధికారంలో ఉండగా 1.67 కోట్ల పాకిస్తాన్ కరెన్సీని ఖర్చుచేసి బుల్లెట్‌ప్రూఫ్ కారు కొన్నట్లు వార్తలువచ్చాయి.రజా విచ్చలవిడిగా డబ్బు ఖర్చుచేసాడన్న విమర్శలకు పిసిబి మాజీ ఛైర్మన్ స్పందించాడు. ఆస్ట్రేలియాపై పాకిస్థాన్ గడ్డపై సొంతజట్టు ఓటమి పాలవడంతో తనకు బెదిరింపులు వచ్చాయని, కొందరు తనను చంపేస్తామని హెచ్చరికలుచేసారని రమీజ్‌రజా చెప్పాడు. ఇందుకు సంబంధించిన అన్ని వివరాలు చెప్పకూడదని, ఈ హెచ్చరికలతో డిఐజిని కూడా కలిసానని, వాళ్ల సలహాతోనే బుల్లెట్‌ప్రూఫ్‌కారు కొన్నట్లు చెప్పాడు. ప్రస్తుతం ఆకారు తనవద్దలేదని, పిసిబి వద్దనే ఉందన్నాడు.

ఆ కారు పిసిబిదేనని తర్వాత వచ్చే చీఫ్ కూడా వాడుకోవచ్చన్నాడు. సిరీస్ ఓటమితో రమీజ్‌రజాను పాక్ ప్రభుత్వం తప్పించి ఆతని స్థానంలో నజమ్ సేథీ నేతృత్వంలోని14మంది కమిటీకి బాధ్యతలు ఇచ్చింది. మాజీ సారథి షాహిద్ ఆఫ్రిదీని చీఫ్‌సెలక్టర్‌గా నియమించింది. రమీజ్‌రజా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పాకిస్థాన్ జూనియర్‌లీగ్‌ను కూడా పాక్‌సర్కారు, ప్రస్తుత బోర్డులు రద్దుచేసాయి.

## రిషబ్‌పంత్‌కు సిఎం ధామి పరామర్శ



**డెహ్రాడూన్:** రూర్కీ వద్ద రోడ్డుప్రమాదంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న టీమిండియా స్టార్ క్రికెటర్, వికెట్‌కీపర్ రిషబ్‌పంత్‌ను ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి పరామర్శించారు. ఆదివారం డెహ్రాడూన్‌లోని మాక్స్ ఆసుపత్రికివెళ్లిన పుష్కరసింగ్ పంత్ ఆరోగ్యపరిస్థితిపై డాక్టర్లను వాకబుచేసారు. ఆయన పరిస్థితి ఆయనకు అందుతున్న చికిత్స వివరాలపై పుష్కరసింగ్ సంబంధిత వైద్యులనుంచి నివేదికకోరారు. ప్రమాదంనుంచి కాపాడిన హరియాణా బస్సు డ్రైవర్‌సుశీల్ మాన్‌ను జనవరి 267వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్కరించాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం పంత్ ఆరోగ్యం నిలకడగా ఉంది. పూర్తిస్థాయిలోకోలుకోడానికి సుమారు ఆరునుంచి 8 నెలల వ్యవది పడుతుందని అంచనా. అతితక్కువ కాలంలోనే ఉత్తమ క్రికెటర్‌గా ఎదిగిన పంత్‌ను పుష్కర్‌సింగ్ ప్రభుత్వం గత ఏడాది తమ రాష్ట్ర అంబాసిడర్‌గా నియమించిన సంగతి తెలిసిందే.

# కొత్త యేడాదిలో పసిడి ధరలకు రెక్కలు !

**న్యూఢిల్లీ, జనవరి 1:** బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి గుడ్‌న్యూస్. ఎందుకంటే 2023లో బంగారం ధర 10 గ్రాములకు రూ.60వేలకి చేరుతుందని అంచనా వేస్తున్నారు. భౌగోళిక రాజకీయ పరిణామాలు, వడ్డీరేట్ల పెంపు వంటి కారణాలతో అంతర్జాతీయంగా ఈ సంవత్సరం



బంగారం ధర తగ్గడం, పెరగడం చూశాం. కానీ వచ్చే యేడాది మాత్రం బంగారం ధరలో పెరుగుదల ఉంటుందని అంచనా. స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న తిరుగుబాటు, తక్కువ ద్రవ్యోల్బణం దృష్ట్యా, పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను నిరోధించడానికి బంగారంలో పెట్టుబడి పెడతారు. దీని కారణంగా బంగారం ధరలు కొత్త రికార్డులను సృష్టించగలవని అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు, మార్చిలో ఔన్స్‌కు గరిష్టంగా 2,070కి చేరి, నవంబరు 2022లో ఔన్స్ 1,616 కనిష్ట స్థాయికి పడిపోయాయి. 2023లో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్స్‌కు 2500 డాలర్లకు చేరుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 1,803 డాలర్లుగా ఉంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో బంగారం ధర 10 గ్రాములకు రూ.54,790గా ఉంది. ఎంసిఎక్స్‌లో బంగారం ధర సంవత్సరం ప్రారంభంలో 10 గ్రాములకు రూ.47,850 కాగా, మార్చిలో 10 గ్రాములకు రూ.55,680 గరిష్టస్థాయికి చేరుకుంది. సెప్టెంబర్‌లో 10 గ్రాముల కనిష్ట ధర రూ.48,950కి దిగివచ్చింది. భవిష్యత్తులో, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, మాంద్యం ఆందోళనలు, ద్రవ్యోల్బణ పోకడలు, క్రిప్టో ఆస్తులకు తక్కువ డిమాండ్ వంటి అంశాలు బంగారం ధరలను పెంచుతాయని భావిస్తున్నారు. ప్రపంచ అనిశ్చితి కాలంలో, బంగారం ఎల్లప్పుడూ సురక్షితమైన పెట్టుబడిగా పరిగణిస్తుంటారు. రష్యా-ఉక్రెయిన్ వివాదం కారణంగా స్వల్పకాలిక బంగారం ధరలు పెరిగాయని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ఫెడరల్ రిజర్వ్, ఇతర సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి సంవత్సరంలో వడ్డీరేట్లను పెంచాయని, ఇది బంగారంపై సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో సానుకూల ధోరణితో వచ్చే సంవత్సరం బంగారం 1,670-2,000 డాలర్ల శ్రేణిలో ట్రేడవుతుందని అంచనా వేస్తున్నారు. ఎంసిఎక్స్‌లో బంగారం రూ.48,500-60,000 పరిధిలో ట్రేడవుతుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేటును మరింత కఠినతరం చేయడం వల్ల వచ్చే యేడాది మొదటి త్రైమాసికంలో బంగారం ధరలపై తీవ్ర ప్రభావం పడవచ్చని భావిస్తున్నారు. 2022 ద్వితీయార్థంలో బంగారం, బంగారు ఆభరణాలకు డిమాండ్ బాగా పుంజుకుందని ఆల్ ఇండియా జెమ్స్ అండ్ జ్యుయెల్లరీ డొమెస్టిక్ కౌన్సిల్ ఛైర్మన్ ఆశిష్ పేథే తెలిపారు. బంగారం ధర పెరుగుదల రిటైల్‌దుకాణాలపై ప్రభావం చూపింది.

## నకిలీ హాల్‌మార్క్‌పై చర్యలు తీసుకోవాలి: జ్యుయెల్లరీ వ్యాపారులు

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశీయ ఆభరణాల మార్కెట్లో నకిలీ హాల్‌మార్క్ బంగారం విస్తరిస్తోందని నగల వ్యాపారులు, జ్యుయెల్లరీ వర్గాలు తెలిపారు. దీని వల్ల ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని, మార్కెట్లో నకిలీ హాల్ మార్క్ బంగారు ఆభరణాలను అరి కట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) హాల్ మార్క్ ఉన్న పసిడిని మాత్రమే విక్రయించాలనే నిబంధనను తప్పనిసరి చేసినప్పటికీ



ఇలాంటి సంఘటనలు కొనసాగుతున్నాయని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఛైర్మన్ అహమ్మద్ అన్నారు. వినియోగదారులను మోసం చేసేందుకు నకిలీ హాల్‌మార్క్ ఉన్న ఆభరణాలను కొందరు గ్రాముకు 200-300 రూపాయలు తగ్గింపుతో విక్రయిస్తున్నారని, ఇది వినియోగదారులకే కాకుండా చట్టబద్ధంగా వ్యాపారం చేసే వారికి భారీ నష్టాన్ని కలిగిస్తుందని ఆయన వివరించారు. ఇటీవల బంగారంపై సుంకం పెంచడంతో పెద్దఎత్తున స్మగ్లింగ్ ద్వారా బంగారం మార్కెట్లోకి వస్తోంది. ఆ తర్వాత వాటిని అనధికార పద్ధతిలో ఆభరణాలుగా మారుస్తూ, నకిలీ హాల్‌మార్క్ ద్వారా తక్కువకే విక్రయిస్తున్నారని, దీని వల్ల ప్రభుత్వం కోట్లాది రూపాయల్లో పన్నులను కోల్పోతుందని అహమ్మద్ తెలిపారు. కాగా ఆభరణాల వ్యాపారులు విక్రయించే బంగారానికి హాల్‌మార్క్ తప్పనిసరి చేస్తూ 2021, జూన్‌లో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.

## వాణిజ్యం

## అధిక పెన్షన్ మార్గదర్శకాలు జారీచేసిన ఈపిఎఫ్ఒ..

**న్యూఢిల్లీ, జనవరి 1:** 2014 నాటి ఉద్యోగుల పెన్షన్ పథకంపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన దాదాపు రెండు నెలల తర్వాత, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఎస్‌సి నవంబర్ ఆర్డర్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. డిసెంబరు 29న జోనల్, ప్రాంతీయ కార్యాలయాలకు పంపిన సర్క్యులర్‌లో, ఇపిఎఫ్ఒ పెన్షనర్లను గుర్తించడానికి పారామీటర్స్ విడుదల చేసింది. సెప్టెంబరు 1, 2014న ఈపిఎఫ్‌లో సభ్యులుగా ఉన్న ఉద్యోగులు, నెలకు రూ.15వేలుకి పరిమితం చేయబడిన పెన్షన్ జీతంలో 8.33 శాతానికి బదులుగా వారి అసలు జీతాల్లో 8.33శాతం వరకు పెన్షన్‌కు జమ చేసేందుకు అవకాశం ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా, ఇపిఎఫ్ఒ ఇప్పుడు మునుపటి వేతన పరిమితి రూ.5వేలు లేదా రూ.6,500 కంటే ఎక్కువ సంపాదించే వారికి, అలాగే పెన్షనర్లకు కొత్త విండోను తెరిచింది. అర్హత ఉన్న వ్యక్తులు ఇప్పుడు తమ దరఖాస్తును సమర్పించడానికి వారి పత్రాలతో ప్రాంతీయ ఇపిఎఫ్ఒ కార్యాలయాన్ని సందర్శించాలని కోరింది. న్యూఢిల్లీకి చెందిన భారత్ పెన్షనర్స్ సమాజ్‌కు అనుబంధంగా ఉన్న ఉద్యోగుల పెన్షన్ కో-ఆర్డినేషన్ కమిటీ జాతీయ న్యాయ సలహాదారు దాదా తుకారాం జోడ్ ఈ విషయంపై మాట్లాడారు. నవంబరు 2022 నాటి సుప్రీంకోర్టు తీర్పులో ఎక్కడా పేర్కొనలేదని




వాదించారు. సేవలో ఉన్నప్పుడు ఎంపికను ఉపయోగించాలి. సెప్టెంబరు 1, 2014 తర్వాత సర్వీస్ నుంచి పదవీ విరమణ చేసిన వారు, స్కీమ్‌కు సవరణలు అమలు చేసిన తేదీ సర్వీస్‌లో ఉన్నవారికి సంబంధించి ఇపిఎఫ్ఒ మార్గదర్శకాలను రూపొందించాలని ఆయన కోరారు.

## ఐపిఒకు 'మామాఎర్త్' !

**ముంబై, జనవరి 1:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి బ్రాండ్లను విక్రయిస్తున్న మామాఎర్త్ మాతృసంస్థ హోనాసా కన్స్యూమర్ త్వరలో పబ్లిక్ ఆఫర్‌కు రానుంది. దీని కోసం తాజాగా కంపెనీ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ పత్రాలను మార్కెట్ నియంత్రణ సంస్థసెబీకి సమర్పించింది. ప్రమోటర్లకు చెందిన 4.7కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద జారీ చేయనున్నారు. ఐపిఒ ద్వారా వచ్చే నిధులను కంపెనీ బ్రాండ్ విస్తరణ, అనుబంధ సంస్థల్లో పెట్టుబడులు, కార్యకలాపాల నిర్వహణకు వినియోగించనున్నట్లు కంపెనీ సెబీకి ఇచ్చిన పత్రాల్లో పేర్కొంది. ఐపిఒకు ముందే కంపెనీ ప్రీ-ఐపిఒ ద్వారా రూ.80 కోట్ల వరకు సేకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రక్రియ ఖరారైతే అనంతరం కొత్తగా ఐపిఒ మొత్తాన్ని కంపెనీ తగ్గించనుంది. కాగా 2016లో గురుగావ్ కేంద్రంగా వరుణ్ అలఘ్, గజల్ అలఘ్ దంపతులు హోనాసా కన్స్యూమర్ స్థాపించారు. మొదట మామాఎర్త్ బ్రాండ్‌ను తెచ్చిన కంపెనీ ఆ తర్వాత ఆక్వా, డెర్మా కొ, బీబ్లంట్, ఆక్వాలాజికా, డా.సెథ్స్ వంటి కంపెనీలను ఏర్పాటు చేశారు. కంపెనీలో కునాల్ బన్సల్, రోహిత్ బన్సల్, మారికో కంపెనీకి చెందిన రిషబ్ హర్ష్, బాలీవుడ్ నటి శిల్పాశెట్టి పెట్టుబడులు పెట్టారు.




## కుదిపేస్తున్న క్రిప్టో స్కామ్..

**న్యూఢిల్లీ, జనవరి 1:** డబ్బుల కోసం వద్దన్న పనులు చేసేవారు ఉన్నంత వరకూ మోసగాళ్లు రెచ్చిపోతుంటారనేది నిజం. క్రిప్టో కరెన్సీల్లో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే నష్టాలు లేదా మోసాలకు ప్రభుత్వం బాధ్యత వహించదని భారత ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, చాలా మందిలో మార్పు రావడం లేదు. ప్రజలను క్రిప్టోలకు దూరం చేసేందుకు అధిక పన్నులు, ఛార్జీలను కూడా అమలు చేస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీకి చెందిన ఓ ముఠా దాదాపుగా రూ.500 కోట్ల క్రిప్టో మోసానికి పాల్పడి పారిపోయిన వార్త ఇప్పుడు దేశంలో సంచలనంగా మారింది. అబద్ధాలతో సామాన్యులను తప్పుదోవ పట్టిస్తూ, నమ్మకంగా మోసానికి పాల్పడినట్లు వెల్లడైంది. కొత్తగా మార్కెట్లోకి రాబోతున్న క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడుతున్నా మంటూ మాయగాళ్లు ప్రజలను నమ్మించారు. ఇలా చాలా మంది నుంచి క్రిప్టో పెట్టుబడులంటూ దాదాపుగా రనూ.500 కోట్లు సేకరించినట్లు తెలుస్తోంది. పెట్టుబడిపెట్టిన వారికి 200 శాతం రాబడిని అందిస్తామంటూ మాయగాళ్లు వాగ్దానం చేశారు. దీనిపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇక్కడ నిందితులు దేశాన్ని విడిచిపారిపోయినట్లు తెలుస్తోంది. బడా మోసానికి పాల్పడిన నేరగాళ్లు ఇన్వెస్టర్లను వెకేషన్ కోసం గోవాకు తీసుకెళ్లి ఫైవ్‌స్టార్ హోటళ్లలో సమావేశాలు, పార్టీలు కూడా నిర్వహించినట్లు వెల్లడైంది. అలా గోవాలో పెద్ద కార్యక్రమాలను కూడా నిర్వహించారని తెలుస్తోంది. అక్కడి సమావేశంలో పెట్టుబడిదారులకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఎలా పని చేస్తుందో వివరిస్తూ, భారీగా రాబడిని అందిస్తామని ప్రజలను నమ్మించారు. తమ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేసే వారి కుటుంబాన్ని సెలవు దినాల్లో దుబాయ్ టూర్‌కి తీసుకెళతామని నిందితులు ప్రామిస్ చేశారు. అలా స్కామర్‌లు దుబాయ్‌లో విలాసవంతమైన ఆఫీస్‌ను కూడా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అసలు ఇది ఎంత వరకు నిజం అనేదానిని చెక్ చేయడాన్ని కొంత మంది ఇన్వెస్టర్లు ప్రయత్నించగా వారికి దుబాయ్ తీసుకెళ్లి నిర్మాణంలో ఉన్న కొన్ని భవనాలను మోసగాళ్లు చూపారని తెలిపింది. వాటిని తమ కార్యాలయం కోసమే కడుతున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ భారీ రూ.500 కోట్ల మోసంలో ఓ వ్యక్తి రూ.1.47 కోట్లు పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాము తీసుకొస్తున్న కొత్త క్రిప్టో విలువ ప్రస్తుతం 2.5 డాలర్లుగా ఉందని, ప్రపంచ దేశాల్లో ప్రవేశపెట్టగానే రాకెట్ వేగంతో దూసుకెళ్తుం దని మోసగాళ్లు నమ్మించారని బాధితుడు పోలీసులకు చెప్పాడు. పెట్టుబడి తేదీని బట్టి నెల 5, 15, 25 తేదీల్లో పెట్టుబడిదారుల బ్యాంకు ఖాతాలో లాభాలు జమ అవుతాయని ఈ మోసగాళ్లు బాధితులకు తెలిపినట్లు వెల్లడైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.